ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కర్నూలు
శనివారం 12 ఆగస్టు 2017 | 16



జగన్‌కు పదవి పిచ్చి పట్టింది

సోమిరెడ్డి ధ్వజం

7

మతిస్థిమితం ఉందా?



జగన్‌పై మండిపడ్డ టీడీపీ శ్రేణులు

వైసీపీ అధినేతపై చర్యలు తీసుకోవాలంటూ నంద్యాలలో భారీ నిరసన ప్రదర్శన

- జగన్‌కు మానసిక వైద్యం చేయించాలి: కేఈ
- దురహంకారి: మంత్రి కాల్వ శ్రీనివాసులు
- పునరావృతం కాకూడదు: లింగారెడ్డి

నంద్యాలలో నోటికి నల్ల రిబ్బన్ ధరించి నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు

సీఎం పట్ల వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలపై నిరసనలు వెల్లువెత్తాయి. నంద్యాలలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు నోటికి నల్ల రిబ్బన్ ధరించి భారీ ర్యాలీ నిర్వహించారు. జగన్‌కు పిచ్చి ముందిరిందంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. జగన్ మతిస్థిమితం కోల్పోయారని డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి అన్నారు. జగన్ వ్యాఖ్యల వెనుక కుట్ర కోణం ఉందని మంత్రి సోమిరెడ్డి అనుమానం వ్యక్తం చేశారు. జగన్‌లాంటి దురహంకారిని ఉపేక్షించకూడదని మరో మంత్రి కాల్వ శ్రీనివాసులు అన్నారు. 7

వైసీపీ నాయకుల దౌర్జన్యం

కారులో టీడీపీ వర్గీయుల నిర్బంధం

డబ్బులు పంచడానికి వచ్చినట్టు చెప్పాలని బెదిరింపులు

2

టీడీపీ కార్యకర్తలను బెదిరిస్తున్న వైసీపీ నాయకుడు శేషారెడ్డి



ఏదీ నిరుడు పారిన నది జాడ? 8



బళ్లారి కలెక్టర్‌తో సమావేశమైన జిల్లా కలెక్టర్ సత్యనారాయణ తదితరులు

టీబీ డ్యాం నుంచి నీరు

రేపటి నుంచి విడుదల 14

బళ్లారి కలెక్టర్‌తో జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ అధికారుల చర్చలు



మూలరాములకు పూజలు చేస్తున్న పీఠాధిపతి సుభుదేంద్ర తీర్థులు

పులివెందులలాగా నంద్యాలను గుర్తు పెట్టుకుంటా

- గుండ్రేవుల ప్రాజెక్టును పూర్తి చేస్తా 6
- చంద్రబాబు అవినీతికి వ్యతిరేకంగా ఓటు వేయండి
- రోడ్‌షోలో వైసీపీ అధినేత జగన్



ఆ ఒక్క 'సారీ'..!

గత ఎన్నికల్లో వర్కౌట్‌కాని సెంటిమెంట్

1983 నుంచి గెలిచిన పార్టీకే అధికారం

విభజన తరువాత రివర్స్ అయిన వైనం 9

అయినా విపక్ష ఎమ్మెల్యే అధికారపార్టీలోకి..

అశ్వవాహనంపై ప్రహ్లాదరాయలు 16

విశేష అలంకరణలో రాఘవుడి బృందావనం

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

నేటితో 346వ ఆరాధన సప్తాహం ముగింపు

భూమా ఆశయాలు నెరవేర్చడమే ధ్యేయం

టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి



ఎన్నికల ప్రచారంలో టీడీపీ అభ్యర్తి బ్రహ్మానందరెడ్డి

నంద్యాల: దివంగత నేత భూమా నాగిరెడ్డి ఆశయాలను నెరవేర్చడమే తన ధ్యేయమని టీడీపీ అభ్యర్థి భూమాబ్రహ్మానందరెడ్డి అన్నారు. శుక్రవారం ఆంజనే యస్వామి వీధి, బైటిపేట, చుక్కపేట, తల్లిపీరు వీధి, లాల్‌బంద్ వీధి, బొల్లెద్దులవీధి, అనకలపేట, మెయిన్ బజార్, చిన్నాసుపత్రి వీధి, బంగారు అంగళ్ళ వీధి ప్రాంతాల్లో టీడీపీ ఇంటింటి ప్రచారం నిర్వహించింది. ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, రామానాయుడు సారథ్యంలో అభ్యర్థి బ్రహ్మానందరెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించి ఉప ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ భూమా నాగిరెడ్డి ప్రతిపాదించిన పనులన్నింటినీ పూర్తి చేస్తామన్నారు.ఎమ్మెల్యేలు బోండా, రామానాయుడు మాట్లాడుతూ 13 ఏళ్ళల్లో ఏనాడూ నంద్యాల అభివృద్ధిని పట్టించుకోని శిల్పా మోహన్‌రెడ్డి తిరిగి ఓట్ల కోసం ప్రజల ముందుకు వస్తున్నారని, ఇంత కాలం పట్ట ణాన్ని ఎందుకు అభివృద్ధి చేయలేదంటూ ప్రజలు ప్రశ్నించా లని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ గోరంట్ల రామకృష్ణ, టీడీపీ నాయకులు గంజిరామకృష్ణ, బొల్లెద్దుల హరి, వడ్డె శ్రీనివాసులు, అరుణాచారి, మస్తాన్, ఉసేన్‌బాషా, సుభాన్, రజక సంఘం నాయకులు శివ, శ్రీను పాల్గొన్నారు.

నిద్ర 'మత్తు' వదిలింది

- పార్థసారథిపై సస్పెన్షన్ వేటు
- విధుల్లో ఉంటూ మద్యం తాగడంపై ఉన్నతాధికారుల ఆగ్రహం

పెద్దకడుబూరు : మద్యం తాగి విధులకు హాజరవ్వడమే గాక ఏకంగా కార్యాలయం లోనే దర్జాగా నిద్రపోయిన సూపరిండెంట్ పార్థసారథిని జిల్లా ఉన్నతాధికారులు సస్పెన్షన్ వేటు వేశారు. పెద్దకడుబూరు ఎంపీడీవో కార్యాలయంలో పనిచేస్తున్న సూపరిండెంట్ పార్థసారథిపై గురువారం అతిగా మద్యం సేవించి విధులకు వచ్చి కార్యాలయంలోనే గుర్రుపెట్టాడు. ఈ విషయంపై 'మత్తుగా తాగి ఆఫీసులోనే గుర్రుపెట్టి' అనే శీర్షికన ఆంధ్రజ్యోతి వెలుగులోకి తెచ్చింది. దీనిపై కలెక్టర్ సత్యనారాయణ జెడ్పీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. అంతేగాక సదరు అధికారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. జడ్పీ సీఈవో ఈశ్వర్ పెద్దకడుబూరు ఎంపీడీవో పద్మజకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్నట్లు సమాచారం. ఆ తర్వాత కలెక్టర్ ఆదేశాల మేరకు సూపరిండెంట్ పార్థసారథిపై సస్పెన్షన్ వేటు వేస్తూ పెద్దకడుబూరు ఎంపీడీవో కార్యాలయానికి ఆదేశాలు జారీ చేశారు

జ్ఞాన కేంద్రాలు

- వివిధ రంగాల విజ్ఞాన సర్వస్వం గ్రంథాలయాలు
- స్ఫూర్తి ప్రదాత పద్మశ్రీ డాక్టర్ రంగనాథన్
- నేడు జాతీయ గ్రంథాలయ దినోత్సవం

'చిరిగిన చొక్క అయినా వేసుకో..ఒక మంచి పుస్తకం మాత్రం తప్పక కొనుక్కో.. ' అనే నానుడి ఉంది. తరతరాల మానవ జ్ఞానం పుస్తకాల్లో నిక్షిప్తమై ఉంటుంది. అందుకే గ్రంథాలయాలను జ్ఞాన నిధిగా భావిస్తారు. విద్య, వైద్యం, విజ్ఞాన, వినోద, మనోవికాసాలకు సంబంధించిన పుస్తకాలు., చరిత్ర, సాహిత్యం వంటి పుస్తకాలు పాఠకులకు గ్రంథాలయాల్లో అందుబాటులో ఉంటాయి. వేలాది, లక్షలాది పుస్తకాలను సులువుగా, వేగంగా వెతుక్కోడానికి ఒక పద్ధతి ఆవిష్కరించిన వ్యక్తి డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్. ఆయన జయంతి ఆగస్టు 12న ఏటా జాతీయ గ్రంథాలయ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.

కర్నూలు (కల్చరల్):జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ పరిధిలో 59ఉప గ్రంథాలయాలు, శాఖా గ్రంథాలయాలు విస్తృత సేవలు అందిస్తున్నాయి. వీటిలో పదకొండింటికి మాత్రమే స్వంత భవనాలు ఉన్నాయి. మిగతా అద్దె భవ నాలు, దాతల సహాయ అద్దె భవనాల్లో కొనసాగు తున్నాయి. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో స్వంత భవనాలు లేని గ్రంథాలయాలకు నిధులు కేటాయించి ఆధునిక భవనాల నిర్మాణాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. గత ఏడాది 14భవనాలు పూర్తి కాగా, పత్తికొండ, దేవనకొండ, ప్యాపిలి, అవుకు, బనగానపల్లి ప్రాంతాల్లో నిర్మాణ దశలో ఉన్నాయి. ఒక్కో భవన నిర్మాణానికి రూ.40 లక్షలు కేటాయించారు.

● సెస్ వసూళ్ల ఉసేదీ..?

జిల్లాలో నగరపాలక సంస్థతోపాటు అన్ని మున్సిపాలిటీల్లో గ్రంథాలయ సెస్ 2శాతం వసూలు చేస్తున్నారు. అయితే ఈ వసూలు చేసిన సొమ్ము మాత్రం గ్రంథాలయాలకు చేరడం లేదు. ఒక్క కర్నూలు నగరంలోనే రూ.2కోట్లపైనే సెస్ బకాయి ఉన్నట్లు సమాచారం.

● అత్యాధునిక విజ్ఞాన కేంద్రాలుగా గ్రంథాలయాలు..

జిల్లా కేంద్రంతోపాటు జిల్లాలోని ఉప,శాఖా గ్రంథాలయాలను ఆధునికీకరించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.ఈ ఏడాది జిల్లా గ్రంథాలయాలకు ప్రభుత్వం విడుదల చేసిన రూ.4 కోట్ల బడ్జెట్‌తో రూ.40లక్షల మేరకు పుస్తకాలు, రూ.2.50 కోట్లతో నంద్యాల, ఎమ్మిగనూరు, ఆదోని శాఖా గ్రం థాలయాలను ఆధునికీకరిస్తున్నారు. వీటితోపాటు జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో, నూతనంగా నిర్మించిన శాఖా గ్రంథాలయాల్లో ఇంటర్నెట్ వసతి కల్పిస్తున్నారు. 20 శాఖా గ్రంథాలయాల్లో బయోమెట్రిక్ అమలు చేస్తున్నారు.

●గ్రంథాలయ దినోత్సవం ఈరోజునే ఎందుకు..?

మద్రాసు విశ్వవిద్యాలయానికి చెందిన గణిత ప్రొఫెసర్ ఎస్. ఆర్.రంగనాథన్ (1982-1972)కు పుస్తకాలంటే అమిత ఆసక్తి. దీంతో ఆయన 1923లో అనుకోకుండా మద్రాసు విశ్వ విద్యాలయంలో లైబ్రేరియన్‌గా చేరారు. తొలిరోజుల్లో కొన్ని వేల పుస్తకాల మధ్య అయోమయంగా గడిపిన ఆయన గ్రం థాలయ వ్యవస్థకు సంబంధించిన ప్రపంచ వ్యాప్త ధోరణులను పరిశీలించారు. విశేష అనుభవంతో గ్రంథాలయ కేటలాగుల్ని తయారు చేయడానికి కొత్తకోడ్‌ను 1933లో రూపొందించారు. 'కోలన్ క్లాసిఫికేషన్' అనిపిలిచే ఈ పుస్తక వర్గీకరణ సూత్రాన్ని దేశంలోని గ్రంథాలయాలు అనుసరిస్తున్నాయి.

● కోలన్ క్లాసిఫికేషన్ అంటే..?

పుస్తక వ్యక్తిత్వం, విషయం, శక్తి, నిడివి, సమయం అనే ఐదు ప్రాథమిక సూత్రాల ఆధారంగా కోలన్ క్లాసిఫికేషన్ రూపొందించారు. పుస్తకాలను ఒక క్రమ పద్ధతిలో అమర్చి వాటికి సంకేతాలు ఇచ్చారు. సాహిత్య పుస్తకాలను ఆంగ్ల అక్షరం 'ఒ'తో, ధార్మిక పుస్తకాలను 'క్యూ'తో, వైద్యానికి సంబంధించిన 'ఎల్'తో, వ్యవసాయానికి సంబంధించినవి 'జె'తో, ఇందులో హార్టికల్చర్‌వి 'జె1'గా ఇలా గ్రూపులు, సబ్ గ్రూపులుగా విభజించేందుకు ఈ కోడ్ సృష్టించారు.

● లైబ్రేరియన్లకు మార్గదర్శకుడు రంగనాథన్

నేడు ప్రతి లైబ్రేరియన్‌కు డాక్టర్ రంగనాథన్ మార్గదర్శకుడు. గ్రంథాలయాల్లో పుస్తకాలను దాచే పద్ధతిని ఆయన కనుక్కొని నేటి తరం లైబ్రేరియన్లకు మేలు చేశారు.

- సి.శ్రీనివాసరెడ్డి, సెక్రటరీ, జిల్లా గ్రంథాలయ సంస్థ

● గ్రంథాలయాలు మరింత పెరగాలి

రాజ్యాంగం పేర్కొన్న విధంగా 3,500 మంది ఉన్న ప్రతి గ్రామానికి ఒక గ్రంథాలయం ఏర్పాటు చేయాలి. కనీసం మండలానికి ఒకటి చొప్పున గ్రంథాలయం ఏర్పాటు చేయాలి.

- చంద్రశేఖర కల్కూర, మాజీ అధ్యక్షుడు, గ్రంథాలయ సంస్థ

జిల్లాలోని మొదటి గ్రంథాలయం



పత్తికొండ: పత్తికొండ పట్టణంలోని రీడింగ్‌రూం జిల్లాలోని మొదటి గ్రంథాలయంగా పేరుగాంచింది. పూర్వం పట్టణానికి చెందిన పెద్దలు గ్రం థాలయం ఏర్పాటు చేయాలని భావించడంతో దేశాయి కుటుంబ సభ్యులు అందుకు స్థలాన్ని ఉచితంగా అందించారు. దీంతో అదే సం వత్సరం అప్పటి కలెక్టర్ మహమ్మద్‌ఖాదర్ నవాజ్‌ఖాన్ సాహిద్ బహదూర్ ఈ గ్రంథాలయాన్ని ప్రారంభించారు. 1920 జూన్ 17న జిల్లాలో తొలి గ్రంథాలయంగా రికార్డులలో నమోదైంది. సుమారు 111 సంవత్సరాలు చరిత్ర కలిగిన ఈ గ్రంథాలయం అప్పటి నుంచి స్వయం గ్రంథాలయంగానే ప్రజలకు సేవలు అందిస్తోంది. దేశాయి కుటుంబానికి చెందిన స్థలం ప్రధాన రహదారి పక్కనే ఉండడంతో కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేసి దాని ద్వారా వస్తున్న ఆదాయంతో గ్రంథాలయ నిర్వహణ చేస్తున్నారు.

యువతే.. భవిత..

నేడు అంతర్జాతీయ యువజన దినోత్సవం



రక్తదానం చేస్తున్న యువకుడు (ఫైల్)

ఆత్మకూరు : యువకులను చైతన్యవంతం చేసేందుకు ప్రభుత్వం ప్రతి ఏటా అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. 1955లో ఐక్యరాజ్య సమితి అసెంబ్లీ విభాగం ఆగస్టు 12వ తేదీని అంతర్జాతీయ యువజన దినోత్సవంగా ప్రకటించింది. ప్రతి ఏటా జనవరి 12వ తేదీన స్వామివివేకానందుని జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఆత్మకూరు ప్రాంతానికి చెందిన 'స్వామి వివేకానంద స్మారక సమితి' సభ్యులు వివిధ సామాజిక సేవల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. వివేకానందుడి 150వ జయంతి సందర్భంగా 2013లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఇప్పటికి సుమారు 900 మందికి రక్తదానం చేశారు. 2014లో కొత్తపల్లి మండలంలోని ఎర్రకుంట చెంచులకు దుస్తులు పంపిణీ చేశారు. 2015లో పాలెం చెరువు చెంచుగూడేం వాసులకు దుప్పట్లు పంపిణీ చేశారు. 2016, 2017 సంవత్సరాల్లో కూడా వివేకానందుని జయంతి నిర్వహించారు. 150వ జయంతి పురస్కరించుకుని విచ్చేసిన రథయాత్రను ఆత్మకూరు ప్రాంతంలో ఘనంగా నిర్వహించారు.

వైసీపీ నేతల దౌర్జన్యం

- టీడీపీ వర్గీయులను కారులో బంధించిన వైనం
- డబ్బులు పంచడానికి పంపించినట్లు చెప్పాలని బెదిరింపులు
- ససేమిరా అన్న టీడీపీ కార్యకర్తలపై దుర్భాషలు
- త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్తత
- వైసీపీ నేతలపై కేసు నమోదు



కేఈ ప్రభాకర్, బుడ్డా శేషారెడ్డి వాగ్వాదం

నంద్యాల: నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో టీడీపీ కార్యకర్తలపై వైసీపీ నాయకులు దౌర్జన్యానికి పాల్పడ్డారు. శుక్రవారం 31వ వార్డులో ఉప ఎన్నికల ప్రచారం నిమిత్తం టీడీపీ తణుకు ఎమ్మెల్యే రాధాకృష్ణ అనుచరులు వార్డులో పర్యటిస్తున్నారు. ఆ వార్డుకు సంబంధించిన ఓటర్లలిస్టును చేతపట్టుకొని ఇంటింటికి వెళ్ళి ఇంట్లో ఉన్న ఓటర్లు, లిస్టులో ఉన్న పేర్లు సరిపోల్చుకుంటూ వివరాలు తెలుసుకుంటున్నారు. ఇదే సమయంలో ఆ వార్డు వైసీపీ పర్యవేక్షకుడిగా ఉన్న శ్రీశైలం నాయకుడు బుడ్డా శేషారెడ్డి అక్కడికి చేరుకొని టీడీపీ వర్గీయులు రామరాజు, హర్షలను దౌర్జన్యంగా నెట్టుకుంటూ కారులోకి తోసి తాళం వేసేశారు. తణుకు నుంచి వచ్చి ఏం చేస్తున్నారని దుర్భాషలాడి వారిపై దౌర్జన్యానికి పాల్పడ్డారు. టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి తరపున ఎన్నికల్లో ఓటర్లకు డబ్బులు పంచేందుకు పార్టీ ఆదేశిస్తే ఇక్కడికి వచ్చామని మీడియా ముందు చెప్పాలని బుడ్డా శేషారెడ్డి వారిని బెదిరించినట్లు తెలుస్తోంది. కారులోకి తోసి తాళం వేయగానే.. ఈ విషయం రామరాజు, హర్ష తమ ఎమ్మెల్యే రాధాకృష్ణకు తెలిపారు. వెంటనే టీడీపీ ప్రచార కార్యాలయ ఇన్‌చార్జి, చిత్తూరు ఎమ్మెల్సీ దొరబాబు, రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ కేఈ ప్రభాకర్, రాష్ట్ర పౌరసరఫరాల కార్పొరేషన్ చైర్మన్ లింగారెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే మణిగాంధీ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. తమ వర్గీయులను వైసీపీ నాయకులు కిడ్నాప్ చేశారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పటికే బుడ్డా శేషారెడ్డి టీడీపీ వర్గీయులను తీసుకొని పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. దీంతో ఇరువర్గాల మధ్య భారీ స్థాయిలో వాగ్వాదం జరిగింది. ఒక దశలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు రంగ ప్రవేశం చేసి పరిస్థితి సమీక్షించారు. కాగా రామరాజు, హర్షల ఫిర్యాదు మేరకు బుడ్డా శేషారెడ్డి, ఆయన అనుచరులపై పోలీసులు కేసు నమోదు చేశారు. తమ నుంచి లాక్కున్న ఓటర్ లిస్టు కాగితాలు ఇవ్వాలని టీడీపీ నాయకులు కోరగా వైసీపీ నాయకులు ఇవ్వలేదు. ఒక దశలో ఇవ్వం.. ఏం చేసుకుంటారో చేసుకోండని వైసీపీ నాయకులు బుడ్డా శేషారెడ్డి, రాజగోపాల్‌రెడ్డి అన్నారు. దీంతో టీడీపీ నేతలు తీవ్ర ఆగ్రహంతో వైసీపీ నేతల వాహనాలను చుట్టుముట్టి కదలనివ్వలేదు. పోలీసులు రంగ ప్రవేశం చేసి కాగితాలు ఇప్పించడంతో ఉద్రిక్త వాతావరణం సర్దుమణిగింది. ఈ విషయంపై చిత్తూరు ఎమ్మెల్సీ దొరబాబు మాట్లాడుతూ టీడీపీ వర్గీయులపై దౌర్జన్యానికి పాల్పడిన వైసీపీ తీరుపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తున్నట్లు వెల్లడించారు.

తాగొచ్చి అసభ్యంగా మాట్లాడుతున్నాడు

కానిస్టేబుల్‌పై ఫిర్యాదు చేసిన మహిళలు



సీఐకి ఫిర్యాదు అందజేస్తున్న మహిళలు

పత్తికొండటౌన్: ఓ కానిస్టేబుల్ మద్యం తాగి వచ్చి మహిళలను అసభ్యంగా మాట్లాడుతుండడంతో వారు సీఐకి ఫిర్యాదు చేశారు. పత్తికొండ పట్టణం సవారమ్మ కాలనీలో నివాసం ఉంటున్న శ్రీనివాసులు ఆస్పరి పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. తాగి వచ్చి కాలనీలో తమ పట్ల అసభ్యంగా మాట్లాడుతున్నాడని, గట్టి గా మాట్లాడితే ఎస్సీ కేసు పెడతానని బెదిరిస్తున్నాడని శుక్రవారం కాలనీ మహిళలు సీఐ విక్రమ్‌సింహకు ఫిర్యాదుచేశారు. సుమారు పదేళ్ల నుంచి ఆయన వేధింపులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో సీఐ కానిస్టేబుల్ శ్రీనివాసులను స్టేషన్‌కు పిలిపించారు. ఫిర్యాదు చేస్తున్న మహిళలే తనను కులం పేరుతో దూషించారని సీఐకి ఫిర్యాదు చేయడంతో కానిస్టేబుల్‌ను ఆల్కహాల్ పరీక్ష కోసం పత్తికొండ ప్రభుత్వాస్పత్రికి పంపించారు. రిపోర్టు వచ్చాక కానిస్టేబుల్‌పై చర్యలకు ఉన్నతాధికారులకు నివేదిక పంపుతామని సీఐ చెప్పారు.

రాయలసీమ ఇండస్ట్రీస్‌పై క్రిమినల్ కేసు

కర్నూలు(లీగల్): కల్లూరులోని రాయలసీమ ఇండస్ట్రీస్ రాయలసీమ ఇండస్ట్రీస్, రాయలసీమ గ్రీన్ స్టెల్లో లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్లు మధుసూదన్‌గుప్తా, భరత్‌కుమార్‌పై కోర్టులో క్రిమినల్ కేసు దాఖలైంది. వాతావరణ కాలుష్య నివారణకు చర్యలు తీసుకోకుండా కంపెనీ నడుపుతున్నారని కాలుష్య నియంత్రణ మండలి అధికారి ప్రసాద్‌రావు తమ న్యాయవాది ద్వారా కేసు దాఖలు చేశారు. గతంలో కాలుష్య నియంత్రణ మండలి బోర్డు, విజిలెన్స్ అధికారులు ఫ్యాక్టరీని తనిఖీ చేశారు. నిబంధనలు పాటించడం లేదని అప్పట్లో షోకాజ్ నోటీసు జారీ చేశారు. ఫ్యాక్టరీ అధికారుల నుంచి సమాధానం రాకపోవడంతో ఫ్యాక్టరీ మూసివేతకు ఆదేశాలు జారీ అయ్యాయి.

క్రమశిక్షణ అలవర్చుకోవాలి: ఎస్పీ



మాట్లాడుతున్న ఎస్పీ గోపీనాథ్ జెట్టి

కర్నూలు: ట్రైనీ కానిస్టేబుళ్లంతా శిక్షణ కాలం నుంచే క్రమశిక్షణ అలవర్చు కోవాలని ఎస్పీ గోపీనాథ్ జెట్టి సూచించారు. శుక్రవారం దిన్నెదేవరపాడులోని పోలీస్ శిక్షణ కేంద్రాన్ని ఆయన సందర్శించి వారితో మాట్లాడారు. కానిస్టేబుల్ ఉద్యోగం తక్కువ స్థాయి ఉద్యోగం కాదన్నారు. తిరుపతిలో ఒక కానిస్టేబుల్ కష్టపడి పని చేయడం వల్లనే సీసీ కెమెరాలు, కమాండ్ కంట్రోల్‌లో ఏర్పాటు చేశారని, ఫలితంగా వందల సంఖ్యలో కేసులు పరిష్కరించి బాధితులకు న్యాయం చేసే అవకాశం లభించిందన్నారు. అడిషనల్ ఎస్పీ షేక్షావలి మాట్లాడుతూ దురలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. డీటీసీ డీఎస్పీ మాట్లాడుతూ ఔట్‌డోర్, ఇండోర్ తరగతులలో మంచి నైపుణ్యాలను అలవర్చుకోవాలన్నారు. కర్నూలు జిల్లా శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందిన వాళ్లు అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. ట్రైనీలకు శిక్షణ కాలంలో మంచి వాతావరణం, వసతి సౌకర్యాలు కల్పించాలని డీటీసీ పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఎస్పీ తెలియజేశారు. కార్యక్రమంలో డీటీసీ వైస్ ప్రిన్సిపాల్ రాజశేఖర్ రాజు, సీఐలు, ఆర్‌ఐలు, ఆర్ఎస్ఐలు, ట్రైనింగ్ శిక్షకులు 172 మంది కానిస్టేబుళ్లు ఉన్నారు.

వాహనాల తనిఖీ - బంగారు స్వాధీనం

నంద్యాల (నూనెపల్లె): నంద్యాల తాలుకా పోలీస్ స్టేషన్ పరిధిలోని హైస్కూల్ కొట్టాల వద్ద సీఐ రామకృష్ణారెడ్డి సిబ్బంది శుక్రవారం వాహనాల తనిఖీలు చేపట్టారు. నంద్యాల నుంచి కోవెలకుంట్లకు వెళ్తున్న బస్సులో గుంటూరు జిల్లా నరసరావుపేటకు చెందిన కోడూరు భాస్కర్ వద్ద 1400 గ్రాముల బంగారు ఆభరణాలు లభించాయి. వాటికి బిల్లులు చూపకపోవడంతో పోలీసులు స్వాధీనం చేసుకొని ఆభరణాలను ఐటీ అధికారులకు అప్పగించారు.

వ్యవసాయ శాఖాధికారికి జైలు, జరిమానా

కర్నూలు(లీగల్): ఎరువుల అంగడి లైసెన్స్ మంజూరుకు లంచం తీసుకుంటూ పట్టుబడిన అప్పటి ఆలూరు మండల వ్యవసాయాశాఖాధికారికి జైలుశిక్ష, జరిమానా విధించారు. పెద్దతుంబళం గ్రామానికి చెందిన మహబూబ్ బాషా తన ఎరువుల దుకాణం లైసెన్స్ రెన్యువల్ చేయాలని అప్పటి ఆలూరు ఏవో వెంగల్‌రెడ్డిని కోరాడు. అందుకు ఆయన రూ.3వేలు లంచం అడిగాడు. దీంతో మహబూబ్ బాషా ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. 2013 ఆగస్టు 6వ తేదీన వెంగళ రెడ్డి తన కార్యాలయంలో మహబూబ్ బాషా నుంచి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు దొరికాడు. కేసు విచారణలో వెంగళ రెడ్డిపై నేరం రుజువు కావడంతో కర్నూలు ఏసీబీ కోర్టు న్యాయమూర్తి కే.సుధాకర్ శుక్రవారం రెండేళ్ల జైలు శిక్ష, రూ.2వేలు జరిమానా విధించారు.

కాల్వలో పడి చిన్నారి మృతి



లావణ్య మృతదేహం

ఎమ్మిగనూరు(టౌన్)/కౌతాళం: మారాం చేస్తున్న ఆ చిన్నారిని వెంట తీసుకెళ్లారు. కాల్వ గట్టు మీద కూర్చోబెట్టి బట్టలు ఉతుకుతున్న సమయంలో పాప కన్పించలేదు. కొంతసేపటికి కాలువలో విగతజీవిగా కన్పించడంతో కన్నీటి పర్యంత మయ్యారు. ఈ ఘటన కౌతాళం మండలంలో జరిగింది. ఎమ్మిగనూరు మండలం గుడేకల్‌కు చెందిన చాకలి నర్సప్ప, లక్ష్మి దంపతులకు కుమార్తె, కుమారుడు సంతానం. బతుకుదెరువు కోసం రేణిగుంటకు వలస వెళ్లి సమీపంలో ఓ సిమెంట్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్నారు. కూతురు లావణ్య (5)ను గూడూరులో ఉంటున్న జేజమ్మ రామక్క దగ్గర వదిలి వెళ్లారు. ఉరుకుంద ఈరన్న స్వామి ఉత్సవాల్లో టెంకాయలు అమ్మేందుకు వెళ్లిన రామక్క తన వెంట లావణ్యను తీసుకెళ్లి బంధువుల ఇంట్లో ఉంచింది. వారు బట్టలు ఉతికేందుకు వెళ్తుండగా లావణ్య ఏడవడంతో వెంట తీసుకెళ్లారు. లావణ్యను గట్టుపై కూర్చోబెట్టి బట్టలు ఉతుకుతుండగా కొంత సేపటికి చిన్నారి కనిపించలేదు. చుట్టుపక్కల గాలించి చివరకు కాల్వ వెంట పరిశీలించారు. లావణ్య కాల్వలో కొట్టుకుపోతుండడం చూసి బయటకు తీశారు. అప్పటికే చిన్నారి మృతి చెందింది. మృతదేహాన్ని గుడేకల్‌కు తీసుకొచ్చారు.

గుండెపోటుతో పాదయాత్ర భక్తుడు మృతి

మంత్రాలయం(రూరల్): వర్షాలు కురవాలని ఆదోని మండలం దిబ్బనకల్లు గ్రామానికి చెందిన నాగేంద్ర (28) గ్రామస్థులతో పాటు మాదవవరం గ్రామ సమీపంలోని తుంగభద్ర నదికి బయలుదేరారు. మాలపల్లి సమీపంలో ఛాతిలో నొప్పిగా ఉందంటూ అస్వస్థతకు గురయ్యాడు. కొంతసేపు విశ్రాంతి తీసుకొని తిరిగి పాదయాత్ర మొదలుపెట్టాడు. మాదవరం గ్రామానికి చేరుకోగానే మరోసారి అస్వస్థతకు గురై గుండెపోటుతో మృతి చెందాడు.

యువకుడి మృతి

మంత్రాలయం(రూరల్): పొలంలో క్రిమి సంహారక మందు పిచికారీ చేస్తుండగా వాసనకు ఓ యువకుడు తీవ్ర అస్వస్థతకు గురై ఆస్పత్రిలో మృతిచెందాడు. ఈ ఘటన మంత్రాలయం మండలం మాధవరంలో జరిగింది. ఆదోని మండలం మదిరి గ్రామానికి చెందిన అశోక్ (18) రెండు రోజుల క్రితం మాధవరంలో ఉన్న అక్క ఇంటికి వెళ్లాడు. బావతో పాటు పొలానికి వెళ్లాడు. క్రిమిసంహారక మందు పిచికారీ చేస్తుండగా మందు ప్రభావానికి తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. వెంటనే ఎమ్మిగనూరు ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ చనిపోయాడు. మాదవరం ఎస్సై రాజారెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఎలుగుబంటి దాడిలో
బీట్‌ఆఫీసర్‌కు తీవ్రగాయాలు



గాయపడ్డ వేణుగోపాల్

ఆత్మకూరు: ఆత్మకూరు అటవీ డివిజన్ బైర్లూటి రేంజ్, పసురుట్ల సెక్షన్ పరిధిలో బీట్‌ఆఫీసర్ విజయవేణుగోపాల్‌పై ఎలుగుబంటి దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. శుక్రవారం పసురుట్ల బీట్‌లో వేణుగోపాల్‌తో పాటు ప్రొటెక్షన్ వాచర్లు పర్యవేక్షిస్తున్నారు. అయితే అప్పటికే పుల్లలచెరువు ప్రదేశంలో మాటువేసిన పిల్లకూనలతో ఓ ఎలుగుబంటి అటు వైపుగా వచ్చిన వేణుగోపాల్‌పై దాడిచేసింది. తప్పించుకునేందుకు ప్రయత్నించే క్రమంలో కింద పడిన ఆయన తలపై, వీపుభాగంలో బలంగా గాయపర్చింది. దీంతో రక్తస్రావం జరిగింది. అక్కడే వున్న ప్రొటెక్షన్ సిబ్బంది గట్టిగా కేకలు వేయడంతో ఎలుగుబంటి అక్కడి నుంచి వెళ్లిపోయింది. వెంటనే విజయవేణుగోపాల్‌ను ఆత్మకూరులో చికిత్స చేయించి ఆ పై కర్నూలుకు రెఫర్ చేశారు.

ఆటోలు ఢీ - ముగ్గురికి గాయాలు

● ఒకరి పరిస్థితి విషమం



గాయపడిన రమేష్

వెల్దుర్తి: మండలంలోని బ్రహ్మగుండం ఆలయ ముఖద్వారం వద్ద రెండు ఆటోలు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. చెరుకులపాడుకు చెందిన చిన్నన్న తన తమ్ముడి కొడుకు రమేష్ తో కలిసి వరినారు తీసుకొని ఆటోలో లింగాపల్లెకు బయలుదేరారు. ప్రొద్దుటూరు నుంచి వెల్దుర్తికి వస్తున్న మరో ఆటో వీరి ప్రయాణిస్తున్న ఆటోను బ్రహ్మగుండం ముఖద్వారం వద్ద ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో చిన్నన్న, రమేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఆటోడ్రైవర్ గోవిందు కు స్వల్పగాయాలయ్యాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు రమేష్ పరిస్థితి విషమంగా ఉందని చెప్పారు.

బైక్‌పై నుంచి పడి వ్యక్తి మృతి

డోన్(రూరల్): డోన్ మండలంలో ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి ఓ వ్యక్తి బైక్ నుంచి కింద పడి చనిపోయాడు. కమలాపురానికి చెందిన వడ్డెపుల్లయ్య(45) శుక్రవారం తెల్లవారుజామున గ్రామానికి బైక్ పై బయలుదేరారు. గ్రామ సమీపంలో ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి బైక్‌పై నుంచి కిందపడి మృతిచెందాడు. రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నేడు సంతాన నాగదేవత ప్రభోత్సవం

గూడూరు: గూడూరు పట్టణంలో వెలసిన సంతాన నాగదేవత అమ్మవారి ప్రభోత్సవ కార్యక్రమం శనివారం నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు వెల్లడించారు. గత 20 సంవత్సరాలుగా అమ్మవారి ప్రభోత్సవ కార్యక్రమాన్ని అశేష భక్తజనుల మధ్య శ్రావణ మాసం 3వ శనివారం రోజున కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. ప్రభోత్సవానికి ఏర్పాట్లను కూడా పూర్తి చేశామన్నారు.



ఓటు విలువ తెలిసేలా ప్రచారం చేయండి

ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రసన్న వెంకటేష్



మాట్లాడుతున్న ఆర్వో ప్రసన్న వెంకటేష్

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాల నియోజకవర్గంలోని ప్రతి ఓటరుకు ఓటు విలువను తెలిపే విధంగా ప్రచారాలు నిర్వహించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రసన్న వెంకటేష్ సూచించారు. శుక్రవారం ఆర్డీవో కార్యాలయంలో గ్యాస్ ఏజెన్సీస్, సినిమా థియేటర్లు, పెట్రోల్ బంక్‌లు, కేబుల్ టీవీ యాజమానులకు ప్రభుత్వం చౌక ధరల దుకాణాల డీలర్లకు, ఆర్వో ప్రసన్న వెంకటేష్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఓటర్‌కు ఓటు హక్కు, దాని విలువ తెలిసే విధంగా అందరూ కృషి చేయాలన్నారు. గ్యాస్ డీలర్లు వినియోగదారులకు సరఫరా చేసే సిలిండర్ పైన ఓటు విలువను తెలియజేసే స్టిక్కర్లను అంటించాలన్నారు. రేషన్ డీలర్లు తమ రేషన్ దుకాణాల వద్ద బ్యానర్లను ఏర్పాటు చేయాలన్నారు. సినిమా థియేటర్ల యజమానులు సినిమా స్క్రీన్‌పై ఎన్నికలపై ప్రదర్శించే ప్రచార ప్రకటనలను అసిస్టెంట్ ఎక్స్‌పెండించర్ ఆఫీసరుకు తెలిపి ఉండాలని, అలా తెలపకపోతే మోడల్ కోడ్ ఉల్లంఘనకు గురి అవుతారని హెచ్చరించారు. సినిమా థియేటర్లల్లో నగదు లావాదేవీలు జరగకుండా చూడాలని సినిమా టికెట్ వెనుక భాగాన ఓటు విలువను, పోలింగ్ తేదీ వివరాలను స్టాంప్ ద్వారా ముద్రించాలని కోరారు. పెట్రోల్ బంక్ యజమానులు కూడా వాహనాలకు స్టిక్కర్లు అంటించాలన్నారు. అన్ని రాజకీయ పార్టీల వారికి సమానమైన ప్రచారం ఉండాలని, ఏకపక్షంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ముఖ్యమంత్రిపై జగన్ వ్యాఖ్యలు సరికాదు

ఆయన మాటలు కుక్కతోక వంకరలా ఉన్నాయి: జడ్పీ చైర్మన్

గోస్పాడు: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై ప్రతిపక్ష నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి పదేపదే వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం సరికాదని జిల్లా పరిషత్ చైర్మన్ మల్లెల రాజశేఖర్ అన్నారు. శుక్రవారం జిల్లెల్ల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయన విలేఖరులతో మాట్లాడుతూ లోటు బడ్జెట్‌లో ఉన్న రాష్ట్రాన్ని సమర్థవంతంగా పరిపాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడును కాల్చి వేయాలి, ఉరిశిక్ష వేయాలి అని మాట్లాడటం జగన్‌కు తగదని అన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర విమర్శలు చేస్తున్నారన్నారు. నంద్యాలలో జరుగుతున్న అభివృద్ధి పనులు అందరూ చూస్తున్నారన్నారు. ప్రజలు ఎప్పటికీ అభివృద్ధి వైపే మొగ్గు చూపుతారని, అభివృద్ధిని అడ్డుకొనే వారికి ఓటమి తప్పదని పేర్కొన్నారు. నంద్యాల దివంగత ఎమ్మెల్యే భూమా నాగిరెడ్డి ఆశయం మేరకు సీఎం నంద్యాలను అభివృద్ధి చేస్తున్నారని, టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చెన్నా కృష్ణారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, సదాశివారెడ్డి, నారాయణరెడ్డి, భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న అబ్దుల్ ఖాదర్

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాల ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అబ్దుల్ ఖాదర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శుక్రవారం పట్టణంలోని ఫరూక్ నగర్, బాలాజీ కాంప్లెక్స్, తోటలైన్, అయ్యప్పస్వామి గుడి వీధి, గుడిపాటిగడ్డ, నడిగడ్డ, గాంధీచౌక్, సుంకులమ్మవీధి, కల్పనా సెంటర్, మార్కెట్ తదితర ప్రాంతాల్లో పాదయాత్ర నిర్వహించి ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు రమణ, పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, సుగుణమ్మ, మగ్బుల్ ఉసేన్, ఫర్వేజ్, చింతలయ్య, ఓబులేసు, నీలకంఠారెడ్డి పాల్గొన్నారు.

జగన్ చరిత్రహీనుడిగా మిగిలిపోతారు

● మంత్రి ఎన్ అమర్‌నాథ్‌రెడ్డి, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి

నంద్యాల: నంద్యాలలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్న వైసీపీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రహీనుడిగా మిగిలిపోవడం ఖాయమని రాష్ట్ర పరిశ్రమ శాఖ మంత్రి ఎన్ అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు.శుక్రవారం మండలంలోని సుగాలి మెట్ట, అయ్యలూరు, బిల్లలాపురం గ్రామాల్లో ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మంత్రి అమర్‌నాథ్‌రెడ్డితో పాటు శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నో దశాబ్దాలుగా నంద్యాల ప్రజలు అభివృద్ధిని కోరుకున్నారని అన్నారు. భూమా నాగిరెడ్డి నంద్యాల ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులను చేస్తున్నదని అన్నారు. అయితే అభివృద్ధిని అడ్డుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి చంద్రబాబుపై జగన్‌మోహన్‌రెడ్డి విష ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ప్రజలు వాస్తవాలు తెలుసుకొని అభివృద్ధి కోసం టీడీపీకి ఓట్లు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బన్నూరు రామలింగారెడ్డి, లక్ష్మయ్య, కొండారెడ్డి, ప్రణవానందరెడ్డి, త్రిలింగారెడ్డి, లక్ష్మమ్మలు పాల్గొన్నారు. అయ్యలూరుకు చెందిన వైసీపీ కార్యకర్తలు భారీ ఎత్తున మంత్రి సమక్షంలో టీడీపీలో చేరారు. ఓబులేసు, ప్రతాప్, సోమశేఖర్, రవి తదితరులకు మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డిలు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



ప్రచారంలో మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి, ఎమ్మెల్యే బుడ్డా

అభివృద్ధి వైపు చూడండి.. టీడీపీకి ఓటేయండి

నంది సంస్థల ఎండీ శ్రీధర్‌రెడ్డి ● టీడీపీతోనే మహిళలకు రక్షణ: అరవిందరాణి



ప్రచారం నిర్వహిస్తున్న శ్రీధర్‌రెడ్డి

నంద్యాల టౌన్: పట్టణ ప్రజలు అభివృద్ధి వైపు చూడాలని నంది సంస్థల ఎండీ శ్రీధర్ రెడ్డి అన్నారు. నంద్యాల ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని 24వ వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రచారం నిర్వహిస్తూ పట్టణంలో అభివృద్ధి నిలిచిపోయిందని, టీడీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత అభివృద్ధి శరవేగంగా జరుగుతోందని పేర్కొన్నారు. పట్టణంలో గత కొన్ని సంవత్సరాలుగా నిలిచిపోయిన రోడ్ల విస్తరణ, చామకాలువల విస్తరణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఎంపీ ఎస్పీవై రెడ్డి కుమార్తె అరవిందరాణి ప్రచారం నిర్వహిస్తూ టీడీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని పేర్కొన్నారు. పొదుపు మహిళలకు డ్వాక్రా రుణాలు, దీపం గ్యాస్ కనెక్షన్లు, వృద్ధులకు పింఛన్లు, చంద్రన్న బీమా పథకం, తల్లీ బిడ్డ ఎక్స్‌ప్రెస్ పథకాలు ఎన్నో అమలు చేస్తున్నారన్నారు. టీడీపీ ప్రభుత్వంలోనే మహిళలకు రక్షణ ఉందని, మహిళల అభివృద్ధి జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ టీడీపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు.



ప్రచారం చేస్తున్న అరవిందరాణి

నంద్యాల పెద్దమార్కెట్‌లో కూరగాయల ధరలు

బంగాళాదుంప	- 20
క్యాబేజీ	- 30
క్యారెట్	- 50
పచ్చిమిర్చి	- 60
బీన్స్	- 60
కాకరకాయలు	- 40
బెండకాయలు	- 20
బీట్రూట్	- 50
వంకాయలు	- 20
టమోటాలు	- 40
దొండకాయలు	- 20
మట్టికాయలు	- 20
చిక్కుడుకాయలు	- 30
బీరకాయలు	- 30
ముల్లంగి	- 50
ఉల్లిగడ్డలు	- 15

నంద్యాలలో సినిమాలు..

ప్రతాప్:	నేనే రాజు నేనే మంత్రి
మినీ ప్రతాప్:	ఫిదా
సంగీత్:	గ్రీన్‌కార్డు
రామనాథ్:	గౌతమ్‌నంద
అభిరామ్:	వాసుకి
నిధి:	మాయామహల్
ఖలీల్:	లై
రాజ్:	దండుపాళ్యం-2

'బీజేపీని విమర్శించే అర్హత కాంగ్రెస్‌కు లేదు'

గోస్పాడు: ప్రత్యేక హోదా విషయంలో బీజేపీని విమర్శించే అర్హత కాంగ్రెస్ పార్టీకి లేదని మండల బీజేపీ అధ్యక్షుడు శ్రీధర్ అన్నారు. మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రఘువీరారెడ్డి బీజేపీపై చేసిన ఆరోపణలను ఖండిస్తున్నామన్నారు. పద్ధతి ప్రకారం రాష్ట్ర విభజన జరగలేదని, హోదా అంశాన్ని చట్టంలో చేర్చకుండా కాంగ్రెస్ పార్టీ ఏపీకి అన్యాయం చేసిందన్నారు.

14 నుంచి నాగేశ్వరస్వామి ఉత్సవాలు




అధునాతనంగా తయారైన నాగేశ్వర ఆలయం, ప్రత్యేక అలంకరణలో ఆలయ మంటపం

పాణ్యం: మండలంలోని అనుపూరులో ఈ నెల 14 నుంచి 16 వరకు నాగేశ్వరస్వామి మహోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకుడు నాగపుల్లయ్య శర్మ తెలిపారు. రూ.30 లక్షల నిధులతో ఆలయాన్ని మరింత ఆకర్షణీయంగా పునరుద్ధరించామని పేర్కొన్నారు. 15వ శతాబ్దంలో నిర్మించిన ఈ ఆలయాన్ని అధునాతనంగా తీర్చిదిద్దామన్నారు. పునరుద్ధరణలో శివలింగం బయట పడటంతో ప్రత్యేక ఆలయం నిర్మించామని తెలిపారు. ధ్వజ, విఘ్నేశ్వర, వాల్మీకి, నంది, పరమేశ్వర, రాధాకృష్ణ, నాగ ప్రతిష్ఠలను చేపట్టామన్నారు. గుంటూరుకు చెందిన గూడూరు నాగేశ్వరశర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ఠా కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.

15న రాష్ట్రస్థాయి భజన పోటీలు

15వ తేదీన రాష్ట్రస్థాయి భజన పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విజేతలకు రూ.15 వేల నుంచి రూ.లక్ష వరకు బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు.

రాయలసీమ ప్రాజెక్టులపై పాలకుల నిర్లక్ష్యం: బొజ్జా



వీధిమూల ప్రదర్శనలో మాట్లాడుతున్న బొజ్జా

నంద్యాల టౌన్: రాయలసీమ ప్రాజెక్టులపై పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డి విమర్శించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద వీధిమూల పదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బొజ్జా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ కేసీ కెనాల్ పరిరక్షణకు గుండ్రేవుల నిర్మాణం, రాయలసీమ ప్రాంతానికి నీరు సక్రమంగా రావటానికి అవసరమైన సిద్ధేశ్వరం అలుగు నిర్మాణం, పట్టిసీమ నిర్మాణం ద్వారా మిగిలిన నీటిని రాయలసీమకు అందించటానికి చట్టబద్ధత కల్పించాలని కోరారు. రాయలసీమకు ద్రోహం జరుగుతున్నా ప్రతిపక్షం పట్టించుకోకపోవడంపై విమర్శించారు. రాయలసీమకు జరుగుతున్న సాగునీటి ద్రోహానికి అధికార, ప్రతిపక్ష పార్టీలు కారణ మని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైఎన్ రెడ్డి, రామచంద్రారెడ్డి, రామిరెడ్డి పాల్గొన్నారు.

చంద్రబాబు దృష్టిలో మేనిఫెస్టో చిత్తు కాగితం

జగన్ సీఎం కావడం పగటి కల ● పీసీసీ ఉపాధ్యక్షుడు తులసిరెడ్డి



మాట్లాడుతున్న తులసిరెడ్డి

నంద్యాల (ఎడ్యుకేషన్): రాజకీయ పార్టీలకు ఒక పవిత్ర గ్రంథం లాంటిదైన ఎన్నికల మేనిఫెస్టో చంద్రబాబు దృష్టిలో మాత్రం చిత్తు కాగితమని మాజీ రాజ్యసభ సభ్యుడు, పీసీసీ ఉపాధ్యక్షుడు నర్రెడ్డి తులసిరెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ 2014 ఎన్నికల సమయంలో చంద్రబాబు ఎన్నికల మేనిఫెస్టోలో 600 హామీలను ఇచ్చారని, ఈ మూడున్నర సంవత్సరాల కాలంలో కేవలం 12 హామీలనే అమలు చేశారని విమర్శించారు. ప్రధాన హామీలైన రైతు రుణమాఫీ, డ్వాక్రా మహిళల రుణమాఫీ, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి, స్వామినాథన్ కమిషన్ తదితర హామీల అమలులో టీడీపీ విఫలమైందన్నారు. ప్రతిపక్ష నేత జగన్ సీఎం కావడం పగటి కల అని, జగన్ అమలు చేస్తానన్న నవరత్నాలు పథకాలు కాంగ్రెస్ పాలనలో అమలైనవేనని ఎద్దేవా చేశారు. రాష్ట్ర, నంద్యాల అభివృద్ధి ఒక్క కాంగ్రెస్ పార్టీలోనే సాధ్యమని ఆయన చెప్పారు. కేవలం ఉప ఎన్నికల నేపథ్యంలో టీడీపీ, వైసీపీలు అభివృద్ధి అంటూ డ్రామాలు ఆడుతున్నాయని ఆరోపించారు.

ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి బంగా గౌతమ్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మిరెడ్డి, నెల్లూరు మాజీ జడ్పీ చైర్మన్ చందల్‌బాబుయాదవ్, సీహెచ్ మోహన్ గాంధీ, రాజగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోండి

● కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: డీఎస్పీ చక్రవర్తి



దీబగుంట్లలో పరేడ్ చేస్తున్న పోలీసులు

గోస్పాడు: నంద్యాల ఉప ఎన్నికల నేపథ్యంలో మండలంలోని ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని ఆళ్లగడ్డ డీఎస్పీ చక్రవర్తి అన్నారు. శుక్రవారం దీబగుంట్ల గ్రామంలో పోలీస్ పరేడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల కోడ్‌ను ఎవరు ఉల్లంఘించినా చర్యలు తప్పవన్నారు. ఓటర్లను భయాందోళనకు గురి చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు అందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో శిరివెళ్ల సీఐ యుగంధర్‌బాబు, ఎస్ఐలు నరేష్, రమేష్, హనుమంతు, సుధాకర్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

శిల్పాకు ఓటమి తప్పదు

● మంత్రులు కాల్వ, ఆదినారాయణరెడ్డి ● దీబగుంట్లలో విస్తృత ప్రచారం



ప్రచారం చేస్తున్న మంత్రులు

గోస్పాడు: నంద్యాల ఉప ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డికి ఓటమి తప్పదని మంత్రులు కాల్వ శ్రీనివాసులు, ఆదినారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం దీబగుంట్లలో ఎమ్మెల్యేలు ఎస్వీ మోహన్‌రెడ్డి, ఆమంచి కృష్ణమోహన్, మండల టీడీపీ నాయకులు శీలం భాస్కర్‌రెడ్డి, ఈశ్వర్ రెడ్డిలతో కలిసి మంత్రులు ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అభివృద్ధి చేస్తున్న టీడీపీకే ఓటు వేయాలని కోరారు. ఎమ్మెల్యే పదవి కోసం పార్టీ మారిన శిల్పా మోహన్‌రెడ్డిని ఓడించాలన్నారు.

ఆర్ఎస్ రోడ్డులో టీడీపీ ప్రచారం



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కొండారెడ్డి

నంద్యాల: నంద్యాల రైల్వే స్టేషన్ రోడ్డులో కౌన్సిలర్ ముడియం కొండారెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ టీడీపీ కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. దాదాపు 500 మందితో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పులివెందులలాగా నంద్యాలను గుర్తు పెట్టుకుంటా

- గుండ్రేవుల ప్రాజెక్టును పూర్తి చేస్తా
- చంద్రబాబు అవినీతికి వ్యతిరేకంగా ఓటు వేయండి
- నంద్యాల ఉప ఎన్నిక మార్పునకు నాంది
- రోడ్‌షోలో వైసీపీ అధినేత జగన్

ఆంధ్రజ్యోతి-కర్నూలు: మీ ఓటు నా గుండెల్లో ఉంటుంది.. పులివెందుల మాదిరిగా నంద్యాలను గుర్తు పెట్టుకుంటాను.. అని వైసీపీ అధినేత జగన్ పేర్కొన్నారు. నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డితో కలిసి నంద్యాల మండలంలోని క్రాంతినగర్, చాపిరేవులు, సుబ్బారెడ్డిపాలెం, బావూజీనగర్, పాండురంగాపురం, పుసులూరు, బ్రహ్మణపల్లె, బి.శివపురం, ఏ. శివపురం, ఊడుమాల్పురం, ఆటోనగర్, పోలూరు, మునగాల, రాయమాల్పురంలో రోడ్‌షో నిర్వహించారు. ఆయా గ్రామాల్లో వైసీపీ కార్యకర్తలు జగన్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ చంద్రబాబు మూడేళ్ల పాలనపై ఏకరువు పెట్టారు. చంద్రబాబు అవినీతికి వ్యతిరేకంగా ఓటు వేయాలని పిలుపు ఇచ్చారు. 2014 ఆగస్టు 15న కర్నూలులో గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మించి కేసీ కాలువ ఆయకట్టును స్థిరీకరిస్తానన్నారు. కానీ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని, రాబోయే రోజుల్లో తాము గుండ్రేవుల ప్రాజెక్టును పూర్తి చేస్తామని జగన్ అన్నారు. సిద్ధేశ్వరం అలుగు నిర్మాణంపై అధ్యయనం చేయించి అవసరమైతే ఆ పనులు చేపట్టతామని అన్నారు. ౹ దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు కేసీ కాలువ ద్వారా రెండు పంటలకు నీరు వచ్చేదని, ఇప్పుడు ఒక్క పంటకు కూడా నీరు రావడం లేదని అన్నారు. నంద్యాల ఉప ఎన్నిక రాజకీయాల్లో మార్పుకు నాంది కావాలన్నారు.

జీవో 69ని రద్దు చేస్తే ఎన్నికల నుంచి తప్పుకుంటా: బైరెడ్డి

నంద్యాల టౌన్: రాయలసీమ సాగునీటికి సంబంధించి జీవో 69ని రద్దు చేస్తే నంద్యాల ఉప ఎన్నికల నుంచి తప్పుకుంటామని రాయలసీమ పరిరక్షణ సమితి అధ్యక్షుడు బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ జీవో 69ని రద్దు చేయాలని ప్రతిపక్ష పార్టీనేత జగన్ మోహన్‌రెడ్డి పోరాటం చేస్తానంటే ఎన్నికల నుంచి తప్పుకుంటామన్నారు. రాయలసీమను రాళ్ళ సీమగా మార్చేస్తున్నారన్నారు. సీఎం చంద్రబాబు, వైసీపీ నేత జగన్‌లకు లంగోటలు కట్టి కుస్తీ పోటీలు పెట్టి గెలుపొందిన వారికి సీటు కేటాయిస్తే బాగుంటుందన్నారు. వైసీపీ, టీడీపీల మధ్య తిట్టుకోవడం తప్ప అభివృద్ధిపై మాట్లాడటం లేదన్నారు. రాయలసీమకు జరుగుతున్న అన్యాయంపై పోరాటం చేస్తామన్నారు. రాయలసీమ పరిరక్షణ సమితి అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

మోదీకి మోకరిల్లిన బాబు, జగన్

అభివృద్ధి వీరి వల్లకాదు: ఏపీ పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి



సభలో మాట్లాడుతున్న రఘువీరారెడ్డి

గోస్పాడు: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ప్రతిపక్షనేత జగన్ మోహన్‌రెడ్డి కేసులకు భయపడి ప్రధాని నరేంద్రమోదీ వద్ద మోకరిల్లారని ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి ఆరోపించారు. శుక్రవారం రఘువీరారెడ్డి పాదయాత్ర జిల్లెల్ల, కానాలపల్లె, దీబగుంట్ల గ్రామాల్లో జరిగింది. జిల్లెల్లలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన ఆయన నంద్యాల ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని, అభివృద్ధి చేయడం బాబు, జగన్‌ల వల్లకాదని అన్నారు. రాయలసీమ రైతులు నీరులేక వర్షం కోసం ఎదురు చూస్తున్నారన్నారని, కనీసం ఒక పంట అయినా చేతికి వస్తుందా? అని ఆవేదన చెందుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు రెండు పంటలు పండించుకొనే వారని, అప్పటి ముఖ్యమంత్రులు రాజశేఖర్‌రెడ్డి, రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డి రైతులకు మేలు జరిగే విధంగా పాలన సాగించారని అన్నారు. గుండ్రేవుల, సిద్ధేశ్వరం అలుగు ప్రాజెక్టుల నిర్మాణం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావాలన్నారు. అమలు కాని 600 హామీలు ఇచ్చి గద్దెనెక్కిన చంద్రబాబు నాయుడి అవినీతి పరాకాష్టకు చేరిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు లక్కసాగరం లక్ష్మిరెడ్డి, ఆళ్ళగడ్డ నియోజకవర్గ ఇన్‌చార్జి పుల్లయ్య, భూపాల్, ఉసేని పాల్గొన్నారు.

దీబగుంట్లలో ఉద్రిక్తత

గోస్పాడు: మండలంలోని దీబగుంట్ల గ్రామంలో ఎన్నికల ప్రచారంలో టీడీపీ, కాంగ్రెస్ వర్గాలు ఎదురు పడటంతో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రఘువీరారెడ్డి పాదయాత్ర దీబగుంట్లలో జరుగుతుండగా, టీడీపీ నాయకులు ప్రచారం చేసుకుంటూ ఎదురుపడ్డారు. మీరు పక్కకు వెళ్లండి అంటే మీరే పక్కకు వెళ్లండంటూ ఒకరినొకరు వాదించుకున్నారు. స్థానిక ఎస్‌ఐ నరేష్, పోలీస్ సిబ్బంది కలుగ చేసుకొని సర్దిచెప్పడంతో ఎవరి దారిన వారు వెళ్లిపోయారు.

పట్టుబడిన రూ.3.52లక్షల నగదు

చాగలమర్రి: మండల కేంద్రంలోని టోల్‌ప్లాజా సమీపానున్న పోలీసు చెక్‌పోస్టు లో శుక్రవారం సాయంత్రం చిన్నవంగలి గ్రామానికి చెందిన రామగురివిరెడ్డి ఆళ్లగడ్డకు వెళ్తుండగా హెడ్‌కానిస్టేబుల్ నాగన్న, పోలీసులు వాహనాన్ని సోదా చేయగా రూ.3.52 లక్షలు నగదు పట్టుబడినట్టు ఎస్‌ఐ మోహన్‌రెడ్డి తెలిపారు. పట్టుబడ్డ నగదును ఎన్నికల రిటర్నింగ్ అధికారి సత్యనారాయణమూర్తికి అప్పగించామని ఎస్‌ఐ తెలిపారు.

పెండింగ్ దరఖాస్తులను విచారించండి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి భన్వర్‌లాల్



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న సీఈవో భన్వర్‌లాల్

కర్నూలు(కలెక్టరేట్): ప్రత్యేక ఓటర్ల నమోదులో భాగంగా జూలై నెలలో 18 నుంచి 25 సంవత్సరాల వయస్సున్న యువత నుంచి స్వీకరించిన దరఖాస్తులు పెండింగులో ఉంటే విచారించి జాబితాలో నమోదు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి భన్వర్‌లాల్ కలెక్టర్లను ఆదేశించారు. హైదరాబాదు నుంచి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఎన్నికల పటిష్ట నిర్వహణకు చేపట్టిన అజెండా అంశాలను తీవ్రంగా పరిగణిస్తోందన్నారు. ఈనెల 18,19 తేదీల్లో న్యూఢిల్లీలో ఎన్నికల సీఈవోలతో సమీక్ష ఉంటుందన్నారు. దీంతో ఎన్నికల అజెండాలో ఉన్న 16 అంశాలలో పెండింగులో ఉన్న అంశాలపై మూడు రోజుల్లో నివేదికలు పంపాలని కలెక్టర్లకు సూచించారు. ప్రతి నియోజకవర్గ ఇఆర్‌వోకు అత్యాధునిక సాంకేతిక హార్డ్‌వేర్ సిస్టమ్‌తో పాటు అనుభవం ఉన్న సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు.జిల్లాలో అన్ని నియోజవర్గాల సమాచారాన్ని సెంట్రలైజ్ చేసే విధంగా జిల్లా కేంద్రంలో కంట్రాక్ట్ సెంటరును ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికలపై వచ్చిన ఫిర్యాదులపై చర్యలు తీసుకునేందుకు జిల్లా ఎన్నికల అధికారులు ఇఆర్‌వో/ ఏఈఆర్‌వోలతో సమీక్షించాలన్నారు. ఎపిక్, ఎలక్టోరల్ రోల్, ఓటర్ల జాబితా, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, ఎన్నికల నిర్వహణ ఖర్చుకు సంబంధించిన బిల్లులు ట్రెజరీ ద్వారా సర్దుబాటు చేయాలన్నారు. చనిపోయిన ఓటర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించాలన్నారు. అలాగే సైనికోద్యోగుల సర్వీసు ఓటర్లపై సేకరించిన దరఖాస్తులను పరిశీలించి శనివారం మధ్యాహ్నంలోగా పూర్తి చేసి నమోదు చేయాలన్నారు. ఓటర్ల అవగాహనపై జాతీయ ఓటర్ల దినోత్సవ నిర్వాహణపై ఈఆర్వో, ఏఈఆర్‌వోలకు సూచనలు జారీ చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ ఎస్.సత్యనారాయణ మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ల నమోదులో 35,210 దరఖాస్తులు స్వీకరించగా 15,775 ఓటర్లను పరిశీలించామన్నారు. 18 నుంచి 19 సంవత్సరాల వయస్సు వారిని గుర్తించి ఓటర్ల జాబితాలో నమోదు చేస్తామన్నారు. సర్వీసు ఓటర్లకు సంబంధించి 143 మంది నుంచి దరఖాస్తులు స్వీకరించామన్నారు. ప్రతి నియోజకవర్గ ఈఆర్‌వోకు హార్డ్‌వేర్ సిస్టమ్‌తో పాటు అనుభవం ఉన్న వ్యక్తిని నియమించడంతో పాటు ఈఆర్‌వో/ ఏఈఆర్‌వోలతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ఎలక్టోరల్ స్పెషల్ డ్రైవ్‌పై బీఎల్‌వోలతో విస్తృత ప్రచారం కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రెండో జెసి రామస్వామి, డీఆర్వో గంగాధరగౌడ్, జడ్పీ సిఈవో ఈశ్వర్, ఈఆర్‌వో/ఏఈఆర్‌వోలు పాల్గొన్నారు.

నంద్యాల ఉప ఎన్నికలో నోట్ల వరద: కోట్ల



సమావేశంలో మాట్లాడుతున్న కోట్ల సూర్య ప్రకాశ్‌రెడ్డి

కర్నూలు(రాజ్‌విహార్): నంద్యాల ఉప ఎన్నికలో గెలుపు కోసం అడ్డదార్లలో ఓటర్లను మభ్యపెడుతున్నారని కేంద్ర మాజీ మంత్రి కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి ఆరోపించారు. స్థానిక డీసీసీ కార్యాలయంలో శుక్రవారం విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోట్ల మాట్లాడుతూ ఉప ఎన్నికలో టీడీపీ, వైసీపీ నోటు, మద్యంతో ఓటర్‌కు గాలం వేస్తున్నారన్నారు. తమిళనాడు ఆర్‌కే నగర్‌లో రూ.80 కోట్లు దొరకడంతో ఆ రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ ఎన్నికను రద్దు చేసిందనీ, తమిళనాడును తలపించేలా నంద్యాలలో ప్రచారం చేస్తున్నారన్నారు. అయితే ఈ ఎన్నికల్లో తమ పార్టీపై అభిప్రాయం మారుతుందనీ, గతంలో కంటే ఓట్లు పెరిగే అవకాశం ఉందనీ ఆయన అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం అధికారుల నిర్లక్ష్యంతో నగరంలో తాగునీటి ఎద్దడి ఏర్పడిందన్నారు. తాగునీటి ఎద్దడి వస్తుందనీ, అధికారులకు తెలియదా? అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా నంద్యాల ఓటరు అభిప్రాయానికి పార్టీలు విలువ ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో వెంకటస్వామి, మదనగోపాల్, పెద్దరెడ్డి, శ్రీనివాసరనెడ్డి, అశోక్‌రత్నం పాల్గొన్నారు.

వ్యూహాత్మక ప్రకటనలపై కఠిన నిబంధనలు

కర్నూలు(కలెక్టరేట్): నంద్యాల ఉప ఎన్నికల పోలింగ్ సందర్భంగా భారత ఎన్నికల సంఘం పోలింగ్ రోజున ఎగ్జిట్ పోల్, ఎన్నికల ఫలితాలపై వ్యూహాత్మక ప్రకటనలపై కఠిన నిబంధనలు వివరిస్తూ నోటిఫికేషన్ జారీ చేసిందని కలెక్టర్ ఎస్.సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 23న నంద్యాల పోలింగ్ ప్రక్రియపై ఉదయం7 నుంచి 6.30గంటల వరకు ఎగ్జిట్‌పోల్, ఎన్నికల ఫలితాలపై విశ్లేషణాత్మక, వ్యూహాత్మక ప్రకటనలు జారీ చేసే అంశంపై నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు. రాజకీయ పార్టీలు ఎన్నికల సంఘం సూచించిన నియమాలను పాటించాలని కలెక్టర్ కోరారు.

- జగన్‌ను పిచ్చాసుపత్రికి పంపాలని మౌన యాత్ర
- నంద్యాలలో వేలాది మందితో ఆందోళన

జగన్ వ్యాఖ్యలపై

టీడీపీ నిరసనలు

నంద్యాల: నంద్యాలలో వైసీపీ నేత జగన్ ఈనెల 3న బహిరంగ సభలో చంద్రబాబును నడిరోడ్డుపై కాల్చి చంపినా తప్పులేదని, 9న గోస్పాడు మండలం దీబగుంట్ల ప్రచార సభలో చంద్రబాబుకు ఉరిశిక్ష వేసినా తప్పులేదనే వ్యాఖ్యలపై టీడీపీ వర్గాలు భగ్గుమన్నాయి. జగన్‌కు పిచ్చి ముదిరిందని టీడీపీ నాయకులు ఆరోపిస్తూ నిరసన చేపట్టారు. మొదట జగన్ వ్యాఖ్యలపై ఈసీకి టీడీపీ నాయకులు ఫిర్యాదు చేశారు. దీంతో జగన్ ఈసీకి వివరణ ఇచ్చి 24 గంటలు దాటక ముందే మరో వివాదాస్పద వ్యాఖ్య చేశారు. దీనిపై కూడా రిటర్నింగ్ అధికారి ప్రసన్న వెంకటేష్‌కు టీడీపీ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో జగన్ వ్యాఖ్యలను జనంలోకి తీసుకెళ్లి ఎన్నికలను తమకు అనుకూలంగా మలుచుకోడానికి టీడీపీ వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోంది. వేలాది మందితో శుక్రవారం శ్రీనివాస సెంటర్‌లోని ఎన్‌టీఆర్ కాంస్య నుంచి సంజీవనగర్, మున్సిపల్ కార్యాలయం మీదుగా టీడీపీ కార్యాలయం వరకు ఊరేగింపు నిర్వహించారు. మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ కేఈ ప్రభాకర్, ఎమ్మెల్సీ ఎన్ఎండీ ఫరూక్, కదిరి ఎమ్మెల్యే చాంద్‌బాషా, కడప జిల్లా టీడీపీ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, ఏపీ ఆర్ఐసీ వరాజీ చైర్మన్ ఏవీ సుబ్బారెడ్డి, మైనార్టీ నాయకులు డాక్టర్ ఎస్ ఇంతియాజ్ అహమ్మద్, ఉర్దూ అకాడమీ చైర్మన్ డాక్టర్ నౌమాన్, రాష్ట్ర పౌర సరఫరాల కార్పొరేషన్ చైర్మన్ లింగారెడ్డి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ మల్లికార్జునరెడ్డి, అభిరుచి మధు, ఎన్ఎండీ ఫిరోజ్, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ ఆకెపోగు ప్రభాకర్, మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి విజయ్‌కుమార్, జడ్పీ మాజీ చైర్మన్ బత్తిన వెంకట రాముడు తదితరులు మౌన ప్రదర్శనలో పాల్గొన్నారు. జగన్‌కు పిచ్చి ముదిరింది. ఎర్రగడ్డకు పంపండి.. ముఖ్యమంత్రి పదవి కోసం పిచ్చి ముదిరిన జగన్ వస్తున్నాడు జాగ్రత్త.. అంటూ రాసిన బ్యానర్లతో మౌన ప్రదర్శన నిర్వహించారు.





ర్యాలీగా వస్తున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు

జగన్‌కు మతిస్థిమితం తప్పింది: కేఈ

సీబీఐ, ఈడీల 12 కేసుల్లో మొదటి ముద్దాయిగా, ప్రతి శుక్రవారం కోర్టులకు హాజరవుతూ జగన్ పూర్తిగా మతిస్థిమితం కోల్పోయాడని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి విమర్శించారు. టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో డిప్యూటీ సీఎం మాట్లాడారు. మతిస్థిమితం కోల్పోయి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్న జగన్‌కు వెంటనే మానసిక వైద్యులతో అత్యవసర చికిత్స చేయించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యమంత్రిని ఎందుకు ఉరి తీయాలి, ఎందుకు కాల్చి చంపాలని ఆయన ప్రశ్నించారు. సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తున్నందుకా?, కర్నూలు ఉర్దూ విశ్వవిద్యాలయానికి 155 ఎకరాలు కేటాయించినందుకా?, ట్రిపుల్ ఐటీ స్థాపించినందుకా? అని జగన్‌కు సూటి ప్రశ్నలు సంధించారు. జగన్ మతిస్థిమితం కోల్పోవడంతో ఆయన రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ సైతం ఢిల్లీకి వెళ్ళిపోయారని ఎద్దేవా చేశారు.

కుట్ర కోణం ఉంది: మంత్రి సోమిరెడ్డి

2017లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉండడని గతంలో జగన్ అన్నాడని.. ప్రస్తుతం ఉప ఎన్నికల ప్రచారంలో చంపండి, కాల్చండి.. ఉరి తీయండి అంటూ జగన్ చేస్తున్న వ్యాఖ్యల వెనుక కుట్ర కోణం దాగి ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆరోపించారు. జగన్ వ్యాఖ్యల వెనుక చంద్రబాబుకు భౌతికంగా ప్రమాదం తలపెట్టే కుట్ర ఉన్నదనే అనుమానం కలుగుతోందని అన్నారు. ఈ విషయంపై కేంద్ర ఎన్నికల కమిషన్, సీబీఐ విచారణ జరపాలని డిమాండ్ చేశారు.


మౌనయాత్రలో మంత్రి సోమిరెడ్డి, లింగారెడ్డి

ప్రజాస్వామ్య మనుగడకే ప్రశ్నార్థకం: మంత్రి కాల్వ

జగన్‌లాంటి దురహంకారిని ఉపేక్షిస్తే ప్రజాస్వామ్య మనుగడే ప్రశ్నార్థకమవుతుందని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కాల్వ శ్రీనివాసులు అన్నారు. 13 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా పని చేసి కేంద్ర ప్రభుత్వంలో కీలక పరిణామాల్లో ప్రధాన పాత్ర పోషిస్తున్న చంద్రబాబు నాయుడుపై విమర్శలు చేయడం తగదని జగన్‌కు హితవు పలికారు. జగన్‌కు ఎన్నికల కమిషన్ అన్నా.. ఎన్నికల నిబంధనలు అన్నా గౌరవం లేదని, ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి రాజకీయ లబ్ధి పొందడానికే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు.

కఠినంగా వ్యవహరించాలి: లింగారెడ్డి

జగన్‌మోహన్‌రెడ్డి వ్యాఖ్యలు మరోసారి పునరావృతం కాకుండా ఎన్నికల కమిషన్ వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని టీడీపీ అధికార ప్రతినిధి, రాష్ట్ర పౌరసరఫరాల అభివృద్ధి సంస్థ చైర్మన్ లింగారెడ్డి డిమాండ్ చేశారు. జగన్‌లాంటి వ్యక్తితో సమాజం భవిష్యత్తే ప్రశ్నార్థకమని అన్నారు.

అబద్ధాలతో జనాన్ని మభ్యపెట్టలేరు

- జగన్‌కు సీఎం పదవి పిచ్చిపట్టింది..
- మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

ఆంధ్రజ్యోతి-కర్నూలు: చంద్రబాబు ప్రభుత్వం మూడున్నర ఏళ్ల పాలనలో ఒక్క హామీ నెరవేర్చలేదని, అభివృద్ధే జరగలేదంటూ జగన్ అబద్ధాలతో జనాన్ని మభ్యపెట్టాలని ప్రయత్నిస్తున్నారని, ఇది సాధ్యం కాదని వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విమర్శించారు. నంద్యాల టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో జగన్ మాటలు వింటుంటే జాలిపడాలో, బాధపడాలో తెలియడం లేదన్నారు. ఆయనకు సీఎం పదవి పిచ్చిపట్టి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని, అబద్ధాలతో జనాన్ని మభ్యపెట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. మూడున్నర ఏళ్లల్లో రూ.3.50 లక్షల కోట్లు దోపిడీ చేసినట్లు ప్రభుత్వంపై జగన్ ఆరోపిస్తున్నారని, వాస్తవానికి టీడీపీ ప్రభుత్వం వచ్చాక ప్రవేశపెట్టినమూడు బడ్జెట్లు రూ.3.50 లక్షల కోట్లు ఉంటుందని అన్నారు. నంద్యాల ఓటర్లు జగన్‌కు తప్పక గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ ఎన్నికల్లో టీడీపీ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని అన్నారు.


ప్రచారంలో మాట్లాడుతున్న మంత్రి సోమిరెడ్డి

తండ్రి అధికారాన్ని అడ్డు పెట్టుకుని

'తండ్రి వైఎస్ అధికారాన్ని అడ్డు పెట్టుకుని లక్ష కోట్లకు పైగా దోపిడీ చేశావు. సీబీఐ మీపైన దాఖలు చేసిన 12 కేసులే ఇందుకు నిదర్శనం.దొంగే దొంగా దొంగా అని అరిచినట్లు ఉంది నీ వ్యవహారం. ధర్మానికి, అధర్మానికి.. నీతికి, అవినీతికి జరుగుతున్న ఎన్నికలు ఇవి అంటున్నావు. అవును చంద్రబాబు ధర్మపాలనకు, న్యాయమైన పరిపాలనకు, రైతు, పేద సంక్షేమ పాలనకు.. జగన్ అవినీతి అక్రమాలకు, అడుగడుగునా ఆయన చెప్పే అబద్ధాలకు జరుగుతున్న ఎన్నికలు ఇవి. ప్రతి సభలో తనకు సీఎం పదవి లేదు, టీవీలు, పేపర్లు లేవు సీఎం పదవిపై ఎంత పిచ్చి ఉందో ఈ మాటల ద్వారా తెలుస్తోంది' సోమిరెడ్డి అన్నారు.

సాంప్రదాయానికి తూట్లు పొడిచిన వైసీపీ

భూమా బిడ్డలను ఎన్నికల్లో ఆశీర్వదించండి: వ్యవసాయ శాఖ మంత్రి

నంద్యాల: రాష్ట్రంలో 1996 నుంచి కొనసాగుతున్న సాంప్రదాయానికి తూట్లు పొడిచి, స్వార్థంతో, పదవీ కాంక్షతో వైసీపీ ఉప ఎన్నికల్లో పోటీ చేయడం దిగ జారుడు రాజకీయాలకు నిదర్శనమని మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విమర్శించారు. శుక్రవారం పట్టణం లోని 14,15వ వార్డుల్లో ఏపీ ఆర్ఐసీ మాజీ చైర్మన్ ఏవీ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి మంత్రి సోమిరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో తెలంగాణలో నక్సలైట్ల చేతిలో కాంగ్రెస్ ఎమ్మెల్యే చనిపోతే పోటీ పెట్టకుండా సాంప్రదాయానికి శ్రీకారం చుట్టిన ఘనత చంద్రబాబుదేనని అన్నారు. ఆ నాటి నుంచి కొనసాగుతూ వస్తున్న సాంప్రదాయానికి వైసీపీ తూట్లు పొడిచిందని విమర్శించారు. ముఖ్యమంత్రిపై నోటికొచ్చి నట్లువిమర్శలు చేస్తున్న జగన్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యేలు ఎస్వీ మోహన్‌రెడ్డి, బోడె ప్రసాద్ పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటు వేయండి: మంత్రి

గోస్పాడు: నంద్యాల ఉప ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధిని చూసి ఓటు వేయాలని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి భూమా అఖిల ప్రియ అన్నారు. శుక్రవారం శ్రీరాంనగర్, సత్యనారాయణపురం, జిల్లెల్ల గ్రామాల్లో మంత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నంద్యాల అభివృద్ధి రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి శిల్పాకు బుద్ధి చెప్పాల న్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు శీలం భాస్కర్‌రెడ్డి, కాటంరెడ్డి తులసీశ్వరరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.


ప్రచారంలో మాట్లాడుతున్న మంత్రి

ఏదీ నిరుడు పారిన నది జాడ



ఆత్మకూరు, శ్రీశైలంప్రాజెక్టు: సప్తనదీ సంగమేశ్వరంలో కృష్ణమ్మ జాడే కరువైంది. గత ఏడాది ఆగస్టు ఆరంభంలోనే సంగమ క్షేత్రంలోకి అడుగిడిన కృష్ణమ్మ ఒడిలో లక్షలాది మంది భక్తులు పుష్కర స్నానాలు చేశారు. వాస్తవానికి గత ఏడాదిలో తెలుగు రాష్ట్రాల్లో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవలేదు. అయినా ఎగువ మహారాష్ట్ర, కర్నాటకలో కురిసిన భారీ వర్షాలకు నదీమతల్లి పరవళ్లు తొక్కుతూ తెలుగునేలను తడిపింది. కర్నాటకలోని ఆల్మట్టి డ్యామ్ నుంచి కృష్ణాజలాలు నారాయణ్‌పూర్, జూరాల ప్రాజెక్ట్‌ల మీదుగా శ్రీశైలం జలాశయంలోకి ప్రవేశించాయి. ఆగస్టు 1వ తేదీ నుంచి నెమ్మదిగా ప్రారంభమైన నదీప్రవాహం 5వ తేదీ నాటికి సంగమేశ్వరాన్ని చుట్టుముట్టాయి. 7వ తేదీ ఆలయ మంటపం వరకు నదీజలాలు చేరుకోవడంతో దిగువన వున్న సంగమేశ్వరం పుష్కర ఘాట్, ఎగువన ఉన్న లలితాదేవీ పుష్కరఘాట్లను నదీజలాలు ముంచెత్తాయి. 9వ తేదీ నాటికి సంగమేశ్వరాలయ శిఖరాగ్రం దాకా నదీజలాలు చేరాయి. ఆగస్టు 12న కృష్ణా పుష్కరాలు ఆరంభమయ్యే రోజున శ్రీశైల జలాశయంలో 873.40 అడుగుల మేర నీటిమట్టం ఉంది.

- సంగమేశ్వరంలో కనిపించని కృష్ణా నదీజలాలు
- గత ఏడాది పుష్కరవేళ పరవళ్లు తొక్కిన కృష్ణమ్మ
- నేడు వెలవెలబోతున్న సప్తనదీ సంగమస్థలి
- అడుగంటిపోయిన శ్రీశైలం జలాశయం



గత ఏడాది ఆగస్టు 12న సంగమేశ్వరం ఇలా



నేడు నదిలో నీరు లేక ఇలా..

ఈ ఏడాది శ్రీశైలానికి ఒక చుక్క నీరు కూడ రాలేదు. దీంతో డ్యాం నీటిమట్టం అట్టడగుస్థాయికి చేరింది. ప్రస్తుతం డ్యాం నీటిమట్టం 778.10అడుగులుగా, జలాశయ నీటినిల్వ సామర్థ్యం 19.6518 టీఎంసీలుగా నమోదయ్యాయి. ప్రస్తుతం శ్రీశైలం డ్యాం దిగువన లింగాలగట్టు వద్ద హై లెవల్, లో లెవల్‌ఘాట్ల వద్ద భక్తులు పుణ్యస్నానాలు ఆచరించేందుకు నీళ్లు లేవు. దీంతో ఘాట్ల వద్దకు చేరుకున్న భక్తులు నిరాశతో వెనుతిరిగి శ్రీశైలం వెళ్తున్నారు. గతేడాది కళ కళలాడిన కృష్ణమ్మ ప్రస్తుతం నీళ్ల లేక వెల వెల బోతోంది.

నేడు నది జాడ లేని సంగమేశ్వరం

గత ఏడాది ఆగస్టు ఆరంభం నుంచే సంగమేశ్వరంలో పరవళ్లు తొక్కిన కృష్ణమ్మ జాడ ఈ ఏడాది కనిపించడం లేదు. ఎగువ రాష్ట్రాల్లో ఆలస్యంగా వర్షాలు కురియడం, తెలుగురాష్ట్రాల్లో వర్షాభావం వల్ల నదీ ప్రవాహ మార్గంలో నీటి జాలేకుండాపోయింది. గత ఏడాది లక్షలాది మంది పుణ్యస్నానాలు చేసిన చోట నేడు గొంతు తడుపుకునేందుకు కూడా నీరు లేదు. వాస్తవానికి ప్రతి ఏటా శ్రావణమాసం ఆరంభంలోనే క్షేత్రానికి నదీజలాల తాకిడి వుండేది. ఈ ఏడాదిలో శ్రావణమాసం ఆరంభమై 20రోజులు కావస్తున్నా నది జాడ లేదు. ప్రస్తుతం జూరాలకు ఇన్‌ఫ్లో ఉన్నప్పటికీ శ్రీశైలానికి ఎప్పుడు నీరు వచ్చేదీ చెప్పలేని పరిస్థితి ఏర్పడింది.



గతేడాది శ్రీశైలానికి ఇదేరోజు 2లక్షల ఇన్‌ఫ్లో..

గతేడాది సరిగ్గా ఈ రోజుకల్లా సంగమేశ్వర క్షేత్రానికి కృష్ణమ్మ పరుగులెత్తింది. అదే ఈ ఏడాది ఇంత వరకు శ్రీశైలం జలాశయంలోకి చుక్కనీరు కూడ రాలేదు. దీంతో జలాశయం అడుగంటి పోయింది. గతేడాది ఇదే రోజు జలాశయానికి 2లక్షల క్యూసెక్కుల వరద నీరు ఇన్‌ఫ్లో ప్రవహించింది. అందువల్లే కృష్ణా పుష్కరాలు విజయవంతమయ్యాయి. కానీ ఈ ఏడాది శ్రీశైలం డ్యాం నీరు లేక వెల వెల బోతోంది. అయితే గత ఏడాది కూడా పుష్కరాల దృష్ట్యా నీటి సమస్య తలెత్తుతుందని అందరూ అనుమానించారు. కానీ జూలై 22న శ్రీశైల జలాశయానికి వరద నీటి ప్రవాహం ప్రారంభమైంది. అప్పుడు జలాశయ నీటిమట్టం 788.50అడుగులుగా, జలాశయ నీటినిల్వ సామర్థం 23.7572 టీఎంసీలుగా నమోదయ్యాయి. అప్పటి నుంచి శ్రీశైలానికి వరద ఉధృతి పెరుగుతూ వచ్చింది. 20రోజుల వ్యవధిలోనే 120 టీఎంసీల నీరు వచ్చి చేరింది. శ్రీశైలం డ్యాం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు, నీటినిల్వ సామర్థ్యం 215.8070 టీఎంసీలు కాగా గతేడాది ఇదే రోజుకు డ్యాం నీటిమట్టం 871.00అడుగులుగా, జలాశయ నీటినిల్వ సామర్థ్యం 143.7584టీఎంసీలుగా నమోదయ్యాయి. జలాశయానికి 2లక్షల ఇన్‌ఫ్లో వరద నీరు ప్రవహించింది. దీంతో శ్రీశైలం కుడిగట్టు విద్యుత్ కేంద్రంలో పూర్తిస్థాయిలో విద్యుదుత్పత్తి చేస్తూ దిగువకు నీరు విడుదల చేశారు. దీంతో కృష్ణాపుష్కరాలు విజయవంతమయ్యాయి.











శ్రీశైలంలో నాడు అలా.. నేడు ఇలా



కరీంబైని ఆహ్వానిస్తున్న మంత్రులు కాల్వ శ్రీనివాసులు, అఖిల, మాజీ మంత్రి ఫరూఖ్

శిల్పాకు షాక్..

- ముఖ్య అనుచరుడు కరీం టీడీపీలో చేరిక

నంద్యాల: నంద్యాల ఉప ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి శిల్పామోహన్‌రెడ్డి ముఖ్య అనుచరుడు, మైనార్టీ నాయకుడు కరీం టీడీపీలో చేరారు. గత 15 ఏళ్లుగా శిల్పా మోహన్‌రెడ్డికి ముఖ్య అనుచరుడిగా ఉన్న కరీం నంద్యాల రాజకీయాల్లో కీలకపాత్ర పోషిస్తున్నారు. ఈనెల 3వ తేదీన ఎస్‌పీజీ హైస్కూల్ గ్రౌండ్‌లో జరిగిన బహిరంగ సభలో జగన్ సమక్షంలో శిల్పా మోహన్‌రెడ్డి మాట్లాడుతూ కరీంబైలాంటి వారు తన గెలుపులో కీలకపాత్ర వహించబోతున్నారని చెప్పారు. . అలాగే ఇటీవల సీఎం చంద్రబాబు సమక్షంలో నేషనల్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇంతియాజ్ అహమ్మద్ ఆ పార్టీలో చేరారు. ముస్లిం ఓటర్లను ప్రభావితం చేయగలిగేవారిలో ముఖ్యుడైన కరీం నంద్యాల కూరగాయల మార్కెట్ కమిటీ అధ్యక్షుడిగా వందల మంది వర్తకుల నాయకుడిగా మంచి గుర్తింపు ఉంది. ఆయన టీడీపీలో చేరడం శిల్పాకు షాక్ అని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. కూరగాయల మార్కెట్ షాపుల వేలం పాటల్లో గుడ్‌విల్ కేటాయింపుల్లో శిల్పా మోహన్‌రెడ్డి తన వర్గానికి చెందిన మున్సిపల్ చైర్‌పర్సన్ ద్వారా రూ.లక్షల్లో భారం పడేలా చేశారనే ఆరోపణలు ఉన్నాయి. టీడీపీ ముఖ్య నాయకులు నంద్యాల కూరగాయల మార్కెట్ కార్యవర్గాన్ని తమవైపు తిప్పుకునేందుకు రంగంలోకి దిగింది. నంది గ్రూపు సంస్థల ఎండీ శ్రీధర్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు కాల్వ శ్రీనివాసులు, సోమిరెడ్డి చంద్రమో హన్‌రెడ్డి, భూమా అఖిలప్రియ, కర్నూలు ఎమ్మెల్యే ఎస్‌వీ మోహన్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎన్ఎండీ ఫరూక్, మైనార్టీ నాయకుడు డాక్టర్ ఇంతియాజ్ అహమ్మద్ కరీంని టీడీపీలోకి చేర్చేందుకు చేసిన ప్రయత్నాలు సఫలమయ్యాయి. దీంతో టీడీపీ వర్గాలు ఉత్సాహంగా ఉన్నాయి. కూరగాయల మార్కెట్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో కరీంబైకి కండువా కప్పి మంత్రులు పార్టీలోకి ఆహ్వానించారు.

● ముసుగు ఏదీ..?

ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేంత వరకు ఓటర్లను ప్రభావితం చేసేలా బహిరంగంగా విగ్రహాలు పెట్టకూడదు. ఉచిత సేవా కార్యక్రమాల హోర్డింగ్‌లు కనిపించకూడదు. కాబట్టి వాటికి ముసుగు వేయాలి. కానీ మున్సిపల్ కార్యాలయం పక్కన శిల్పా ఉచిత మినరల్ వాటర్ బోర్డుకు మాత్రం ముసుగు కప్పలేదు. కోడ్ పర్యవేక్షక బృందానికి అగుపించలేదా.. లేక చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారా..! ప్రజలు చర్చించుకుంటున్నారు. **- నంద్యాల**



ముసుగు వేయకుండా వదిలేసిన శిల్పా మినరల్ వాటర్ బోర్డు

● కేరింత



నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి విజయం కోసం సలీంనగర్‌లో సమావేశాన్ని నిర్వహించారు. ఆటోనగర్ వాసులు 300 మంది బైక్ ర్యాలీ ద్వారా సమావేశానికి చేరుకుని సమావేశాన్ని నిర్వహించారు. టపాసులు పేలుస్తూ, డ్రమ్ము వాయిద్యాలతో టీడీపీ కార్యకర్తలు ప్రదర్శన చేశారు. ఇందులో చిన్నారులు పసుపు రంగు జెండాలు, తలకు టీడీపీ రిబ్బన్‌లు కట్టుకొని ఇలా కేరింతలతో ఆకట్టుకున్నారు. **- నంద్యాల**

● నిఘాతో నిక్షిప్తం


ఆధునిక యంత్రంతో రికార్డింగ్ చేస్తున్న కానిస్టేబుల్

నంద్యాల ఉప ఎన్నిక సందర్భంగా ఎలాంటి సంఘటనలు జరిగినా, లేదా సభలు జరిగినా పోలీసులు అత్యాధునిక పరిజ్ఞానంగల కెమేరాలతో రికార్డింగ్ చేస్తున్నారు. శుక్రవారం కూరగాయల మార్కెట్‌లో ముగ్గురు మంత్రులు, ముఖ్య నాయకులు పాల్గొన్న సమావేశాన్ని ఓ కానిస్టేబుల్ రికార్డింగ్ చేస్తుండగా తీసిన చిత్రం. **- నంద్యాల**




● అమ్మా నీ ఓటు నాకే..


నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న భూమా బ్రహ్మానందరెడ్డి శుక్రవారం మొక్కజొన్న కంకులు విక్రయించే మహిళను ఇలా ఓటు అభ్యర్థించారు - నంద్యాల

ఆ ఒక్క 'సారీ'..!

- గత ఎన్నికల్లో వర్కౌట్‌కాని సెంటిమెంట్
- 1983 నుంచి గెలిచిన పార్టీకే అధికారం
- విభజన తరువాత రివర్స్ అయిన వైనం
- అయినా విపక్ష ఎమ్మెల్యే అధికార పార్టీలోకి..



నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గ మ్యాప్

నంద్యాల: సార్వత్రిక ఎన్నికల్లో నంద్యాల నుంచి ఏ పార్టీ అభ్యర్థి గెలిస్తే ఆ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఒక్కసారి మాత్రం విజేత పార్టీ ప్రతిపక్షానికి పరిమితమైంది. ఆ ఒక్కసారి గెలిచిన అభ్యర్థి విపక్షాన్ని వీడి అధికారపార్టీలో చేరారు. ఎన్నికలు వచ్చిన ప్రతిసారీ ఈ సెంటిమెంట్‌పై చర్చ జరుగుతోంది. ప్రస్తుతం జరుగుతున్నది ఉప ఎన్నిక అయినా.. ఏడాదిన్నర తరువాత సాధారణ ఎన్నికలు రానుండటం, ఈ ఎన్నికను వచ్చే సార్వత్రిక ఎన్నికలకు సెమీఫైనల్‌గా రెండు ప్రధానపార్టీలు భావిస్తుండటంతో మళ్లీ సెంటిమెంట్ చర్చకు తెరలేచింది. రాష్ట్రపతి, ప్రధాని, ముఖ్యమంత్రి పదవులను చేపట్టిన నీలం సంజీవరెడ్డి, పీవీ నరసింహరావు వంటివారు నంద్యాలకు ప్రాతినిధ్యం వహించిన నేపథ్యంతో నంద్యాల ఎన్నికలు జాతీయస్థాయి చర్చకు వస్తుంటాయి. సెంటిమెంట్ వర్కౌట్ అయింది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే అని, నవ్యాంధ్రలో ఇది తిరగబడిందని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు.



1983 నుంచి ఇలా..

1983 నుంచి గెలిచిన అభ్యర్థి పార్టీకి అధికారం చేజిక్కడం సెంటిమెంట్‌గా వస్తోంది. ఉమ్మడి రాష్ట్రంలో 2009లో జరిగిన చివరి ఎన్నికదాకా ఇదే నడిచింది. అయితే 2014 ఎన్నికల్లో గెలిచిన వైసీపీ అభ్యర్థి భూమా నాగిరెడ్డి అధికార తెలుగుదేశం పార్టీలోకి చేరారు. ఆయన మరణంతో ఉప ఎన్నిక జరుగుతోంది. ఇప్పుడు ఎవరు గెలుస్తారో.. ఆ పార్టీకే వచ్చే ఎన్నికల్లో అధికారం దక్కుతుందని రాష్ట్రవ్యాప్త చర్చ జరుగుతోంది. దీనికి సెంటిమెంట్ చర్చ తోడవుతోంది.



శిల్పామోహన్‌రెడ్డి (2004, 2009)


భూమా నాగిరెడ్డి (2014)

- 1983లో నంద్యాల టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన ఎం సంజీవరెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి బొజ్జా వెంకటరెడ్డిపై 23 వేల పైచిలుకు ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. అవి తెలుగుదేశం పార్టీకి తొలి ఎన్నికలు. ఆ ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వచ్చింది. ఎన్‌టీ రామారావు ముఖ్యమంత్రి అయ్యారు.
- 1985లో జరిగిన ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డికి టీడీపీ టికెట్ దక్కలేదు. ఎన్ఎండీ ఫరూక్‌కు ఎన్టీఆర్ టికెట్ కేటాయించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన గోపవరం పార్థసారథి రెడ్డిపై ఫరూక్ 8 వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో కూడా రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చింది.
- 1989లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా సిట్టింగ్ శాసన సభ్యుడి హోదాలో పోటీ చేసిన ఎన్ఎండీ ఫరూక్‌పై కాంగ్రెస్ అభ్యర్థి ఉలవల రామనాథ్ రెడ్డి 7 వేల ఓట్లతో విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది.
- 1994లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన ఎన్ఎండీ ఫరూక్ కాంగ్రెస్ అభ్యర్థి మగ్బూల్ హుసేన్‌పై 40 వేల ఓట్ల భారీ మెజార్టీతో విజయం సాధించారు. ఐదేళ్ళ విరామం అనంతరం రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ తిరిగి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.
- 1999లో జరిగిన ఎన్నికల్లో త్రిముఖ పోరు జరిగింది. టీడీపీ అభ్యర్థిగా ఎన్ఎండీ ఫరూక్, కాంగ్రెస్ అభ్యర్థి ఎస్ఎండీ నౌమాన్ బరిలో దిగారు. స్వతంత్ర అభ్యర్థిగా ఎస్పీవై రెడ్డి గట్టి పోటీ ఇచ్చారు. దీంతో 4 వేలలోపు మెజార్టీతో ఫరూక్ విజయం సాధించారు. టీడీపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.
- 2004లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి టీడీపీ అభ్యర్థి ఎన్ఎండీ ఫరూక్‌పై 50 వేల భారీ మెజార్టీతో విజయం సాధించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టింది. ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తొలిసారి పీఠమెక్కారు.
- 2009లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన శిల్పామోహన్‌రెడ్డి టీడీపీ అభ్యర్థి ఎన్‌హెచ్ భాస్కరరెడ్డిపై దాదాపు 32 వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది.
- 2014 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన శిల్పా మోహన్‌రెడ్డిపై వైసీపీ అభ్యర్థి భూమా నాగిరెడ్డి గెలుపొందారు. అయితే వైసీపీ ప్రతిపక్షానికి పరిమితమైంది. టీడీపీ అధికారంలోకి వచ్చింది. సెంటిమెంట్ గతి తప్పినా.. గెలిచిన అభ్యర్థి రెండేంళ్ళ తరువాత అధికార పార్టీలోకి చేరారు.


1983లో గెలిచిన ఎం. సంజీవరెడ్డి


వీ.రామనాథ్‌రెడ్డి (1989)


ఫరూక్ (1985, 1994, 1999)


1976 మే 25 ఏ వారం అవుతుంది?

మెంటల్ ఎబిలిటి

1. 200 కిమీ పొడవైన రహదారిపై రెండు కార్లు చెరోవైపు నుంచి ప్రయాణిస్తున్నాయి. మొదటి కారు 40 కిమీ ప్రయాణించిన తరవాత కుడివైపునకు తిరిగి 20 కిమీ ప్రయాణించింది. మరల ఎడమవైపునకు తిరిగి 35 కిమీ ప్రయాణించింది. తదుపరి ఎడమవైపునకు తిరిగి మెయిన్ రోడ్డుకు చేరుకొంది. రెండో కారు చిన్న లోపంతో కేవలం 55 కిమీ మాత్రమే ప్రయాణించింది. అయితే ప్రస్తుతం ఆ రెండు కార్ల మధ్య దూరం ఎంత?
ఎ) 60 కిమీ బి) 80 కిమీ సి) 75 కిమీ డి) 70 కిమీ
2. 6842109357 సంఖ్యలో మొదటి అంకెను రెండో స్థానంలోకి, రెండో అంకెను మొదటి స్థానంలోకీ, మూడో అంకెను నాలుగో స్థానంలోకి, నాలుగో అంకెను మూడో స్థానంలోకి ఇలా అన్ని అంకెలు మారగా ఏర్పడిన కొత్త సంఖ్యలో ఎడమ నుంచి అయిదో అంకెకు గల మూడో కుడి అంకె?
ఎ) 9 బి) 5 సి) 3 డి) 4
3. కింది సంఖ్యలను ముందుగా వ్యతిరేక దిశలో రాసి తరవాత ఆ సంఖ్యలను అవరోహణ క్రమంలో రాస్తే మధ్య సంఖ్య మధ్య అంకె?
853, 942, 687, 439, 924, 168, 316
ఎ) 8 బి) 2 సి) 1 డి) 4
4. 80 మంది విద్యార్థులు ఉన్న ఒక వరసలో కిరణ్ ఎడమ నుంచి 32వ స్థానంలోను, తరుణ్ కుడి నుంచి 28వ స్థానంలోను ఉన్నారు. అయితే ప్రస్తుతం వారిద్దరి మధ్య గల విద్యార్థుల సంఖ్య?
ఎ) 20 బి) 40 సి) 28 డి) 26
5. ఒక వరసలో అచ్యుత్ ఎడమ నుంచి పదో స్థానంలోను, కుడి నుంచి ఆరోస్థానంలోను ఉన్నాడు. ఆ వరసలో మొత్తం సభ్యుల సంఖ్య 34 ఉండాలంటే ఎంతమంది వ్యక్తులు అవసరం?
ఎ) 12 బి) 19 సి) 21 డి) 18
6. వివేక్‌కు అతని సోదరి పుట్టిన రోజు ఆగస్టు 20, 25 మధ్య అని గుర్తు. అతని తండ్రికి తమ కుమార్తె పుట్టిన రోజు సెప్టెంబరు 23, 28 మధ్య అని గుర్తు అయితే వివేక్ సోదరి పుట్టిన రోజు ఎప్పుడు?
ఎ) ఆగస్టు 24 బి) సెప్టెంబరు 24
సి) చెప్పలేం డి) ఏదీకాదు
7. పాట్నాకు ఒక రైలు ప్రతి 80 నిలకు ఉంది. విచారణాధికారి తనను కలసిన ప్రయాణి కుడితో రైలు వెళ్లిపోయి 15నిలు అయింది. తరవాతి రైలు గం.10.15నిలకు అని చెప్పాడు. అయితే ఈ సమాచారాన్ని విచారణాధికారి ప్రయాణికుడితో ఏ సమయంలో చెప్పాడు?
ఎ) గం. 9.10 ని. బి) గం. 10.20 ని.
సి) గం. 9.30 ని. డి) ఏదీకాదు
8. కింది సిరీస్‌లో ముందు సరిసంఖ్య, తరవాత బేసి సంఖ్య గల సరి సంఖ్యలు ఎన్ని ఉన్నాయి?
8 4 3 9 8 6 5 9 2 3 6 8 4 2 7 9 2 8 3 9
ఎ) రెండు బి) మూడు సి) నాలుగు డి) ఏమీ లేవు
9. ప్రశ్నార్థకం గుర్తు గల స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి

8	5	961
7	6	522
9	3	?

ఎ) 843 బి) 441 సి) 924 డి) 462
10. ప్రశ్నార్థకం గుర్తు గల స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి





Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

ఎ) 65 బి) 92 సి) 48 డి) 64
11. ఒక అంకె 3 కన్నా పెద్దది 7 కన్నా చిన్నది. అదే అంకె 5 కన్నా పెద్దది, 9 కన్నా చిన్నది. అయితే ఆ అంకె?
ఎ) 8 బి) 4 సి) 6 డి) 9
12. 1976 మే 25 ఏ వారం అవుతుంది?
ఎ) గురువారం బి) మంగళవారం
సి) బుధవారం డి) సోమవారం
13. కింది సిరీస్‌లో ముందు సరిసంఖ్య, తరవాత బేసి సంఖ్య గల బేసి సంఖ్యలు ఎన్ని ఉన్నాయి?
8 4 3 9 2 5 6 8 5 2 7 3 4 6 8 7 9 2 1 4 8 9 3
ఎ) నాలుగు బి) మూడు సి) రెండు డి) ఏమీలేవు
14. ఇంటర్వ్యూ నిర్వహించడానికి మేనేజింగ్ డైరెక్టర్ గం. 11.00 కంటే 15 ని.లు ముందుగా వచ్చారు. ఈయన చైర్మన్ కంటే 25ని.లు ముందు వచ్చారు. చైర్మన్ ఇంటర్వ్యూ సమయం కంటే 20 నిలు ముందు వచ్చారు. అయితే ఇంటర్వ్యూని ఎప్పుడు నిర్వహించాలనుకొన్నారు?
ఎ) గం. 11.00 ని. బి) గం. 11.30 ని.
సి) గం. 11.15 ని. డి) ఏదీకాదు
15. కింది పదాలను నిఘంటువు ప్రకారం అమర్చిన తరవాత మధ్యలో వచ్చే పదాన్ని తెలపండి?
1. Mobile 2. Master 3. Manner
4. Market 5. Minister
ఎ) Master బి) Minister
సి) Market డి) Mobile
16. అపసవ్యదిశ వర్ణమాల ప్రకారం కుడి నుంచి 12 వ అక్షరానికి గల అయిదో ఎడమ అక్షరం?
ఎ) P బి) R సి) Q డి) J
17. వర్ణమాలలోని మొదటి సగం అక్షరాలను సవ్య దిశలో రాసి రెండో సగం అక్షరాలను అపసవ్య దిశలో రాశారు. దీని ప్రకారం ఎడమ నుంచి పదో అక్షరానికి గల అయిదో కుడి అక్షరం?
ఎ) Z బి) Y సి) X డి) W
18. సవ్యదిశ వర్ణమాలలో కుడి ఆరో అక్షరం నుంచి పది అక్షరాలను అపసవ్యదిశలో రాసి మిగిలిన అక్షరాలను యథాతథంగా రాశారు. దీని ప్రకారం ఎడమ నుంచి పదో అక్షరానికి గల నాలుగో కుడి అక్షరం?
ఎ) U బి) R సి) T డి) S
19. 1956 ఆగస్టు 2న ఏవారమవుతుంది?
ఎ) శుక్రవారం బి) శనివారం
సి) గురువారం డి) బుధవారం
20. ఈ రోజు ఆగస్టు 19 గురువారం. ఇది లీపు సంవత్సరమయితే మూడేళ్ల క్రితం ఇదే తేదీకి ఏ వారం వస్తుంది?
ఎ) ఆదివారం బి) శనివారం
సి) సోమవారం డి) బుధవారం
21. 2001 జనవరి 1 శుక్రవారం అయితే తదుపరి వచ్చే ఏ సంవత్సరంలో జనవరి 1 శుక్రవారమవుతుంది?
ఎ) 2001 బి) 2007 సి) 2008 డి) ఏదీకాదు
22. ఈ రోజు నవంబరు 14 గురువారం. ఇది లీపు సంవత్సరం. అయితే అయిదేళ్ల తరవాత ఇదే తేదీకి ఏ వారమొస్తుంది?
ఎ) బుధవారం బి) మంగళవారం
సి) గురువారం డి) ఏదీకాదు
23. గడియారంలో సమయం గం.1.30ని. అయితే నిముషాల ముల్లు, గంటల ముల్లు మధ్య కోణం?
ఎ) 180° బి) 120° సి) 135° డి) 140°
24. విక్రం 50 మీ ఉత్తరానికి నడచిన తరవాత కుడివైపునకు తిరిగి 40 మీ నడిచాడు. మరల కుడివైపునకు తిరిగి 35 మీ నడచిన తరవాత కుడివైపునకు తిరిగి 25 మీ నడిచాడు. చివరగా ఎడమవైపునకు తిరిగి 15 మీ నడిచాడు. అయితే ప్రస్తుతం విక్రం బయలుదేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 15 మీ తూర్పు బి) 15 మీ పడమర
సి) 15 మీ ఉత్తరం డి) 15మీ దక్షిణం
25. గడియారంలో సమయం గం.12.00 అయింది. గంటల ముల్లు తూర్పును చూపిస్తోందనుకొంటే గం3.30నిల సమయంలో నిముషాల ముల్లు ఏ దిక్కును సూచిస్తోంది?
ఎ) తూర్పు బి) ఉత్తరం సి) దక్షిణం డి) పడమర

26 - 30

A, B లు భార్యాభర్తలు. X, Y లు సోదరులు. A కుమార్తె K. Y తల్లి B. M తండ్రి Y. Z కుమార్తె M. F భార్య K. T కుమారుడు A. K కుమారుడు N. పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి?

26. T కి B ఏమవుతారు?
ఎ) కోడలు బి) అత్తగారు
సి) మామగారు డి) ఏదీకాదు
27. M కి K ఏమవుతారు?
ఎ) మేనల్లుడు బి) మేనత్త
సి) మేనమామ డి) మేనకోడలు
28. Z కి A ఏమవుతారు?
ఎ) అత్తగారు బి) కోడలు
సి) అల్లుడు డి) మామగారు
29. X కి N ఏమవుతారు?
ఎ) మేనకోడలు బి) మేనమామ
సి) మేనల్లుడు డి) మేనత్త
30. B కి F ఏమవుతారు?
ఎ) అల్లుడు బి) కోడలు
సి) మేనల్లుడు డి) మేనకోడలు

31 - 35

1. ఒక కళాశాలలో A, B, C, D, E, F, G, H, I, J అనే పది పరీక్షలను వారం రోజుల్లో నిర్వహించదలిచారు. ఆదివారం సెలవు. ప్రతి రోజు ఒకటి/ రెండు పరీక్షలు జరుగుతాయి.
2. B పరీక్షతోపాటు మరో పరీక్ష ఉంటుంది. కాని గురువారం కాదు.
3. A తో పరీక్షలన్నీ మంగళవారం మొదలౌతాయి
4. చివరి రోజు, శుక్రవారంనాడు ఒక పరీక్ష మాత్రమే ఉంటుంది. శుక్రవారం నాడు J పరీక్ష నిర్వహిస్తారు.
5. H పరీక్ష, D తరవాత ఉంటుంది. D పరీక్ష, F తరవాత ఉంటుంది.
6. చివరి రోజున E పరీక్ష ఉంటుంది. J పరీక్ష తరవాతి రోజు G, సెలవు రోజుకి ముందు రోజు I పరీక్ష ఉంటాయి. ఈ సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

31. సెలవు రోజుకి ముందు నిర్వహించే పరీక్షలు?
ఎ) D, B బి) G, I సి) H, C డి) ఏదీకాదు
32. H పరీక్ష రోజున ఉన్న మరో పరీక్ష?
ఎ) B బి) F సి) C డి) ఏదీకాదు
33. బుధవారం రోజున ఉన్న పరీక్ష?
ఎ) C, H బి) B, D సి) G, I డి) ఏదీకాదు
34. C పరీక్ష తరవాతి రోజు ఉండే పరీక్ష?
ఎ) E బి) F సి) J డి) ఏదీకాదు
35. మొదటి రోజు జరిగే పరీక్షలు?
ఎ) A, F బి) C, H సి) G, I డి) D, B
36. వినయ్ పడమరకు 80 మీ నడచిన తరవాత ఎడమవైపునకు తిరిగి 30 మీ నడిచాడు. మరల ఎడమకు తిరిగి 20 మీ నడిచాడు. చివరగా ఉత్తరానికి 110 మీ నడిచాడు. అయితే ఇప్పుడు వినయ్ బయలు దేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 100 మీ నైరుతి బి) 100 మీ వాయవ్యం
సి) 100 మీ ఈశాన్యం డి) 100 మీ ఆగ్నేయం

37 - 38

కింది పదాలకు అర్థవంతమైన రీతిలో సరైన క్రమాన్ని meaningful sequence of order తెలపండి

37. 1. Walls 2. Windows 3. Foundation
4. Roof 5. Room 6. Floor
ఎ) 3, 2, 5, 4, 1, 6 బి) 3, 1, 2, 4, 6, 5
సి) 3, 1, 2, 6, 4, 5 డి) 3, 1, 2, 4, 5, 6
38. 1. Rain 2. Rainbow 3. Child
4. Sun 5. Happy
ఎ) 1, 4, 2, 3, 5 బి) 1, 2, 3, 4, 5
సి) 1, 2, 4, 5, 3 డి) 1, 3, 4, 2, 3

సమాధానాలు

1) డి	7) ఎ	13) ఎ	19) సి	26) ఎ	33) బి
2) ఎ	8) సి	14) బి	20) ఎ	27) బి	34) సి
3) సి	9) బి	15) ఎ	21) బి	28) డి	35) ఎ
4) ఎ	10) ఎ	16) సి	22) ఎ	29) సి	36) బి
5) బి	11) సి	17) బి	23) సి	30) ఎ	37) బి
6) సి	12) బి	18) డి	24) ఎ	31) బి	38) ఎ
			25) డి	32) సి	

ఉద్యోగాలు

టిఎస్‌సిఎబి

తెలంగాణ స్టేట్ కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ లిమిటెడ్ (టిఎస్‌సిఎబి)- ఆర్‌బిఐ/ నాబార్డ్ సహకారంతో కింది అయిదు డిసిసిబి బ్యాంకుల్లో చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.
డిసిసిబి బ్యాంకులు: హైదరాబాద్, మహబూబ్‌నగర్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్.
వయసు: 55 ఏళ్లు మించరాదు
అర్హత: పీజీ/ సీఏ/ డిగ్రీ + సిఏఐఐబి/ డిబిఎఫ్/ డిప్లొమా(కో ఆపరేటివ్ బిజినెస్ మేనేజ్‌మెంట్)/ పీజీడిసిఆర్ఎస్ పూర్తిచేసి ఉండాలి. బ్యాంకింగ్ రంగంలో కనీసం ఎనిమిదేళ్లు మిడిల్/ సీనియర్ మేనేజ్‌మెంట్ కేడర్‌లో పనిచేసి ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తుఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తు డౌన్‌లోడింగ్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 31
దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7
చిరునామా: Managing Director, TSCAB, Head Office, Troop Bazar, Hyderabad- 500001
వెబ్‌సైట్: www.tscab.org

టైమ్-క్యాట్ మాక్ టెస్ట్

స్కాలర్‌షిప్

మేనేజ్‌మెంట్ ఎంట్రెన్స్ టెస్ట్‌లకు శిక్షణ ఇచ్చే ప్రముఖ సంస్థ 'టైమ్' క్యాట్ ఔత్సాహికుల కోసం దేశ వ్యాప్తంగా ఆగస్టు 13న ఆల్ ఇండియా ఫ్రీ మాక్ టెస్ట్‌ను నిర్వహించనుంది. ఇన్విజిలేట్, నాన్ ఇన్విజిలేట్ పద్ధతుల్లో ఈ మాక్ టెస్ట్ ఉంటుంది. ఈ టెస్ట్‌లో చక్కని ప్రతిభ చూపిన వారికి 2017/18 క్యాట్ క్లాస్ రూమ్ ప్రోగ్రామ్, టెస్ట్ సిరీస్‌లపై ఫీజులో రాయితీ ఇస్తారు. అయితే ఈ అవకాశం ఇన్విజిలేట్ మోడ్‌ను ఎంపిక చేసుకున్న వారికి మాత్రమే వర్తిస్తుంది. రియల్ టైమ్ ఎగ్జామ్ ఎక్స్‌పీరియెన్స్ కల్పించేలా ఈ మాక్ టెస్ట్‌ను రూపొందించినట్లు టైమ్ క్యాట్ కోర్స్ డైరెక్టర్ రామనాథ్ కనకదండి తెలిపారు.
రిజిస్ట్రేషన్ లింక్: http://www.time4education.com/local/articlecms/page.php?id=1030
వెబ్‌సైట్: www.time4education.com

మెదడులోని ఏ భాగాన్ని ఆల్కహాల్ ప్రభావితం చేస్తుంది?



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

మానవ శరీరం


1. మానవ శరీరంలోని అతిపెద్ద గ్రంథి ఏది?
ఎ) అవటు గ్రంథి బి) క్లోమ గ్రంథి
సి) కాలేయం డి) పీయూష గ్రంథి
2. మానవ దేహంలోని అతి పెద్ద అవయవం ఏది?
ఎ) కాలేయం బి) చర్మం
సి) అవటు గ్రంథి డి) గుండె
3. మానవ శరీరంలోని అంతర్గత అవయవాల్లో పెద్దది?
ఎ) కాలేయం బి) చర్మం
సి) గుండె డి) పీయూష గ్రంథి
4. మానవ దేహంలో యూరియా సంశ్లేషణ జరిగే ప్రదేశం?
ఎ) మూత్రపిండాలు బి) ప్లీహం
సి) క్లోమం డి) కాలేయం
5. మానవ శరీరంలో పొడవైన ఎముక ఏది?
ఎ) స్టెపిస్ బి) ఫిమర్ సి) టిబియ డి) టార్సస్
6. మానవ శరీరంలోని చిన్న ఎముక ఏది?
ఎ) స్టపిస్ బి) ఫిమర్ సి) టిబియ డి) టార్సస్
7. వయోజన మానవునిలో ఉండే మొత్తం ఎముకలెన్ని?
ఎ) 180 బి) 306 సి) 156 డి) 206
8. మానవునిలో ఉండే పక్కటెముకల సంఖ్య?
ఎ) 33 బి) 26 సి) 12 జతలు డి) 14
9. వయోజన మానవుని వెన్నుముకలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 33 బి) 26 సి) 22 డి) 14
10. మానవుని కపాలంలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 22 బి) 14 సి) 8 డి) 18
11. మానవుని పుర్రెలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 14 బి) 8 సి) 22 డి) 26
12. మానవుని ముఖ భాగంలో ఉండే ఎముకలు ఎన్ని?
ఎ) 14 బి) 22 సి) 8 డి) 30
13. మానవ శరీరంలోని థర్మోస్టాట్ అని దేన్ని పిలుస్తారు?
ఎ) థైమస్ బి) కాలేయం
సి) హైపోథాలమస్ డి) ప్లీహం
14. మానవ శరీరంలో రక్తనిధి అని దేన్ని పిలుస్తారు?
ఎ) కాలేయం బి) ప్లీహం సి) గుండె డి) ఎముక
15. ఎర్రరక్త కణాల శ్మశానవాటిక అని దేన్ని అంటారు?
ఎ) ఎముక బి) గుండె సి) కాలేయం డి) ప్లీహం
16. మెదడులోని ఏ భాగాన్ని ఆల్కహాల్ ప్రభావితం చేస్తుంది?
ఎ) మస్తిష్కం బి) అనుమస్తిష్కం
సి) ద్వారగోర్థం డి) హైపోథాలమస్
17. జ్ఞాపకశక్తిని నియంత్రించే మెదడులోని భాగం?
ఎ) మస్తిష్కం బి) అనుమస్తిష్కం
సి) ద్వారగోర్థం డి) హైపోథాలమస్
18. కోపాన్ని నియంత్రించే మెదడులోని భాగం?
ఎ) ద్వారగోర్థం బి) హైపోథాలమస్
సి) అనుమస్తిష్కం డి) మస్తిష్కం
19. మెదడులోని ఏ భాగాన్ని అనుమస్తిష్కం అని అంటారు?
ఎ) ముందు భాగం బి) మధ్య భాగం
సి) వెనుక భాగం డి) హైపోథాలమస్
19. పోరాట, పలాయన హార్మోన్ అని దేన్ని పిలుస్తారు?
ఎ) థైరాక్సిన్ బి) ఎపినెఫ్రిన్
సి) పారాథైరాక్సిన్ డి) ఇన్సులిన్
21. మాస్టర్ గ్రంథి అని దేన్ని పిలుస్తారు?
ఎ) పీయూష గ్రంథి బి) అవటు గ్రంథి
సి) క్లోమ గ్రంథి డి) అధివృక్క గ్రంథి

పోటీ పరీక్షల ప్రత్యేకం - బయాలజీ

22. ఆడమ్స్ ఆపిల్ గ్రంథి అని దేన్ని పిలుస్తారు?
ఎ) అవటు గ్రంథి(థైరాయిడ్) బి) పీయూష గ్రంథి
సి) అధివృక్క గ్రంథి డి) క్లోమం
23. కింది వాటిలో మిశ్రమ గ్రంథి ఏది?
ఎ) క్లోమం బి) కాలేయం సి) థైమస్ డి) పైవన్నీ
24. మూత్రపిండాలపై ఉండే గ్రంథి?
ఎ) థైమస్ బి) క్లోమం
సి) అధివృక్క గ్రంథి డి) అవటు గ్రంథి
25. ఇన్సులిన్ హార్మోన్‌ను స్రవించే గ్రంథి?
ఎ) క్లోమం బి) కాలేయం
సి) ప్లీహం డి) పీయూష గ్రంథి
26. మరుగుజ్జుల్లో తక్కువగా ఉండే హార్మోన్ ఏది?
ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్
సి) పెరుగుదల హార్మోన్ డి) పైవన్నీ
27. 'క్రెటినిజం' వ్యాధి ఉన్న పిల్లల్లో ఏ హార్మోన్ తక్కువగా ఉంటుంది?
ఎ) థైరాక్సిన్ బి) ఇన్సులిన్
సి) వాసోప్రెసిన్ డి) ఎపినెఫ్రిన్
28. ప్రసవ సమయంలో ఉత్పత్తి అయ్యే హార్మోన్ ఏది?
ఎ) ఆక్సిటోసిన్ బి) ప్రొజెస్టిరాన్
సి) ప్రోలాక్టిన్ డి) ఈస్ట్రోజన్
29. రక్తంలో ఉండే పాస్ఫేట్ల స్థాయిని నియంత్రించే గ్రంథి?
ఎ) అవటు గ్రంథి బి) పార్శ్వ అవటు గ్రంథి
సి) పీయూష గ్రంథి డి) క్లోమ గ్రంథి
30. ఉరఃకుహరంలో ఉండే గ్రంథి?
ఎ) థైమస్ బి) పీయూష గ్రంథి
సి) అవటు గ్రంథి డి) ఏదీకాదు
31. పేస్ మేకర్ ఏ అవయవానికి సంబంధించింది?
ఎ) గుండె బి) మూత్రపిండం
సి) కాలేయం డి) మెదడు
32. లింఫోసైట్ కణాలను ఉత్పత్తి చేసే గ్రంథి?
ఎ) క్లోమం బి) కాలేయం
సి) థైమస్ డి) జఠర గ్రంథి
33. లాలాజల గ్రంథులు స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) పెప్సిన్ సి) లైపేజ్ డి) టైలిన్
34. జఠర గ్రంథులు స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) పెప్సిన్ సి) లైపేజ్ డి) అమైలేజ్
35. ఎంజైములు, హార్మోన్‌లను ఉత్పత్తి చేసే గ్రంథి?
ఎ) పీయూష గ్రంథి బి) కాలేయం
సి) క్లోమం డి) జఠర గ్రంథి
36. క్లోమ గ్రంథి స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) లైపేజ్ సి) అమైలేజ్ డి) పైవన్నీ
37. డయాబెటిస్ ఇన్ సిపిడస్ వ్యాధి ఉన్నవారిలో ఏ హార్మోన్ తక్కువగా ఉంటుంది?
ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్
సి) వాసోప్రెసిన్ డి) గ్లూకగాన్
38. టిటనీ వ్యాధి ఉన్నవారిలో ఏ హార్మోన్ లోపిస్తుంది?
ఎ) పారాథైరాక్సిన్ బి) థైరాక్సిన్
సి) ప్రోలాక్టిన్ డి) ఇన్సులిన్
39. మెదడులోని ఏ భాగాన్ని చిన్న మెదడు అని అంటారు?
ఎ) మస్తిష్కం
బి) అనుమస్తిష్కం
సి) హైపోథాలమస్
డి) ద్వారగోర్థం



40. వ్యాధికారక బ్యాక్టీరియాను చంపే రక్తకణాలు?
ఎ) రక్త ఫలకికలు బి) ఎర్రరక్త కణాలు
సి) తెల్లరక్త కణాలు డి) పైవన్నీ
41. వయోజన మానవుని శ్వాసక్రియ రేటు?
ఎ) 32 బి) 18 సి) 72 డి) 10
42. మెదడు : మెనింజెస్ :: ఊపిరితిత్తులు : ....
ఎ) వాయుగోణులు బి) క్షయ
సి) ఫ్లూరా డి) వృక్కాలు
43. హిమోసైటోమీటర్‌ను దేని కోసం ఉపయోగిస్తారు?
ఎ) రక్త పీడనం కొలిచేందుకు
బి) రక్తకణాలను లెక్కించేందుకు
సి) రక్తాన్ని శుద్ధి చేయడం కోసం
డి) గుండె పనితీరు తెలుసుకోవడం కోసం
44. ఎర్రరక్త కణం సగటు జీవితకాలం ఎన్ని రోజులు?
ఎ) 180 బి) 90 సి) 120 డి) 13
45. మానవునిలో ఉండే జ్ఞానదంతాలు ఎన్ని?
ఎ) 4 బి) 2 సి) 8 డి) 6
46. కింది ఏ జంతువులో రథనికలు క్షీణించి ఉంటాయి?
ఎ) పులి బి) గేదె సి) కుక్క డి) ఏదీకాదు
47. మానవ శరీరంలోని అతిచిన్న కణం?
ఎ) అండం బి) నాడీకణం
సి) ఎర్రరక్తకణం డి) శుక్రకణం
48. ఏ అవయవం పనిచేయనప్పుడు డయాలసిస్ చేస్తారు?
ఎ) గుండె బి) ఊపిరితిత్తులు
సి) మూత్రపిండాలు డి) కాలేయం
49. పైత్య రసాన్ని స్రవించే గ్రంథి ఏది?
ఎ) కాలేయం బి) క్లోమం
సి) థైమస్ డి) ప్లీహం



50. కింది వాటిలో జ్ఞానేంద్రియం కానిది?
ఎ) చర్మం బి) కన్ను సి) నాలుక డి) ఉండుకం
51. ఫారన్ హీట్ డిగ్రీల్లో మానవుని సాధారణ ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 37 బి) 72 సి) 98.4 డి) 104
52. ఎలర్జీ ఉన్న వ్యక్తి రక్తంలో ఏ కణాలు పెరుగుతాయి?
ఎ) రక్తఫలకికలు బి) ఎర్రరక్త కణాలు
సి) ఇసినోఫిల్స్ డి) లింఫోసైట్లు
53. ఆరోగ్యవంతుడైన మానవుని నాడీ పీడనం ఎంత?
ఎ) 72 బి) 120 సి) 40 డి) 18
54. బ్లడ్ బ్యాంకుల్లో రక్తాన్ని నిల్వ చేసేందుకు రక్తంలో కలిపే పదార్థం?
ఎ) సోడియం క్లోరైడ్ బి) సోడియం సిట్రేట్
సి) అమ్మోనియం క్లోరైడ్ డి) పైవన్నీ
55. మానవ గర్భావధి కాలం?
ఎ) 360 రోజులు బి) 270 రోజులు
సి) 180 రోజులు డి) 240 రోజులు

సమాధానాలు

1) సి	9) బి	17) ఎ	27) ఎ	37) సి	47) డి
2) బి	10) సి	18) ఎ	28) ఎ	38) ఎ	48) సి
3) ఎ	11) సి	19) సి	29) బి	39) బి	49) ఎ
4) డి	12) ఎ	20) బి	30) ఎ	40) సి	50)డి
5) బి	13) సి	21) ఎ	31) ఎ	41) బి	51) సి
6) ఎ	14) బి	22) ఎ	32) సి	42) సి	52) సి
7) డి	15) డి	23) ఎ	33) డి	43) బి	53) సి
8) సి	16) డి	24) సి	34) బి	44) సి	54) బి
		25) ఎ	35) సి	45) ఎ	55) బి
		26) సి	36) డి	46) బి	

JOBS ఉద్యోగాలు

పిజెటిఎస్ఎయు

హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్(ఎస్సీ& ఎస్టీ బ్యాక్‌లాగ్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 18
విభాగాలవారీ ఖాళీలు: అగ్రికల్చర్ 10, అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ 5, హోం సైన్స్ 3
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 12
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 21
వెబ్‌సైట్: www.pjtsau.ac.in

ఐటిబిపి

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్(ఐటిబిపి)- **సబ్ ఇన్‌స్పెక్టర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21 (మహిళలకు 3, పురుషులకు 18)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 22
వెబ్‌సైట్: www.recruitment.iitbpolice.nic.in
www.itbpolice.nic.in

విఎస్ఎస్‌సి

ఇస్రో ఆధ్వర్యంలోని విక్రం సారాభాయ్ స్పేస్ సెంటర్ (విఎస్ఎస్‌సి)- **టెక్నీషియన్ అప్రెంటిస్**‌ల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.
మొత్తం ఖాళీలు: 158
విభాగాలవారీ ఖాళీలు: ఆటోమొబైల్ 8, కెమికల్ 25, సివిల్ 8, కంప్యూటర్ సైన్స్ 15, ఎలక్ట్రికల్ 10, ఎలక్ట్రానిక్స్ 40, ఇన్‌స్ట్రుమెంట్ టెక్నాలజీ 6, మెకానికల్ 46
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
అర్హత: 60 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో మూడేళ్ల డిప్లొమా పూర్తిచేసి ఉండాలి. అయితే 2015 ఏప్రిల్ తరవాత డిప్లొమా పూర్తిచేసినవారు మాత్రమే దరఖాస్తుకు అర్హులు. శాండ్‌విచ్ డిప్లొమాస్/ ప్రైవేట్ డిప్లొమాస్/ షార్ట్ టర్మ్ కోర్సులు/ సర్టిఫికెట్ కోర్సులను పరిగణనలోకి తీసుకోరు.
వయసు: ఇంటర్వ్యూ నాటికి 30 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: నెలకు రూ.3542
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా **ఇంటర్వ్యూ:** ఆగస్టు 19
వేదిక: Govt.polytechnic College, kalamassery, Ernakulam District, Kerala
ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా www.mhrdnats.gov.in/ www.sdcentre.org వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకోవాలి.
వెబ్‌సైట్: http://www.vssc.gov.in/VSSC V4/images/

కొచ్చిన్ షిప్‌యార్డ్

కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్- **గ్రాడ్యుయేట్, టెక్నీషియన్ అప్రెంటిస్**‌ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ **ఖాళీలు:** 72
విభాగాలవారీ ఖాళీలు: ఎలక్ట్రికల్ 12, మెకానికల్ 27, ఎలక్ట్రానిక్స్ 6, సివిల్ 12, కంప్యూటర్ సైన్స్/ కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి 8, సేఫ్టీ 3, మెరైన్ 2, నేవల్ ఆర్కిటెక్చర్ & షిప్ బిల్డింగ్ 2
అర్హత: సంబంధిత విభాగంలో బిఇ/ బిటెక్ పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: నెలకు రూ.8,000
టెక్నీషియన్ అప్రెంటిస్ **ఖాళీలు:** 100
విభాగాలవారీ ఖాళీలు: ఎలక్ట్రికల్ 22, మెకానికల్ 28, ఎలక్ట్రానిక్స్ 8, ఇన్‌స్ట్రుమెంటేషన్ 7, సివిల్ 9, కంప్యూటర్ 6, కమర్షియల్ ప్రాక్టీస్ 20
అర్హత: సంబంధిత విభాగంలో డిప్లొమా పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: నెలకు రూ.7,000
ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.cochinshipyard.com/ career/ Notification

కారు చోరీ కేసులో నిందితుడికి జైలు శిక్ష

చాగలమర్రి: మండలంలోని మద్దూరు మెట్ట సమీపంలో కారు చోరీ చేసిన కేసులో నిందితుడికి జడ్జి మూడేళ్ల జైలు శిక్ష విధించినట్లు ఎస్‌ఐ మోహన్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. ఎస్‌ఐ తెలిపిన వివరాలివి.. 2015 మార్చి 2న నల్గొండ జిల్లా మున్నెనాయక్ తండాకు చెందిన రమేష్‌నాయక్ ఇన్నెవా వాహనాన్ని తిరుపతికి బాడుగకు తీసుకొని వెళ్లి మద్దూరు మెట్ట సమీపంలో డ్రైవర్ సోమశేఖర్‌ను కొట్టి వాహనాన్ని చోరీ చేశారని తెలిపారు. నేరం రుజువు కావడంతో రమేష్‌నాయక్‌కు మూడేళ్ళ జైలుశిక్ష, రూ.10వేలు జరిమానా ఆళ్లగడ్డ జూనియర్ సివిల్ జడ్జి దివాకర్ విధించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

తాగునీటి కోసం విద్యార్థుల ఇక్కట్లు

- వాటర్‌బాటిళ్లే శరణ్యం
- చోద్యం చూస్తున్న అధికారులు




నిరుపయోగంగా బోరు, ఇంటి నుంచి వాటర్ బాటిల్ తెచ్చుకున్న విద్యార్థులు

చాగలమర్రి: మండలంలోని పెద్దబోదనం ఉన్నత పాఠశాలలో విద్యార్థులు తాగునీటి కోసం తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. పాఠశాలలో 6 వ తరగతి నుంచి 10వ తరగతి వరకు 110 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. తాగునీటి కోసం పాఠశాల వద్ద చేతి బోరును ఏర్పాటు చేశారు. ఈ బోరు ద్వారా వచ్చే నీటితో విద్యార్థులు దాహం తీర్చుకుంటున్నారు. రెండు రోజుల నుంచి బోరు పనిచేయకపోవటంతో విద్యార్థులు ఇంటి వద్ద నుంచి వాటర్ బాటిళ్లు తెచ్చుకుంటున్నారు. మధ్యాహ్న భోజన సమయం లో చేతులు, ప్లేట్లు శుభ్రం చేసుకునేందుకు నీరు లేవు. చిన్నబోదనం నుంచి పాఠశాల వరకు ఏర్పాటు చేసిన తాగునీటి కొళాయి ద్వారా నీరు నిలిచిపోయింది. దీంతో విద్యార్థులు నీటి కోసం పడరాని పాట్లు పడుతున్నారు. పాఠశాల వద్ద ఉన్న బోరు పనిచేయక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని పాఠశాల హెచ్‌ఎం నాగలక్ష్మి ఈ విషయంపై ఎంపీడీవో శ్రీలతకు ఫిర్యాదు చేశారు. ఆమె స్పందించి చేతి బోరు మరమ్మతులు చేయాలని మెకానిక్‌ను పంపించారు. మెకానిక్ బోరులో ఉన్న పైపులను తొలగించారు. అయితే బోరులో చెట్ల వేర్లు నిండి ఉండటంతో కొత్తబోరు వేయాలని ఎంపీడీవోకు తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి పాఠశాలలో నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు కోరుతున్నారు.

విద్యార్థులకు క్రీడా పోటీలు



కబడ్డీ ఆడుతున్న కస్తూర్బాగాంధీ గురుకుల పాఠశాల విద్యార్థినులు

రుద్రవరం: విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ లక్ష్మీదేవి తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కస్తూర్బాగాంధీ గురుకుల పాఠశాల, రుద్రవరం ఉన్నత పాఠశాలల విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించామని తెలిపారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆగస్టు 15న బహుమతులు ప్రదానం చేయనున్నట్లు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

నలుగురు ఫీల్డ్ అసిస్టెంట్ల తొలగింపు



మాట్లాడుతున్న ఎంపీడీవో నీరజ

రుద్రవరం: ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న నలుగురు ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగిస్తూ పీఆర్‌డీ ఉత్తర్వులు జారీ చేసిందని శుక్రవారం ఎంపీడీవో నీరజ తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద ప్రతి పంచాయతీలో 7,500 పనిదినాలు కల్పించాల్సి ఉందని అన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన సంఖ్య పనిదినాలను ఫీల్డ్ అసిస్టెంట్లు రీచ్ కాక పోవటంతో తొలగించామని తెలిపారు. రుద్రవరం మండలంలోని శ్రీరంగాపురం పాములేటి, చిలుకలూరు వన్నూర్‌సాహేబ్, నరసాపురం వెంకటరమణ, బీరవోలు బాలాంజనేయులను విధుల నుంచి తొలగించామన్నారు. కార్యక్రమంలో ఏపీవో గణేష్ తదితరులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

రుద్రవరం: మండలంలోని ఆర్.నాగులవరంలో పేకాట స్థావరంపై దాడి చేసి ఐదుగురిని అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ హనుమంతయ్య శుక్రవారం తెలిపారు. ఈ దాడిలో ఎద్దుల ప్రహ్లాదుడు, చౌడుదిన్నె నాగేంద్ర, చాకలి బుజ్జి, చౌడుదిన్నె లక్ష్మీనారాయణ, చౌడుదిన్నె యేసయ్యలను అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న రూ.840 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

13,649 గృహాలకు జియోట్యాగింగ్: ఈవోపీఆర్డీ



జియోట్యాగింగ్ చేస్తున్న పంచాయతీ అధికారులు

చాగలమర్రి: మండలంలోని 18 గ్రామ పంచాయతీల్లో 13,649 గృహాలకు జియోట్యాగింగ్ చేస్తున్నట్లు ఈవోపీఆర్డీ సుబ్బారెడ్డి తెలిపారు. శుక్రవారం నగళ్లపాడు గ్రామంలో ఈవోపీఆర్డీ ఆధ్వర్యంలో కార్యదర్శి సుదర్శన్‌రెడ్డి, పంచాయతీ సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించారు. పంచాయతీరాజ్ సమాచార వివరాలను సేకరించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. గ్రామంలో ప్రతి ఇంటిని జియోట్యాగింగ్ చేసి మరుగుదొడ్ల వివరాలు, చెట్ల పెంపకం, ఇంటి పొడవు, వెడల్పు వివరా లు, మురుగు కాలువలు, పలు అంశాలను నమోదు చేస్తున్నామని అన్నారు. సేకరించిన వివరాలతో ఇంటి యజమాని ఆధార్‌కార్డును అనుసంధానం చేస్తున్నామని, ఇప్పటి వరకు 2,250 గృహాలకు జియోట్యాగింగ్ చేశామని అన్నారు.

'విద్యార్థుల చదువుపై దృష్టి సారించాలి'



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ మహమ్మద్ ఇస్మాయిల్

రుద్రవరం: విద్యార్థుల చదువుపై తల్లిదండ్రులు దృష్టి సారించాలని తువ్వపల్లె ఆదర్శ పాఠశాల పిన్సిపాల్ మమహ్మద్ ఇస్మాయిల్ అన్నారు. మండలంలోని తువ్వపల్లె ఆదర్శ పాఠశాలలో శుక్రవారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇంటి వద్ద తల్లిదండ్రులు విద్యార్థులను బాగా చదివించాలన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఇంగ్లీషు విద్యను అందించేందుకు ఆదర్శ పాఠశాలను ఏర్పాటు చేసిందన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'గులాబిరంగు పురుగు పట్ల జాగ్రత్త వహించాలి'

చాగలమర్రి: పత్తి పంటకు ఆశించే గులాబిరంగు పురుగు పట్ల రైతులు జాగ్రత్త వహించాలని వ్యవసాయాధికారి చెన్నయ్య అన్నారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పత్తి పంటకు గులాబిరంగు పురుగు ఆశించిన వెంటనే నివారణ చర్య లు చేపట్టాలని సూచించారు.. వర్షాలు కురవక పోవటం వల్ల పత్తి పైరు ఎదుగుదల లేకపోయిందని, పత్తిపంటకు పువ్వులు రావటంతో గులాబిరంగు పురుగు ఆశించిందని అన్నారు. దీని నివారణకు ఎకరాకు 4 లింగాకర్షణ బుట్టలను ఉంచాలని, ప్రోటోపాస్ మందును 2 మిల్లీలీటర్లను, 5 మిల్లీ లీటర్ల వేప నూనె లీటర్ నీటికి చొప్పున కలుపుకొని పిచికారి చేయాలని అన్నారు.

'చెత్తా చెదారంతో వర్మికంపోస్టు తయారీ'

దొర్నిపాడు: గ్రామాల్లోని చెత్తా చెదారంతో వర్మికంపోస్టు తయారు చేసి గ్రామ పంచాయతీకి ఆదాయం పెంచాలని ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీడీ సాంబశివరావు అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ పొదుపు పనుల మస్టర్లను పరిశీలించారు. ఈ సం దర్భంగా ఏపీడీ మాట్లాడుతూ చెత్తతో వర్మికంపోస్టు, ఎరువులు తయారు చేసేందుకు 5 యూనిట్లు మంజూరయ్యాయని అన్నారు. కార్యక్రమంలో ఏపీవో రాముడు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

'చిన్నారులకు పౌష్టికాహారం శ్రేష్టం'



చిన్నారికి అన్నప్రాసన చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

ఆళ్లగడ్డ: చిన్నారులకు పౌష్టికాహారం ఎంతో శ్రేష్టమని అంగన్‌వాడీ కార్యకర్తలు సరోజమ్మ, తిరుపతమ్మ, నాగేంద్రమ్మ పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని పడకండ్ల, లింగమయ్య వీధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే తల్లి ముర్రుపాలు ఇవ్వాలని వారు సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఉమ, సాలమ్మ, సుజాత పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు: తహసీల్దార్

చాగలమర్రి: నంద్యాల ఉప ఎన్నిక నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలు లో ఉందని, ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవని తహసీల్దార్ మాలకొండయ్య హెచ్చరించారు. శుక్రవారం రెవెన్యూ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నంత వరకు ప్రజాప్రతినిధులు నిర్వహించే సమావేశాలకు ప్రభుత్వాధికారులు, సిబ్బంది వెళ్లరాదని అ న్నారు. ముందస్తు సమాచారం లేకుండా సభలు, సమావేశాలు నిర్వహిస్తే చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరిచారు. అక్రమంగా మద్యం, నగదు తరలింపుపై పోలీసులు, ఫ్లైయింగ్‌స్క్వాడ్ అధికారులు నిఘా ఉంచాలన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణాల పరిశీలన



మరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ

శిరివెళ్ల: గ్రామాల్లోని ప్రజలు వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించు కోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మధుసూదన్‌రెడ్డి అన్నారు. మండలంలోని యర్రగుంట్ల మేజర్ గ్రామపంచాయతీలో లబ్ధిదారులు నిర్మించుకుంటున్న వ్యక్తిగత మరుగుదొడ్లను ఆయన శుక్రవారం పరిశీలించారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి మహేశ్వరి పాల్గొన్నారు.

సర్వ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కాటసాని పూజలు

శిరివెళ్ల: సర్వ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష్మీనరసింహస్వామిని, గుహలో వెలసిన యోగా నృసింహుడిని ద ర్శించుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న చండీహోమంలో పాల్గొని పూజలు చేశారు. ఆలయ అర్చకులు రంగనాయకులు స్వామి, పవన్‌కుమార్‌శర్మ, పెద్దలు నాగిరెడ్డి, నరహరి, విజయభాస్కర్‌రెడ్డి కాటసానిని శాలువ, పూలమాలలతో సత్కరించారు.

మూడు గ్రామాలు ఓడీఎఫ్ కింద ఎంపిక

రుద్రవరం: మండలంలోని మూడు గ్రామాలు ఓడీఎఫ్ కింద ఎంపిక చేసినట్లు ఎంపీడీవో నీరజ శుక్రవారం తెలిపారు. మండలంలోని బీరవోలు, కొండమాయపల్లె, మందలూరు గ్రామాలను ఎంపిక చేశామని అన్నారు. బీరవోలు గ్రామానికి ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రామకృష్ణ, కొండమాయపల్లె గ్రామానికి ఎంపీడీవో నీరజ, మందలూరుకు ఈవోపీఆర్డీ శివమల్లేశ్వరప్ప స్పెషల్ అధికారులుగా నియమించినట్లు ఎంపీడీవో తెలిపారు. గ్రామాల్లో 100 శాతం మరుగుదొడ్ల నిర్మించాలని ప్రభుత్వ లక్ష్యం అన్నారు. అందుకు గ్రామీణ ప్రజలు సహకరించాలని కోరారు.

'ఎంఆర్ వ్యాక్సిన్ వేయించండి'




చాగలమర్రి, ఉయ్యాలవాడలలో చిన్నారులకు టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

చాగలమర్రి: పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని పీహెచ్‌సీ వైద్యాధికారి మల్లికార్జునరెడ్డి తెలిపారు. శుక్రవారం సెయింట్ ఆన్స్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో 1200 మంది విద్యార్థులకు టీకాలు వేశారు. వైద్య సిబ్బంది 10 టీంలుగా ఏర్పడి విద్యార్థులకు టీకాలను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే టీకా ద్వారా తట్టు, రూబెల్లా వ్యాధి నుంచి పిల్లలను రక్షించుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో ఎంఈవో అనూరాధ, ప్రభుత్వ ఖాజీ యూనస్, సీఆర్పీ అమీర్‌ఖాన్, పాఠశాల కరస్పాండెంట్ విక్టోరియా, హెచ్ ఎం స్మిత, సూపర్‌వైజర్లు రామలింగారెడ్డి, రామచంద్రుడు, ప్రమీలమ్మ, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్‌వాడీ వర్కర్లు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

దొర్నిపాడులో.. పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలని వైద్యాధికారిసంధ్యారాణి తెలిపారు. శుక్రవారం మండలంలోని కొండాపురం, రామచంద్రాపురం గ్రామాల్లోని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒకే టీకా ద్వారా తట్టు, రుబెల్లా వ్యాధుల నుంచి పిల్లలను కాపాడుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌వో లతీఫ్ ఖాన్, సూపర్‌వైజర్ లక్ష్మీదేవి, ఓబులేసు, సిబ్బంది స్వప్న, నారాయణమ్మ, అరుణ, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

ఉయ్యాలవాడలో.. మండలంలోని రూపనగుడి, ఉయ్యాలవాడలోని రఘురామ్ పాఠశాలలో 488 మంది విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశామని వైద్యాధికారి భారతి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటి వరకు 2,900 మంది విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశామన్నారు. ఎంపీహెచ్‌ఈవోలు దస్తగిరిరెడ్డి, శేఖర్‌రావు, రాజేశ్వరి, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

ట్రాక్టర్ దొంగతనం కేసులో మరొకరి అరెస్టు



నిందితుడి వివరాలు వెల్లడిస్తున్న సీఐ యుగంధర్‌బాబు

శిరివెళ్ల: శిరివెళ్ల మెట్ట వద్ద జరిగిన ట్రాక్టర్ దొంగతనం కేసులో శిరివెళ్ల మండలం కామినేనిపల్లె గ్రామానికి చెందిన ఈశ్వర్‌య్య అనే వ్యక్తిని అరెస్టు చేసినట్లు సీఐ యుగంధర్‌బాబు శుక్రవారం తెలిపారు. ప్రకాశం జిల్లాకు చెందిన కోటిరెడ్డి అనే వ్యక్తి ట్రాక్టర్ డోజర్‌ను శిరివెళ్ల మెట్ట వద్ద ఉన్న పెట్రోల్ బంకు వద్ద నిలిపి ఉంచగా గత నెల 28న దొంగతనానికి గురైంది. దీంతో బాధితుడు శిరివెళ్ల పోలీసు స్టేషన్‌ను ఆశ్రయించగా ఎస్ఐ సుధాకర్‌రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ కేసు లో ముగ్గురు నిందితులను అరెస్టు చేసి ట్రాక్టర్‌ను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో మరో నిందితుడైన ఈశ్వరయ్యను శుక్రవారం అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచినట్లు సీఐ తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ సుధాకర్‌రెడ్డి, ఏఎస్ఐ మౌలిబాషా, కానిస్టేబుళ్లు హుసేని, దేవ అంకన్న, నాగన్న పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు: ఎస్ఐ



వాహనాలకు స్టిక్కర్లు అంటిస్తున్న ఎస్ఐ భగవాన్

చాగలమర్రి: వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ కింద కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ భగవాన్ హెచ్చరించారు. శుక్రవారం టోల్ ప్లాజా వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టులో వివిధ వాహనాలకు పోలీసు స్టిక్కర్లను అంటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తూ సెల్‌ఫోన్ వాడరాదు, సీటు బెల్ట్ తప్పనిసరిగా వాడాలి, హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాన్ని నడపాలని వాహనదారులకు సూచించారు. కార్యక్రమంలో ఏఎస్ఐలు వెంకటేశ్వర్లు, ఓబులేసు, నాగన్న, పోలీసులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి: ఎంఈవో



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈవో

శిరివెళ్ల: ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని మండల విద్యాధికారి మహబూబ్ బాషా సూచించారు. శిరివెళ్లలోని ఉర్దూ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన శుక్రవారం పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని, మధ్యాహ్న భోజన పథకం అమలులో ఎవరైన అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

గ్రామాల్లో అల్లర్లు సృష్టిస్తే చర్యలు : ఎస్ఐ

ఉయ్యాలవాడ: నంద్యాల ఉప ఎన్నికను దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో అలర్లు సృష్టిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ నిరంజన్‌రెడ్డి హెచ్చరించారు. గ్రామాల్లో నాయకులు ప్రజలకు మద్యం, డబ్బులు ఇస్తామని మభ్యపెట్టి ఎన్నికల ప్రచారానికి తీసుకెళితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు రాజకీయ నాయకుల మాటలు విని ప్రలోభాలకు గురి కావద్దని ఎస్ఐ సూచించారు.

వాసవీమాతకు పూజలు

చాగలమర్రి: శ్రావణమాసం సందర్భంగా కన్యకాపరమేశ్వరి ఆలయం లో మహిళలు వాసవీమాత వ్రతాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వాసవీమాతను కూరగాయలతో అలంకరించారు. అనంతరం వెండి రథం లో అమ్మవారిని అధిష్టించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు క్రిష్ణప్రసాదు, శివయ్య, మల్లికార్జున, జనార్దన్, లక్ష్మీనారాయణ, నాగేంద్రగుప్త, భాస్కర్, వెంకటేశ్వరబాబు, పుల్ల య్య, నాగేంద్రకుమార్, వాసవీ మహిళలు పాల్గొన్నారు.

దివ్యాంగ విద్యార్థులకు ఫిజియోథెరపీ

చాగలమర్రి: చాగలమర్రిలోని ఉర్దూ పాఠశాలలో శుక్రవారం భవిత కేంద్రంలో దివ్యాంగ విద్యార్థులకు ఫిజియోథెరపీ వైద్య పరీక్షలను డాక్టర్ సుబ్బనర్సయ్య నిర్వహించారు. ఫిజియోథెరపీ వల్ల వ్యాధులు దూరమవుతాయని తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో ఐఈఆర్టీలు సీతారామయ్య, మోహనలత పాల్గొన్నారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచండి: ఎంపీడీవో

ఆళ్లగడ్డ: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని ఎంపీడీవో రాముడు పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం కార్యదర్శులు, స్వచ్ఛగ్రాహీలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భం గా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మురుగునీరు ప్రవహించకుండా చూడాలని, ట్యాంకులను క్లోరినేషన్ చేయాలని, స్వచ్ఛభారత్ కింద మెడ్ల నిర్మాణానికి స్థలాలను సేకరించాలని, ఇళ్లకు జియోట్యాగింగ్ చేయాలన్నారు. ఈ సమావేశంలో ఈవోఆర్డీ మధుసూదన్‌రెడ్డి, వెలుగు గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు.

నేడు పారిశుధ్య పనులు

ఉయ్యాలవాడ: మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం పారిశుధ్య పనులు చేపడుతున్నామని ఈవోపీఆర్డీ పాపారాయుడు శుక్రవారం తెలిపారు. గ్రామాల్లోని నీటి ట్యాంకులు, తొట్టిలను శుభ్రం చేయాలన్నారు. దోమలపై దండయాత్రలో భాగంగా మురుగు కాలువలు, తడిగా ఉన్న ప్రదేశాల్లో బ్లీచింగ్ పౌడర్ మిశ్రమాన్ని కలిపి వీధుల వెంట చల్లాల న్నారు.

'ఉద్యోగికి బదిలీలు తప్పవు'

ఆళ్లగడ్డ: ప్రభుత్వ శాఖల్లో పని చేసే ఉద్యోగులకు బదిలీలు తప్పవని డీఎస్పీ చక్రవర్తి అన్నారు. ఆళ్లగడ్డ డీఎస్పీగా పనిచేసి బదిలీపై వెళ్లిన డీఎస్పీ ఈశ్వర్‌రెడ్డిని శుక్రవారం పోలీసు సర్కిల్ కార్యాలయంలో ఘనం గా సన్మానించారు. ఈ సందర్భంగా డీఎస్పీ చక్రవర్తి మాట్లాడుతూ ఉద్యోగి బదిలీపై వెళ్లినప్పటికీ వారు చేసిన సేవలే చిరస్మరణీయమని అన్నారు. ఈశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ తాను డీఎస్పీగా పని చేసిన సందర్భంలో పోలీసులు అందించిన సహకారం మరువరానిదన్నారు. సీఐలు, ఎస్ఐలు, పోలీసులు పాల్గొన్నారు.

వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలి: ఎంపీడీవో

చాగలమర్రి: మండలంలోని గ్రామాల్లో స్వచ్ఛభారత్ కింద ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ఎంపీడీవో శ్రీలత తెలిపారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ అన్ని ఓడీఎఫ్ గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు లేని వారిని గుర్తించాలన్నారు. ప్రతి మరుగుదొడ్డికి జియో ట్యాగింగ్ చేయించాలన్నారు.

'సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు'

శిరివెళ్ల: గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఎంపీడీవో సద్గుణబాయి తెలిపారు. ఇందులో భాగంగా మండలంలోని కోటపాడు గ్రామంలో శుక్రవారం ఆమె పర్యటించారు. గ్రామంలోని డ్రైనేజీలను పరిశీలించి మురుగు కాలువలను శుభ్రం చేయించారు. గ్రామంలో క్లోరినేషన్ చేసిన నీరు సరఫరా చేయాలని సూచించారు. సర్పంచ్ శకుంతలమ్మ, పంచాయతీ కార్యదర్శి సుబ్బరాయుడు పాల్గొన్నారు.

సర్వ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో చండీహోమం



చండీ హోమం నిర్వహిస్తున్న అర్చకులు

శిరివెళ్ల: నంద్యాల-గిద్దలూరు రహదారిలోని సర్వ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో చండీకాదేవి హోమం నిర్వహించారు. ఈ ఏడాది వర్షాలు సంవృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని వేద పండితులు హోమం చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు నాగిరెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, నరహరి, నరసింహులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ వాటర్‌ప్లాంట్ల పరిశీలన



వాటర్ ప్లాంట్‌ను పరిశీలిస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ

చాగలమర్రి: మండలంలోని నేలంపాడు, గొడిగనూరు గ్రామాలలో ప్రజలకు శుద్ధజలం అందించేందుకు ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ వాటర్ ప్లాంట్లను శుక్రవారం ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ రవికుమార్ పరిశీలించారు. ఒక్కొక్క వాటర్ ప్లాంటుకు రూ.4లక్షలు నిధులు మంజూరు చేశామని అన్నారు. తిప్పనపల్లె గ్రామంలో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ కింద నిర్మించిన ఓవర్‌హెడ్ ట్యాంకును పరిశీలించామన్నారు. ఆయన వెంట ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సిద్ధారెడ్డి ఉన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 3, 8



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. చిట్‌ఫండ్‌లు, పొదుపు పథకాలు లాభిస్తాయి. చిన్నారుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. సంకల్పం నెరవేరుతుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): దూరంలో ఉన్న ప్రియతములు ఇల్లు చేరుతారు. వేడుకలు, బృందకార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తారు. రాజకీయ, సినీరంగాల వారు కీలక పదువులు అందుకుంటారు. కీలక పత్రాలు అందుకుంటారు.



మిథునరాశి: (మే21-జూన్21): బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రముఖుల్ని కలుసుకుంటారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. లక్ష్యం నెరవేరుతుంది.



సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): కొత్త వ్యూహాలు అమలు చేసి సత్ఫలితాలు సాధిస్తారు. న్యాయ, బోధన, రవాణా రంగాల వారికి అనుకూలం. నూతన ప్రాజెక్టులను విజయవంతంగా చేపడతారు. మనసు ఉల్లాసంగా ఉంటుంది.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సంస్మరణలు, ఆధ్యాత్మిక సమావేశాల్లో పాల్గొంటారు. పూర్వ మిత్రులకు సంబంధించిన చర్చలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. యోగ, ధ్యానాలపై దృష్టి పెడతారు.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆస్పత్రులు, ఫార్మా, రెస్టారెంట్లు, రిక్రియేషన్ రంగాల వారు పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి ప్రోత్సాహకరం. విందు వినోదాల్లో ఉల్లాసంగా



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతములకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. బంధుమిత్రులతో సమావేశాలు, వేడుకల్లో పాల్గొంటారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): గృహావసరాల కోసం అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల సహకారం లభిస్తుంది. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకర సమయం.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): బంధుమిత్రుల కలయిక ఆనందం కలిస్తుంది. జనసంబంధాలు విస్తరిస్తాయి. స్టేషనరీ, ప్రింటింగ్, కమ్యూనికేషన్ల రంగాల వారికి శుభప్రదం. ప్రియతములతో ఉల్లాసంగా గడుపుతారు.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అనుకూలం. సహోద్యోగుల ఆర్థిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, చిట్‌ఫండ్‌లలో పనిచేసే వారికి ప్రోత్సాహకరం

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

విధుల నుంచి తహసీల్దార్ తొలగింపు

పత్తికొండ/దేవనకొండ: దేవనకొండ తహసీల్దార్ తిరుమలవాణిని విధుల నుంచి తొలగిస్తూ శుక్రవారం జిల్లా అధికారుల నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. మండలంలో రెవెన్యూ అవసరాల కోసం ప్రతి పనికి ఓ రేటు నిర్ణయించడమే కాకుండా గాలిమరల భూ కేటాయింపులో భారీగా అవినీతికి పాల్పడ్డారని ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆమె కార్యాలయానికి సంబంధించిన ఆన్‌లైన్ పనులను ఓ ఇంట్లో నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. గతంలో సదరు అధికారిపై జిల్లా కేంద్రానికి పలు ఫిర్యాదులు అందాయి. స్వయంగా డిప్యూటీ సీఎం, అప్పటి కలెక్టర్ విజయమోహన్‌తో కలిసి కార్యాలయాన్ని తనిఖీ చేసి హెచ్చరించారు. అయినా ప్రవర్తనలో మార్పు రాలేదన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. ఈ నేపథ్యంలో "విధులు ఇక్కడ .. సేవలు అక్కడ" అనే శీర్షికతో జూలై 26న ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితమైనది. దీంతో స్పందించిన జిల్లా అధికారులు తహసీల్దార్‌పై విచారణ చేపట్టి ఆరోపణలకు వివరణ ఇవ్వాలని ఆదేశించినట్లు తెలిసింది. అయితే ఆమె ఇచ్చిన వివరణ సరిగా లేకపోవడం. స్థానికంగా నివాసం ఉండకపోవడం, సమయపాలన పాటించకపోవడ కారణాలతో విధుల నుంచి తొలగించినట్లు తెలిసింది.

సుంకేసులకు వరద

● రేపటి నుంచి టీబీ డ్యాం నుంచి నీటి విడుదల

కర్నూలు(అగ్రికల్చర్/కార్పొరేషన్): కర్నూలు నగర ప్రజలు తాగునీటి సమస్య నుంచి బయటపడ్డారు. వరుణుడు కరుణించడంతో తుంగభద్ర నదికి కాస్త వరద ప్రవాహం వస్తోంది. దాదాపు 500 క్యూసెక్కుల వరద ఆర్డీఎస్ నుంచి శుక్రవారం దిగువకు వస్తోందని, ఈ వరద నీరు శనివారం సాయంత్రానికి సుంకేసుల జలాశయానికి చేరుకుంటుందని జలవనరుల శాఖ మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ చంద్రశేఖర్‌రావు తెలిపారు.

13 నుంచి టీబీ డ్యాం నీరు



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

కలెక్టర్ సత్యనారాయణ, ఎస్ఈ చంద్రశేఖర్‌రావుతో పాటు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ హరినాథ్‌రెడ్డి శుక్రవారం బళ్లారిలో ఆ జిల్లా కలెక్టర్ రాంప్రసాద్ మనోహర్‌తో జరిపిన చర్చలు ఫలించాయి. ఈనెల 6 నుంచి 2 టీఎంసీల నీళ్లు కర్నూలు తాగునీటి అవసరాలకు వదలాలని కలెక్టర్ ద్వారా ఎస్ఈ చంద్రశేఖర్ రావు తుంగభద్ర జలాశయం బోర్డు అధికారులకు విజ్ఞప్తి చేశారు. అయితే కొన్ని కారణాల వల్ల ఈ నీరు ఇప్పుడే వదలడం సాధ్యం కాదని వారు స్పష్టం చేశారు. దీంతో కలెక్టర్‌తో పాటు ఎస్ఈ చంద్రశేఖర్‌రావు బళ్లారి కలెక్టర్‌ను కలిసేందుకు నిర్ణయించారు. శుక్రవారం ఆ కలెక్టర్‌తో జరిపిన చర్చలు ఫలప్రదం కావడంతో ఊపిరి పీల్చుకున్నారు. రోజుకు 500 క్యూసెక్కుల ప్రకారం తుంగభద్ర జలాశయం నుంచి నీరు విడుదల చేస్తారు. ఈనెల 13 నుంచి నీటిని విడుదల చేస్తామని బళ్లారి కలెక్టర్ రాంప్రసాద్ మనోహర్ తెలిపారు. నీటి విడుదల మొదలైన తర్వాత కర్నూలు జిల్లా సరిహద్దు వరకు ఆ నీరు చేరేందుకు తగిన బందోబస్తును ఏర్పాటు చేయాలని ఎస్ఈ చంద్రశేఖర్‌రావు చేసిన విజ్ఞప్తికి అంగీకరించారు. డ్యాం నుంచి విడుదల చేసే నీరు కర్నూలుకు చేరేందుకు వారం రోజులు పట్టే అవకాశం ఉందని అప్పటి వరకు కర్నూలు మండలంలోని దేవమ్మ మడుగు నుంచి ఎత్తిపోస్తున్న నీళ్లతో పాటు గాజులదిన్నె జలాశయానికి వస్తున్న స్వల్ప వరద నీటిని ఉపయోగించుకుంటామని కర్నూలు నగర కమిషనర్ హరినాథ్‌రెడ్డి తెలిపారు.

కర్నూలు వ్యవసాయ మార్కెట్ ధరలు

సరుక	వచ్చినది(కింటాళ్లు)	కనిష్ఠ ధర	గరిష్ఠ ధర
వేరుశనగ	73	2869	4589
పొద్దుతిరుగుడు	21	2198	2988
వాము	855	3299	9572
ఉల్లి	2961	1030	2700
కందులు	21	3929	4069

ఆదోని వ్యవసాయ మార్కెట్ ధరలు

పత్తి	266	3429	5563
వేరుశనగ	70	2806	4856
ఆముదం	15	3856	4080

ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్ ధరలు

వేరుశనగ	76	రూ.2090	రూ.4,599

'ఎంఎల్‌ఎస్ పాయింట్లలో ఈ పోస్ తప్పనిసరి'

కర్నూలు (కలెక్టరేట్): ఎంఎల్‌ఎస్ గోదాముల్లో ఈ పోస్ మిషన్ తప్పక ఉండాలని పౌరసరఫరాల శాఖ జనరల్ మేనేజర్ వెంకటరమణ ఆదేశించారు.

శుక్రవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల డీఎం, ఎంఎల్‌ఎస్ గోదాముల ఇన్‌చార్జీలతో ఆయన వీడియో కాన్ఫరెన్‌లో మాట్లాడారు. ఈ పోస్ మిషన్ ద్వారా డీలర్లకు బియ్యం పంపిణీ చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని సెప్టెంబర్ నుంచి పూర్తి స్థాయిలో అమలులోకి వస్తుందన్నారు. 20వ తేదీ నుంచి వెల్దుర్తి, ప్యాపిలిలోని గోదాములను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకోవాలన్నారు.

సాగులక్ష్యాన్ని పూర్తి చేయండి

● ప్రిన్సిపల్ సెక్రటరీ రాజశేఖర్

కర్నూలు(అగ్రికల్చర్): రైతులకు అవగాహన కల్పించి ఖరీఫ్‌లో సాగు లక్ష్యాన్ని పూర్తి చేయాలని వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాజశేఖర్ ఆదేశించారు. శుక్రవారం ఆయన అమరావతి నుంచి పంటల సాగు, కరువు నివారణ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో కొంత మేర మాత్రమే వర్షాలు కురిశాయని, ఇప్పటికీ 30 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు ఉన్నాయని వివరించారు. ప్రత్యామ్నాయ పంటలసాగుకు రైతులకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ఈ క్రాప్ నమోదులో ఎంపీఈవోలే వీఆర్వోల సహకారం తీసుకుంటే కార్యక్రమాన్ని త్వరగా పూర్తిచేయవచ్చని శ్రీకాకుళం కలెక్టర్ ధనుంజయరెడ్డి ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టికి తెచ్చారు. ఈ విషయంపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో మాట్లాడతానని ఆయన చెప్పారు.

హైకోర్టు చీఫ్ జస్టిస్, అడ్వకేట్ జనరల్‌ను కలిసిన న్యాయవాదులు



హైకోర్టు ఇన్‌చార్జి ప్రధాన న్యాయమూర్తి రమేష్ రంగనాథ్‌తో న్యాయవాదులు

కర్నూలు(లీగల్): న్యాయవాదుల సమస్యలపై జిల్లా న్యాయవాదుల సంఘం నాయకులతో పాటు రాష్ట్రంలోని వివిధ బార్ అసోసియేషన్ నాయకులు హైకోర్టు ఇన్‌చార్జి ప్రధాన న్యాయమూర్తి రమేష్ రంగనాథ్‌ను హైదరాబాద్‌లో శుక్రవారం కలిశారు. కేసుల విచారణలో న్యాయవాదులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గురించి ఆయనకు వివరించారు. ఆ తర్వాత రాష్ట్ర అడ్వొకేట్ జనరల్ దొమ్మపాటి శ్రీనివాసులు, రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షుడు కే.రవీంద్రకుమార్‌ను కలిశారు. న్యాయవాదుల సంక్షేమ నిధిని రూ.3 లక్షల నుంచి రూ.6 లక్షలకు పెంచాలని కోరగా సహకరిస్తామని చెప్పారని కర్నూలు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.చాంద్‌భాషా, ప్రధాన కార్యదర్శి సీవీ శ్రీనివాసులు, న్యాయవాదులు జలంధర్, శ్రీవాత్సవ తెలిపారు.

శ్రీ మఠానికి రూ. 4లక్షల విరాళం



చెక్కును అందజేస్తున్న దృశ్యం

మంత్రాలయం రూరల్: మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠానికి విరాళంగా రూ. 4లక్షల చెక్కును స్టేట్ బ్యాంకు ప్రాంతీయ కార్యాలయం చీఫ్ మేనేజరు ఎన్. నీలకంఠన్ శుక్రవారం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులకు అందజేశారు. ఈ సందర్భంగా మఠం పీఠాధిపతి నీలకంఠన్‌కు శేషవస్త్రం, మంత్రాక్షింతలు ఇచ్చి ఆశీర్వదించారు. కార్యక్రమంలో మఠం మేనేజరు శ్రీనివాస రావు, ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజరు శ్రీనివాస కృష్ణ, శ్రీధర్ వర్మ, జయవర్ధన్, ఫీల్డ్ ఆఫీసర్ వేణుగోపాల్, భాస్కర్, రాజశేఖర్

కర్నూలు సినిమా గైడ్

ఆనంద్ సినీ కాంప్లెక్స్: నేనే రాజు నేనే మంత్రి, ఫిదా, గౌతమ్‌నంద, జయ జానకి నాయక, నక్షత్రం, **శ్రీరామ:** జయ జానకి నాయక, **రాజ్:** నేనే రాజు నేనే మంత్రి, **వెంకటేష్ కాంప్లెక్స్:** ఫిదా, నిన్నుకోరి, గౌతమ్‌నంద, **భరత్ కాంప్లెక్స్:** లై, వాసుకి, దర్శకుడు **విక్టరీ:** బాహుబలి 2

ఏనుగులు చాలా తెలివైనవి. వాటికి జ్ఞాపకశక్తి ఎక్కువ. మనుషుల్లానే వాటికీ భావోద్వేగాలుంటాయి. మనుషులతో చాలా స్నేహంగా ఉంటాయి. కానీ రోజు రోజుకూ వాటి సంఖ్య తగ్గిపోతోంది. దంతాల కోసం, శరీర భాగాల కోసం అమానుషంగా వాటిని కొందరు చంపేస్తున్నారు. అయినా ఆ భారీ జంతువులకు మనుషుల మీద కోపం రాలేదు. ఆకారం భారీగా ఉన్నా అందరితో ప్రేమగా మెదిలే ఏనుగులను కాపాడాలనే ఉద్దేశంతో 'ప్రపంచ ఏనుగుల దినోత్సవం' మొదలైంది.



ఏనుగమ్మ.. ఏనుగు

ఏనుగులు మనుషులతో ఇట్టే కలిసిపోతాయి. భారతీయ సంస్కృతిలోనూ ఏనుగులకు విశిష్ట స్థానం ఉంది. నాలుగు వేల సంవత్సరాల నుంచి మానవులతో మైత్రి కొనసాగిస్తున్న గజరాజులకు.. మానవుల వల్లే ప్రమాదం పొంచి ఉంది. గత పది సంవత్సరాల్లో ఏనుగుల సంఖ్య 62 శాతం తగ్గింది. ప్రతిరోజు దాదాపు 100కు పైగా ఏనుగులు చనిపోతున్నాయి. ఏనుగు మాంసం, శరీర భాగాలు, దంతాల కోసం వేటగాళ్లు వాటిని చంపుతున్నారు. ఇది ఇలానే కొనసాగితే మరో పది హేను, ఇరవై సంవత్సరాల్లో ఏనుగులు అంతరించిపోతాయని అంటున్నారు పర్యావరణవేత్తలు. అరణ్యంలో దొరికిన అనాథ ఏనుగుల్ని 'టూరిజమ్ ఇండస్ట్రీ', 'సర్కస్', 'టూరిస్ట్ పార్కు'లకు విక్రయించడంతో పాటు, అడవుల సంఖ్య తగ్గడం వల్ల కూడా వీటి సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. ఇది గమనించిన కెనడియన్ ఫిల్మ్‌మేకర్ ప్యాట్రిసియా సిమ్స్, 'థాయ్‌లాండ్ రీ ఇంట్రడక్షన్ ఫౌండేషన్' సాయంతో ఆగస్టు 12న 'ప్రపంచ ఏనుగుల దినోత్సవా'న్ని జరుపుకోవాలని పిలుపునిచ్చాడు. ఏనుగులను కాపాడుకోవటం అందరి బాధ్యతంటూ సిమ్స్ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాడు.

రక్షించుకుందాం !



- అరణ్యాల్లో పోలీసుల సంఖ్య పెంచడం వల్ల వేటగాళ్ల నుంచి ఏనుగులను రక్షించుకోవచ్చు.
- గాయపడ్డ ఏనుగులకు ప్రత్యేక చికిత్సలను అందిస్తే, ఎన్నో ఏనుగులను కాపాడుకోవచ్చు.
- అనాథ ఏనుగులను టూరిజం ఇండస్ట్రీకి ఇవ్వకుండా ప్రత్యేక చట్టాలను రూపొందించడం ద్వారా కూడా వీటిని రక్షించుకోవచ్చు.
- ఏనుగుల శరీర భాగాలను స్మగ్లింగ్ చేస్తున్న వారికి కఠిన శిక్షలు విధించడం వల్ల కూడా గజరాజులను కాపాడుకోవచ్చు.



ఎన్నెన్నో ఏనుగులు

ఆసియా ఏనుగులు:

- ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏనుగుల్లో కేవలం పది శాతం మాత్రమే ఆసియా ఏనుగులున్నాయి. జన్యు వ్యత్యాసాల ఆధారంగా ఏనుగులను మూడు ఉప జాతులుగా విభజించారు. ఇవి ఇంచుమించు నాలుగు వేల నుంచి ఐదు వేల వరకు ఉన్నాయి.
- **శ్రీలంక ఏనుగు :** ఆసియా ఏనుగులన్నింటిలోనూ పెద్దది. ఇవి శ్రీలంకలో మాత్రమే ఉన్నాయి.
- **ఇండియన్ ఎలిఫెంట్ :** ఇవి భారత దేశం నుంచి ఇండోనేషియా వరకు విస్తరించి ఉన్నాయి. వీటి సంఖ్య దాదాపు 35 వేల వరకు ఉండొచ్చు.
- **సుమత్రా ఏనుగు :** ఇవి అన్నింటికన్నా చిన్న పరిమాణంలో ఉంటాయి.

ఆఫ్రికా ఏనుగులు :

- ఆఫ్రికా ఖండంలో 37 దేశాల్లో ఇవి విస్తరించి ఉన్నాయి.
- ఇవి ఆసియా ఏనుగులకంటే పెద్దవిగా ఉంటాయి. వీటి చెవులు చాలా విశాలంగా, చెవులు చూడటానికి ఆఫ్రికా ఖండం ఆకారంలో ఉండటం విశేషం.

టంగ్ ట్విస్టర్స్

1. I see a sea down by the seashore.But which sea do you see down by the seashore?
2. There those thousand thinkers were thinking where did those other three thieves go through.
3. Five frantic frogs fled from fifty fierce fishes.


నవ్వుల్ నవ్వుల్

తండ్రి : ఏరా! గౌరీ! ఆవుకి ఆ కళ్లద్దాలు ఎందుకు పెట్టావు రా?
గౌరి : ఈ రోజు పచ్చగడ్డి దొరకలేదు. అందుకే ఆవుకు ఎండుగడ్డి వేసి పచ్చ కళ్లద్దాలు పెట్టాను.
తండ్రి : !!!!!!!!!!!!

సుత్తివేలు : అరేయ్! నువ్వు నిద్రపోయి లేచేసరికి నీకో కోటి రూపాయలు వచ్చాయనుకో! ఏం చేస్తావ్?
మిస్టర్ మేధావి : మళ్లీ పడుకుని ఇంకో కోటి రూపాయలు వస్తాయేమో చూస్తా!
సుత్తివేలు : !!!!!!!!!!!!!!!



చుక్కలు కలపండి



సూక్తి

మనిషికి వివేకాన్ని సంపాదించి పెట్టేవి అతనికి తగిలే ఎదురుదెబ్బలే.

చెప్పగలరా?


పదిలో ఉన్నాను కానీ గదిలో లేను
గర్వంలో ఉన్నాను కానీ సర్వంలో లేను
వాలులో ఉన్నాను కానీ వారులో లేను
అయితే నేనెవర్నో చెప్పగలరా?

ఔనా!

- గోల్డెన్ ఈగల్ గంటకు 250 కిలో మీటర్ల వేగాన్ని కూడా అందుకోగలదు.
- ఇది ఆరు వేల అడుగుల ఎత్తు వరకు ఎగరగలదు.



దారి కనుక్కోండి



పదాలు గుర్తించండి

R	B	Z	B	V	S	W	W	H	K	F	C	T	Q	C
R	S	G	U	O	C	A	W	F	M	O	E	S	F	L
Y	H	M	T	N	K	T	V	X	R	O	B	I	N	K
W	O	Y	T	O	Q	G	R	E	E	N	Y	Q	W	Z
O	W	Z	E	C	T	T	O	X	T	L	A	Z	P	A
T	E	Y	R	L	I	K	R	O	E	V	H	M	W	Y
G	R	Z	F	E	P	D	J	Z	A	T	V	O	Y	K
A	S	D	L	A	Q	A	Y	S	P	P	B	A	G	T
R	I	M	Y	N	G	N	W	E	Y	N	L	J	V	B
D	K	W	K	I	S	D	T	S	I	Q	Y	D	L	L
E	P	A	Z	N	M	E	M	A	Y	F	A	I	W	O
N	G	N	V	G	V	L	R	S	B	I	E	S	H	S
U	L	I	O	Y	K	I	K	J	B	I	Y	T	Y	S
Z	Y	N	R	F	L	O	W	E	R	S	C	K	E	O
Y	Q	K	P	I	C	N	I	C	W	O	B	N	U	M

జంతర్‌మంతర్

1. కచిలు ▸ ....
2. రుపుమ ▸ ....
3. పిపులు ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. STEA ▸ ....
2. RHUS ▸ ....
3. SLEA ▸ ....

జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ : 1. EAST/SEAT 2. RUSH 3. SALE/SEAL



ఉత్సవాలకు హాజరైన భక్తులు



అశ్వవాహనంపై ఊరేగుతున్న ప్రహ్లాదరాయలు



అలంకరణలో రాఘవేంద్ర స్వామి బృందావనం

అశ్వవాహనంపై ప్రహ్లాదరాయలు

● విశేష ఆలంకరణలో రాఘవుడి బృందావనం ● ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



ప్రహ్లాదరాయలకు ఊంజలసేవ చేస్తున్న దృశ్యం



భోజనశాల వద్ద రద్దీగా ఉన్న భక్తులు

మంత్రాలయం: రాఘవేంద్రస్వామి 346వ ఆరాధన సప్తాహంలో భాగంగా శుక్రవారం రాఘవరాయడికి మఠం పీఠాధిపతి సుభుదేంద్రతీర్థులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే నంజనగూడలోని రాఘవేంద్రస్వామి మఠంలో సుజ్ఞానేంద్రతీర్థుల ఆరాధనోత్సవాలను ఘనంగా జరిపారు. శ్రీమఠంలో ప్రహ్లాదరాయలకు కనకాభిషేకం, పాద పూజ చేశారు. స్వామి వారి నిజబృందావనాన్ని స్వర్ణ కవచాలు, పట్టు వస్త్రాలు, వివిధ రకాల పుష్పాలతో విశేషంగా ఆలంకరించారు. ఉత్సవమూర్తి ప్రహ్లాదరాయలకు ఊంజల సేవ చేశారు. అనంతరం అశ్వవాహనంపై ఆలయ ప్రాంగణం చుట్టూ ఊరేగించారు. యోగీంద్ర కళామండపంలో బెంగళూరుకు చెందిన చంద్రిక గురురాజు వారిచే భక్తి గీతాలాపన, మంత్రాలయానికి చెందిన గురు సార్వభౌమ దాససాహిత్యచే లక్ష్మీకంప్లీ భరతనాట్యం నిర్వహించారు. కార్యక్రమంలో మఠం ఏవో రొద్దం ప్రభాకర్, మఠం మేనేజరు ఎస్‌కె శ్రీనివాసరావు, ఏఏవో మాధవశెట్టి, ధార్మిక అధికారి శ్రీపతి ఆచార్, ఐపి నరసింహమూర్తి, విజయేంద్ర ఆచార్, వ్యాసరాజాచార్, బిందుమాధవ్, ప్రాణేష్ ఆచార్ పాల్గొన్నారు.



భక్తిగీతాలను ఆలపిస్తున్న కళాకారిణి

నేటితో ఉత్సవాలు ముగింపు

ఉత్సవాలు శనివారంతో ముగియనున్నాయి. ఇందులో భాగంగా పీఠాధిపతి సర్వసమర్పణోత్సవాలు నిర్వహించనున్నారు. తుంగభద్రలో వెలసిన రాఘవేంద్రస్వామి మఠంలో రథోత్సవం నిర్వహిస్తారు.



పాల్గొన్న ఆదివాసీ మహిళలు

వరలక్ష్మి వ్రతంలో ఆదివాసీ మహిళలు

● రెండో విడత పాల్గొన్న 850 మంది



వరలక్ష్మివ్రత పూజలు

శ్రీశైలం: శ్రీశైలక్షేత్రం భ్రమరాంబదేవి సన్నిధిలో దేవస్థానం ప్రత్యేకంగా నిర్వహించిన వరలక్ష్మి వ్రతంలో నల్లమల చెంచు మహిళలు పాల్గొన్నారు. శ్రావణ మాసోత్సవాల్లో భాగంగా మూడో శుక్రవారం ఉభయ దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రెండో విడత సామూహిక వరలక్ష్మి వ్రత క్రతువులను ఆలయ అర్చకులు, వేదపండితులు శాస్త్రోక్తంగా జరిపారు. ఇందులో 850మంది ము త్తైదువలు పాల్గొనగా ఇందులో 450 మంది చెంచు మ హిళలు ఉన్నారు. కర్నూలు, ప్రకాశం, గుంటూరు జిల్లా ల పరిధిలోని నల్లమల గిరిజన గూడేల మహిళలను వరలక్ష్మీదేవి వ్రతంలో పాల్గొనేందుకు శ్రీశైలం ఐటీడీఏ కార్యాలయ అధికారులు ప్రత్యేకంగా పిలిపించారు. వ్రతానికి కావాల్సిన పూజా ద్రవ్యాలను దేవస్థానం ఉచి తంగా సమకూర్చింది. భక్తులు కలశస్థాపన చేసి శా స్త్రోక్తంగా పూజలు చేశారు. అర్చకులు వ్రత కథను పఠించి కలశోద్వాసన చేశారు. వ్రతంలో పాల్గొన్న భక్తుల కు అమ్మవారి శేషవస్త్రాలుగా రవికె, పూలు, గాజులు, ప్రసాదం అందజేశారు. భక్తులను రూ.500 శీఘ్రదర్శన క్యూలో స్వామి అమ్మవార్ల దర్శనానికి ఉచితంగా అనుమతించారు. అనంతరం దేవస్థానం అన్నదాన మందిరంలో అన్నదానం చేశారు. దేవస్థానం అధికారులు, అర్చకులతోపాటు ఐటీడీఏ ఏపీవో బెంజమెన్, ఏవో పార్థసారధి, ఈజీఎంజే రాజశేఖర్, ఐకేపీ బాలనాగమ్మ జేఆర్‌పీ రమణ, నాయక్ పాల్గొన్నారు.

చిన్నారి కృష్ణులు

కృష్ణాష్టమిని పురస్కరించుకొని జిల్లాలోని పలు ప్రైవేటు పాఠశాలల్లో శుక్రవారం సంబరాలు జరుపుకున్నారు. చిన్నారుల కృష్ణవేషధారణ ఆకట్టుకుంది. అనంతరం చిన్నారులతో ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించారు.





కర్నూలులోని మాంటిస్సోరీ పాఠశాలలో ఉట్టికొడుతున్న చిన్నారులు



నందికొట్కూరులోని కృష్ణవేణి పాఠశాలలో...



గాయత్రి ఎస్టేట్‌లోని నారాయణ పాఠశాలలో...

'ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలి'

ఆదోని(అగ్రికల్చర్): ప్రభుత్వ పాఠశాలల్లో వెంటనే ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని ఎస్టీయూ పట్టణ అధ్యక్షుడు ప్రసాద్ అన్నారు. శుక్రవారం ఎస్టీయూ భవనంలో కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో 40 మంది ఉపాధ్యాయులు అవసరంకాగా 27మంది పని చేస్తున్నారన్నారు. దీనివల్ల విద్యాభివృద్ధి కుంటుపడే అవకాశం ఉందన్నారు. కనీసం సర్దుబాటు లేదా విద్యా వలంటీర్లను నియమించాలని కోరారు. సమావేశంలో నాయకులు నాగరాజు, రవి, ఉరుకుందప్ప, బసవరాజు పాల్గొన్నారు.

కంప్యూటర్ విద్య కలేనా?

బోధకులు లేక అందని విద్య - పాఠశాలల్లో నిరుపయోగంగా కంప్యూటర్లు

ఆదోని(అగ్రికల్చర్): పెరుగుతున్న సాంకేతికతకు అనుగుణంగా పాఠశాలల్లో ఆశించిన స్థాయిలో కంప్యూటర్ బోధన సాగడం లేదు. ప్రభుత్వం లక్షల రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసిన కంప్యూటర్లు మూలకు చేరాయి. ఉన్నత పాఠశాలలకు కంప్యూటర్లు అందించి ఒక్కో బడికి ఇద్దరు చొప్పున ఎడ్యుకామ్ సంస్థ ద్వారా బోధ కులను ప్రభుత్వం 2008లో నియమించింది. 2008 నుంచి 2013 అక్టోబర్ వరకు ఒప్పం దం కుదుర్చుకున్నారు. గడువు పూర్తికాగానే బోధకులను తొలగించారు. అప్పటి నుంచి కంప్యూటర్లు మూలన చేరాయి. ప్రైవేటు పాఠశాలల్లో ఈ టెక్నో, డిజిటల్ టెక్నో పేరిట కంప్యూటర్ తరగతులు బోధిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు ఉన్నా విద్యార్థులకు కంప్యూటర్ విద్య అందడం లేదు. ఆదోని నియోజకవర్గంలో 36 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఒక్కో పాఠశాలకు 11 కంప్యూటర్లు, ఇతర పరికరాలు సుమారు రూ.2లక్షలు వెచ్చించి అందించారు.


బూజుపట్టిన జనరేటర్, కంప్యూటర్లు

అన్నింటా డిజిటల్ మాటే..

ప్రస్తుతం అన్ని తరగతుల్లో డిజిటల్ మయమైన తరుణంలో కంప్యూటర్ విద్య కీలకంగా మారింది. పదో తరగతి పూర్తికాగానే ఇంటర్, డిగ్రీ కోర్సుల్లో కంప్యూటర్ విద్య తప్పనిసరి అవుతుంది. పాఠశాల స్థాయిలో నిర్లక్ష్యం వహిస్తే విద్యార్థులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది.


మున్సిపల్ హైస్కూల్‌లో మూలనపడ్డ కంప్యూటర్లు

పిల్లల భవిష్యత్తు మనచేతుల్లోనే..

ప్రభుత్వ పాఠశాలల్లో సరిపడ ఉపాధ్యాయులు లేకపోవడంతో చాలా గ్రామా ల్లో గ్రామస్థులు, సంఘాలు, సర్పంచ్‌లు సొంత నిధులతో విద్యావలంటీర్లను నియమించుకుంటున్నారు. ఇదే పద్ధతిలో కంప్యూటర్ బోధకులను కూడా ప్రభుత్వం, సంఘాలు సమన్వయంతో నియమించుకుంటే విద్యార్థుల జీవితాల్లో డిజిటల్ వెలుగులు నింపవచ్చు.

కంప్యూటర్ ఉపాధ్యాయులను నియమించాలి



ప్రభుత్వ పాఠశాలల్లో మూన్నాళ్ల ముచ్చటగానే కంప్యూటర్ బోధన సాగింది. అరకొర జీతంతోనే నిరుద్యోగులు కంప్యూటర్ బోధన సాగించారు. ఒప్పందం అయ్యాక రెన్యువల్ చేయకుండా నిరుద్యోగులను అంతా ఇంటికి పంపించడం పద్ధతికాదు. కాలానికి అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ తప్పనిసరి చేయాలి. వెంటనే బోధకులను నియమించాల్సిన అవసరం ఉంది.

- రవి, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి

కంప్యూటర్ విద్య కీలకం



మారుతున్న కాలానికి అనుగుణంగా కంప్యూటర్ విద్య ప్రస్తుతం కీలకంగా మారింది. ప్రభుత్వ పాఠశా లల్లోనూ కంప్యూటర్లు బాగానే ఉన్నాయి. అయితే బోధకులు లేరు. ప్రభుత్వం చొరవ చూపి కం ప్యూటర్లను వినియోగంలోకి తీసుకొని రావాలి. ఉన్నత చదువులకు కంప్యూటర్ విద్య ఎంతో అవసరం కూడా. దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం లేదా స్వచ్ఛంద సంస్థలైనా ముందుకు వచ్చి బోధకులను ఏర్పాటు చేయాలి.

- లోక్యానాయక్, ఉపాధ్యాయుడు, మెమోరియల్ పాఠశాల

'పత్తి సాగు వద్దు'

ఆదోని(అగ్రికల్చర్): గడువు ముగియ డంతో పత్తిపంట సాగు చేయవద్దని బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయ శాస్త్రవేత్త నర్సింహులు అన్నారు. శుక్రవారం ఏడీఏ చెంగల్‌రాయుడుతో కలిసి పాడేగల్లు, గణేకల్లు, ఎరిగేరి, కౌతాళం, కుంటనహాల్, బదినేహాల్, కడితోట, ఢానాపురం, ఆస్పరి, ఆలూరు మండలాల్లో బెట్టకు వచ్చిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా కేవీకే శాస్త్రవేత్త నర్సింహులు ఏడీఏ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ జిల్లాలో 46శాతం వర్షపాతం తక్కువగా ఉందన్నారు. ఖరీఫ్‌లో సాగైన పంటలు చాలా గ్రామాల్లో పూర్తిగా నష్టం వాటిల్లిందన్నారు. అత్యధికంగా పత్తి 1.50 లక్షల హెక్టార్లకు పైగా సాగుకాగా వేరుశనగ, కంది పంటలు కొద్దిమేర తగ్గాయని అన్నారు. దిగుబడులు కూడా వర్షాభావ పరిస్థితుల వల్ల 20 శాతానికి పైగా తగ్గే అవకాశం ఉందన్నారు. ఆలూరు, ఆస్పరి, కౌతాళం ప్రాంతాల్లో పంటలు ఎండిన తీవ్రత స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ప్రత్యామ్నా యంగా కొర్ర, సజ్జ, కంది, మొక్కజొన్న సాగు చేసుకోవచ్చన్నారు. అలాగే ఆముదం పంటను పరిశీలిస్తూ నామాల పురుగు తీవ్రత ఉన్నట్లు గుర్తించామన్నారు. స్వల్ప కాలం పంట కంది పీఆర్‌జీ 176ను సాగు చేసుకుంటే దిగుబడి వచ్చే అవకాశం ఉందన్నారు. రైతులు రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించాలని సూచించారు. సమావేశంలో ఏడీఏ చెంగల్‌రాయుడు, ఏవో పాపిరెడ్డి పాల్గొన్నారు.


గణేకల్లు పొలాల్లో పంటలను పరిశీలిస్తున్న కేవీకే శాస్త్రవేత్త నర్సింహులు, వ్యవసాయాధికారులు

'మొక్కలు నాటడం ఉద్యమంలా కొనసాగించాలి'


మొక్కలు నాటుతున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

ఆదోని టౌన్: మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిరంతరం ఒక ఉద్యమంలా కొనసాగించాలని లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ డా.గోపినాథ్ అన్నారు. శుక్రవారం స్థానిక తిరుమలనగర్ కాలనీలో లయన్స్‌క్లబ్ ఆధ్వ ర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు చురుకుగా పాల్గొనాల్సిన అవసరం ఉందన్నారు. లయ న్స్‌క్లబ్ అధ్యక్షుడు మల్లికార్జునగౌడ్ మాట్లాడు తూ తాము నాటిన మొక్కలను స్థానికులు శ్రద్ధతో కాపాడుకోవాలని కోరారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ జోనల్ చైర్మన్ ప్రసాదరావు, డా.ఉషారాణి, ధర్మారెడ్డి, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

'కూరగాయల మార్కెట్ వేలం రూ.15.6లక్షలు'

ఆస్పరి: మండలంలోని బిల్లేకల్‌లో దినసరి కూరగాయల మార్కెట్ వేలం రూ. 15.6లక్షలకు కాంట్రాక్టర్ నాగరాజుకు దక్కింది. శుక్రవారం సర్పంచ్ సంజమ్మ అధ్యక్షతన నిర్వహించిన వేలంపాటలలో ఐదుగురు కాంట్రాక్టర్లు పాల్గొన్నారు. డీఎల్‌పీవో వీరభద్రప్ప, ఈవోఆర్డీ వీరరాజు సమక్షంలో నిర్వహించిన వేలంలో ఐదుగురు కాంట్రాక్టర్లు పాల్గొనగా చివరి వేలంపాట రూ.15.6లక్షలకు నాగరాజుకు దక్కింది. ఈ సందర్భంగా డీఎల్‌పీవో వీరభద్రప్ప మాట్లాడుతూ గత ఏడాదికన్నా పంచాయతీకి కొద్దిగ అదనపు ఆదాయం లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ వెంకటేష్, నాయకులు పెద్దయ్య, మహేష్, ఈరన్న, కృష్ణ పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థి ఔదార్యం

పాఠశాలకు రూ.5లక్షలతో భోజన శాల నిర్మాణం



భోజనశాలను ప్రారంభించిన పూర్వ విద్యార్థులు

ఆలూరు: చిన్నప్పుడు చదివిన పాఠశాలను గుర్తించుకొని రూ.5లక్షలతో భోజనశాలను నిర్మించాడు. శుక్రవారం ఆలూరులోని బాలుర హైస్కూల్ -1లో నూతనంగా నిర్మించిన భోజనశాలను ఎంఈవో సునంద, హెచ్ఎం మహబూబ్‌సాబ్ ప్రారంభించారు. 1993 బ్యాచ్‌కు చెందిన మనేకుర్తి హనుమంతరెడ్డి బెంగళూరులో రియల్‌ఎస్టేట్ రంగంలో స్థిరపడ్డాడు. పాఠశాలలో విద్యార్థులు ఆరుబయటే భోజనాలు చేస్తున్న సంఘటనను చూసి చలించి పోయాడు. దీంతో మిత్రులతో కలిసి రెండు నెలల క్రితం పనులను ప్రారంభించి పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో సునంద మాట్లాడు తూ ప్రతి పూర్వ విద్యార్థి పాఠశాలలకు చేయూతనందిస్తే మౌలిక వసతులు సమకూరుతాయని అన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి హనుమంతరెడ్డిని శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మా నించారు. కార్యక్రమంలో పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, పీడీ పవన్‌కుమార్, ఆదోని భారత్ గ్యాస్ ప్రొప్రైటర్ మల్లికార్జునరెడ్డి, గోనేహాల్ వీరభద్రరెడ్డి, మిత్ర బృందం సూరి, నాగరాజు, రామవేంద్ర, ఈరన్న, అనిల్, చెన్నప్పగౌడ్, నాగరాజుగౌడ్, బలరామ్, అశోక్ పాల్గొన్నారు.

'విద్యార్థులకు వ్యాసరచన పోటీలు'

హొళగుంద(ఆలూరు రూరల్): హొళగుంద ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మరో మూడు పాఠశాలల్లో దాదాపు 450 మంది విద్యార్థులకు ఎంవీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు ఎంతో అవసరమని ఎంవీ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ సుంకన్న, ఆర్గనైజర్ సేవానాయక్ అన్నారు. పోటీల్లో ప్రతిభకనబరచిన విద్యార్థులకు స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా బహుమతులను ప్రదానం చేస్తామన్నారు.

'నాన్‌ట్రాన్స్‌పోర్టు డ్రైవర్లకు 16న లైసెన్స్ మేళా'

ఆదోని: డివిజన్‌లో నాన్‌ట్రాన్స్‌పోర్టు లైసెన్స్ కలిగి ఏడాది పాటు అనుభవం ఉన్న డ్రైవర్లకు 16వ తేదీన ట్రాన్స్‌పోర్టు డ్రైవింగ్ లైసెన్స్ మేళా నిర్వహిస్తున్నట్లు ఆర్టీవోలు శ్రీనివాస్, కుసుమ పేర్కొన్నారు. శుక్రవారం ఆర్టీవో కార్యాలయంలో నాన్‌ట్రాన్స్‌పోర్టు డీఎల్ కలిగిన డ్రైవర్లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైవర్లనుద్దేశించి ఆర్టీవో మాట్లాడుతూ నాన్ ట్రాన్స్‌పోర్టు లైసెన్స్ కలిగిన వారు ట్రాన్స్‌పోర్టు లైసెన్స్ కోసం 16వ తేదీన ఆదోని ఆర్టీవో కార్యాలయంలో ఉదయం 9 గంటలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. కనీసం చదువు ఎంతో కొంత ఉండాలని, చదువుకున్న వారు టీసీ జిరాక్స్ తెచ్చుకోవాలని కోరారు.

'మాలల అభివృద్ధికి పాటుపడాలి'



గూళ్యంలో మాట్లాడుతున్న మాలమహానాడు నాయకులు

హాలహర్వి: మండలంలోని మాలలు గ్రామ కమిటీల ద్వారా విద్య, ఆర్థికపరంగా అభివృద్ధి చెందాలని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు నాగముని అన్నారు. శుక్రవారం ఆయన గూళ్యంలో గ్రామ కమిటీ నిర్వహణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలలు అభివృద్ధి చెందాలంటే తమ పిల్లల్ని విద్యా రంగంలో ఉత్తీర్ణత సాధించేలా చూసుకోవాలన్నారు. అదేవిధంగా మాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో ఆదోని డివిజన్ అధ్యక్షుడు ఇన్సీ వీరేష్, కమ్మరచేడు వీరేష్, గూళ్యం గ్రామ కమిటీ నాయకులు గాదిలింగప్ప, ప్రధాన కార్యదర్శి గోవిందుతో పాటు పది మంది సభ్యులను ఎన్నుకున్నారు.

'రుబెల్లా వ్యాక్సిన్ ప్రతి చిన్నారికి వేయించాలి'

ఆదోని(అగ్రికల్చర్): రుబెల్లా వ్యాక్సిన్ ప్రతి పిల్లవాడికి వేయించాలని 22వ వార్డు కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్ఆర్ లేబర్ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాలలో ఆరోగ్య కార్యకర్తలతో వ్యాక్సిన్‌ను వేయించారు. ఈ సందర్భంగా రుబెల్లా వ్యాక్సిన్ ద్వారా రోగాలను అరికట్టవచ్చన్నారు. పిల్లలకు వచ్చే తట్టును తరిమివేయవచ్చని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త కనకవల్లి, ఆరోగ్య కార్యకర్త యోగేష్, పిల్లల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
ఆదోని
5
కర్నూలు। శనివారం 12 ఆగస్టు 2017
ఆదోని | ఆలూరు | హొళగుంద | ఆస్పరి | హాలహర్వి | చిప్పగిరి

ఉపాధి వేతనాలు రానివారు ఆధార్ వివరాలు ఇవ్వండి: ఏపీవో

చిప్పగిరి: ఉపాధి వేతనాలు రాని వారు మరోసారి ఆధార్‌కార్డు వివరాలు ఇవ్వాలని ఏపీవో రవీంద్ర అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మండలంలో మొత్తం 7,500 మంది ఉపాధి కూలీలుగా పని చేస్తున్నారన్నారు. ఇందులో ఎన్‌పీసీఐ లింక్ బ్యాంక్ నందు లేకపోవడం వల్ల దాదాపు 2వేల మంది కూలీలకు వేతనాలు అందడం లేదన్నారు. 6నుంచి 14వ తేదీ వరకు గ్రామాల వారిగా సంబంధిత కూలీలు ఆధార్‌కార్డు, బ్యాంక్ అకౌంట్ పాస్‌పుస్తకం, అంగీకార పత్రం జిరాక్స్ కాపీలు ఇవ్వాలని పేర్కొన్నారు.

ఛత్రపతి శివాజీ చిత్రపటానికి క్షీరాభిషేకం


క్షీరాభిషేకం చేస్తున్న ఆదోని మరాఠా సమాజ్ సభ్యులు

ఆదోని: కొంతమంది దుష్ట శక్తులు హైదరాబాద్‌లోని రామాంతపూర్‌లో ఛత్రపతి శివాజీ విగ్రహానికి చెప్పుల దండ వేయడాన్ని ఖండిస్తూ మరాఠా సమాజ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ విజయ్‌కుమార్, ఆదోని సభ్యులు శుక్రవారం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ శివాజీ ఒక హిందు మతానికే రాజు కాదని, భారత్ దేశానికే రాజు అన్నారు. ఆయన పరిపాలనలో అన్ని మతాలకు గౌరవం ఇచ్చారన్నారు. కొంత మంది దుష్టశక్తులు ఇలాంటి దండలు వేయడం దురదృష్టకరమన్నారు. కార్యక్రమంలో శంకర్‌రావు, హనుమంతరావు, వెంకటేష్, ఈశ్వర్‌రావు, గోవిందరావు, రమేష్, శషిధర్, భీమా, సురేష్ పాల్గొన్నారు.

‘19వేల మంది రైతులకు రూ.2వేల కోట్ల రుణాలు’


సిండికేట్ బ్యాంక్‌లో మాట్లాడుతున్న రీజనల్ మేనేజర్ కుమారయ్య

చిప్పగిరి: కర్నూలు, అనంతపురం జిల్లాల్లోని 86 సిండికేట్ బ్యాంక్ పరిధిలో 19 వేల మంది రైతులకు రూ.2వేల కోట్ల రుణాలను అందించామని రీజనల్ మేనేజర్ కుమారయ్య తెలిపారు. శుక్రవారం చిప్పగిరి సిండికేట్ బ్యాంక్‌లో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ అర్హత గల రైతులకు పంట రుణాలను అందిస్తామన్నారు. స్వల్పకాలిక రుణాల కింద రూ.2వేల కోట్లు, దీర్ఘకాలిక రుణాల కింద మరో రూ.1000 కోట్లు రైతులకు అందించామని ఆయన పేర్కొన్నారు. 15వేల మహిళా సంఘాలకు ఈ ఏడాది రూ. 425 కోట్లు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బ్రాంచ్ మేనేజర్ నరసింహయ్య, చిప్పగిరి బ్యాంక్ ఇన్‌చార్జి మేనేజర్ శ్రీనివాసులు, బ్యాంక్ సిబ్బంది మోహన్, అయ్యస్వామి, యూసుఫ్, రసూల్, జాఫర్, ఆచారి పాల్గొన్నారు.

వర్షం కోసం పాదయాత్ర


పాదయాత్రగా బయలుదేరిన గ్రామస్థులు

ఆస్పరి: మండలంలోని ములుగుందం గ్రామస్థులు వర్షం కోసం స్థానిక ఆంజనేయస్వామి ఆలయం నుంచి మంత్రాలయంకు శుక్రవారం పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. మంత్రాలయం సమీపంలో తుంగభద్ర నదీజలాలను తీసుకొని శనివారం గ్రామానికి చేరుకుంటామని వారు తెలిపారు. వారం రోజుల క్రితం తిరుపతి, శ్రీశైలానికి పాద యాత్రగా వెళ్లిన భక్తులు కూడా శనివారం గ్రామానికి చేరుకుంటారన్నారు. మూడు ప్రాంతాల నుంచి తెచ్చిన పవిత్ర జలాలతో గ్రామంలోని అన్ని ఆలయాల్లో అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు.

వర్షం కోసం తనువు బిందె సేవ

హొళగుంద(ఆలూరు రూరల్): మండలంలోని ఎల్లార్తి గ్రామంలో శుక్రవారం వర్షం కోసం మల్లెమ్మవ్వ ఆలయంలో తనువుబిందె సేవ పూజలు నిర్వహించారు. ఉదయం అమ్మవారికి గంగిపూజ, పంచామృతాభిషేకం, మహా మంగళ హారతి వంటి ప్రత్యేక పూజలు నిర్వహించి వర్షం కురవాలని వీధుల గుండా తనువుబిందెతో ఊరేగించారు. ఆలయంలో భక్తులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మల్లికార్జున, రాజు, తిమ్మప్ప, గాది, మల్లయ్య, నాగేష్ పాల్గొన్నారు.

‘ఉపాధి వేతనాలు చెల్లించాలి’

ఆలూరు: మండలంలో పెండింగ్‌లో ఉన్న ఉపాధి వేతనాలు చెల్లించాలని ఏఐటీయూసీ తాలుకా నాయకుడు బాషా, సీపీఐ కార్యదర్శి రాజు డిమాండ్ చేశారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం వద్ద ఉపాధి కూలీలతో కలిసి ఈవోఆర్డీ మంజులమ్మకు వినతిపత్రం అందజేశారు. పనులు చేసి ఆరు నెలలు గడిచినా ఇంత వరకు వేతనాలు చెల్లించకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అలాగే సిద్ధేశ్వర కాలనీలో పందుల సంచారంతో ఇబ్బందులకు గురవుతున్నామని, వాటిని పట్టణానికి దూరంగా ఉంచాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

‘మూఢనమ్మకాలను వీడండి’

ఆలూరు: మూఢనమ్మకాలను నమ్మరాదని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి హరిప్రసాద్‌యాదవ్ సూచించారు. శుక్రవారం స్థానిక కస్తూర్బా పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మూఢనమ్మకాలపై విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. పెరుగుతున్న సాంకేతిక రంగంలో ఇంకా పల్లెల్లో మూఢనమ్మకాలతో మగ్గిపోతున్నారని, వాటినుంచి బయటికి రావాలని సూచించారు. గ్రామాల్లో జరిగే ఇలాంటి వాటిపై అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్‌వో నిర్మల పాల్గొన్నారు.

సొంత ఖర్చులతో ప్రతి నెల ముగ్గురికి పింఛన్లు

ఆదోని(అగ్రికల్చర్): సొంత ఖర్చులతో ప్రతి నెల వృద్ధులకు పింఛన్లు పంపిణీ చేసి తన ఔదర్యాన్ని చాటుకుంటున్నారు. పట్టణంలోని 5వ వార్డు విజయనగర్ కాలనీకి చెందిన టీడీపీ ఇన్‌చార్జి అమర్‌ప్రకాష్ పేద వృద్ధులైన ముగ్గురికి నెల నెల రూ.వెయ్యి చొప్పున అందిస్తున్నారు. గత జనవరి నుంచి అందిస్తున్నానని, ప్రభుత్వం వారికి పింఛన్ మంజూరయ్యేంత వరకు ఇబ్బందులు పడకుండా ఖచ్చితంగా తానే రూ.వెయ్యి చొప్పున ఇస్తానని తెలిపారు.

‘సోదరభావంతో మెలగాలి’


కుమార్‌గౌడ్‌కు రాఖీ కడుతున్న బ్రహ్మకుమారి సోమక్క

ఆలూరు: ప్రతి ఒక్కరూ సోదరభావంతో మెలగాలని హుబ్లీకి చెందిన బ్రహ్మకుమారి ఈశ్వర్య సోమక్క, లక్ష్మి అన్నారు. శుక్రవారం స్థానిక ఓంశాంతి కార్యాలయంలో రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నాచెల్లెళ్ల, అక్కాతమ్ముళ్ల అనుబంధానికి ప్రతీకగా నిర్వహించే రక్షాబంధన్ ఇప్పటికీ ఆదరణ పొందుతుందన్నారు. అనంతరం రాష్ట్ర అపెక్స్ కమిటీ సభ్యుడు కుమార్‌గౌడ్ మాట్లాడుతూ ఎన్ని పనులున్నా రక్షాబంధన్ రోజు తప్పకుండా తోబుట్టువులతో రాఖీ కట్టించుకుంటే ఎంతో శ్రేయస్కరమని అన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ రామనాథ్ యాదవ్, ఓంశాంతి ప్రతి నిధులు నాగప్ప, వైస్ సర్పంచ్ శివప్రసాద్ శెట్టి, ఎంపీటీసీ భాస్కర్, టీడీపీ నాయకులు నర్సప్ప, శేఖర్, సురేంద్ర, మల్లికార్జునరెడ్డి, రామాంజనేయులు పాల్గొన్నారు.

భరణం కేసులో భర్తకు జైలు


నిందితుడిని జైలుకు తరలిస్తున్న పోలీసులు

ఆదోని (లీగల్): మండలంలోని పర్వతాపురం గ్రామానికి చెందిన కురువ ఉచ్చీరప్పపై తన భార్య కృష్ణమ్మ భరణం కేసు వేసింది. ఉచ్చీరప్ప భరణం చెల్లించకపోవడంతో జుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ సాయిరామ్ అతడికి నెల రోజులు జైలు శిక్ష విధించారు. కృష్ణమ్మ అనే మహిళకు ఉచ్చీరప్పతో 5 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. కొద్ది రోజులు బాగానే చూసుకొని తర్వాత ఆమెను మానసికంగా, శారీరకంగా హించించాడు. దీంతో బాధితురాలు కృష్ణమ్మ తన న్యాయవాది ద్వారా కోర్టులో భర్తపై భరణం కేసు వేశారు. విచారణ చేసిన న్యాయమూర్తి బాధితురాలుకు నెలకు రూ.3 వేలు భరణం ఇవ్వాలని తీర్పు ఇచ్చారు. ఆరు నెలలు చెల్లించకపోవడంతో ఒక నెల జైలు శిక్షతో పాటు భరణాన్ని కూడా ప్రతి నెల చెల్లించాలని న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు.

‘టీడీపీ హయాంలోనే గ్రామాల అభివృద్ధి’

ఆస్పరి: టీడీపీ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు అభివృద్ధికి నోచుకుంటున్నాయని జలవనరుల శాఖ రాష్ట్ర కమిటీ సభ్యుడు కుమార్‌గౌడ్ అన్నారు. శుక్రవారం ఆస్పరిలో ఓ వివాహ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే అభివృద్ధి సంక్షేమ పథకాలు సాధ్యమయ్యాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ కృష్ణాయాదవ్, నాయకులు తిమ్మన్న, రామలింగప్ప, గోవిందు, మల్లికార్జున, సుదర్శన్ పాల్గొన్నారు.

ర్యాగింగ్ జోలికి వెళ్లవద్దు: సీఐ


మాట్లాడుతున్న టూటౌన్ సీఐ శివశంకర్

ఆదోని(అగ్రికల్చర్): ర్యాగింగ్‌కు పాల్పడి విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని టూటౌన్ సీఐ శివశంకర్ అన్నారు. శుక్రవారం భీమా ఇంజినీరింగ్ కళాశాలలో ర్యాగింగ్‌పై, ఎల్‌హెచ్‌ఎంఎస్‌పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలని, అన్నాదమ్ముల్లా కలిసిమెలసి ఉండాలని సూచించారు. ర్యాగింగ్‌కు పాల్పడితే కఠినమైన శిక్షలతో పాటు జైలుపాలు కావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఎంతో నమ్మకంతో తల్లిదండ్రులు కళాశాలకు పంపుతున్నారని వారి ఆశయా లను నెరవేర్చాల్సిన బాధ్యత ఉందన్నారు. లాకడ్‌హౌస్ మానటరింగ్ సిస్టమ్ (ఎల్‌హెచ్‌ఎంఎస్) అనే సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించుకోవాలని సూచించారు. ఊర్లకు వెళ్లినప్పుడు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. దొంగతనాలను అరికట్టి ఇంటిని భద్రంగా కాపాడుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీకాంత్‌గౌడ్, కరస్పాండెంట్ ప్రభాకర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఎస్ఐ రంగన్న పాల్గొన్నారు.

వివాహ వేడుకలకు హాజరు

కల్యాణం కమణీయం అని పెద్దల సూక్తి. ఆస్పరి మండలం శుక్రవారం జొహరాపురం గ్రామంలో జరిగిన రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి ఉచ్చీరప్ప యాదవ్ తమ్ముడు గురునాథమ్, గాయత్రిల వివాహ వేడుకలకు ఆదోని డి.ఎస్.పి. కొల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర అపెక్స్ కమిటీ సభ్యులు బి.కుమార్‌గౌడ్, ఆస్పరి జెడ్.పి.టి.సి. శ్రీమతి బొజ్జమ్మ, ఆలూరు మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ రామనాథ్‌యాదవ్, రామక్రిష్ణ, సర్పంచ్‌లు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు అందరు విచ్చేసి నూతనవధూవరులను ఆశీర్వదించారు.

'ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలి'

ఆదోని(అగ్రికల్చర్): ప్రభుత్వ పాఠశాలల్లో వెంటనే ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని ఎస్టీయూ పట్టణ అధ్యక్షుడు ప్రసాద్ అన్నారు. శుక్రవారం ఎస్టీయూ భవనంలో కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో 40 మంది ఉపాధ్యాయులు అవసరంకాగా 27మంది పని చేస్తున్నారన్నారు. దీనివల్ల విద్యాభివృద్ధి కుంటుపడే అవకాశం ఉందన్నారు. కనీసం సర్దుబాటు లేదా విద్యా వలంటీర్లను నియమించాలని కోరారు. సమావేశంలో నాయకులు నాగరాజు, రవి, ఉరుకుందప్ప, బసవరాజు పాల్గొన్నారు.

కంప్యూటర్ విద్య కలేనా?

బోధకులు లేక అందని విద్య - పాఠశాలల్లో నిరుపయోగంగా కంప్యూటర్లు

ఆదోని(అగ్రికల్చర్): పెరుగుతున్న సాంకేతికతకు అనుగుణంగా పాఠశాలల్లో ఆశించిన స్థాయిలో కంప్యూటర్ బోధన సాగడం లేదు. ప్రభుత్వం లక్షల రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసిన కంప్యూటర్లు మూలకు చేరాయి. ఉన్నత పాఠశాలలకు కంప్యూటర్లు అందించి ఒక్కో బడికి ఇద్దరు చొప్పున ఎడ్యుకామ్ సంస్థ ద్వారా బోధ కులను ప్రభుత్వం 2008లో నియమించింది. 2008 నుంచి 2013 అక్టోబర్ వరకు ఒప్పం దం కుదుర్చుకున్నారు. గడువు పూర్తికాగానే బోధకులను తొలగించారు. అప్పటి నుంచి కంప్యూటర్లు మూలన చేరాయి. ప్రైవేటు పాఠశాలల్లో ఈ టెక్నో, డిజిటల్ టెక్నో పేరిట కంప్యూటర్ తరగతులు బోధిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు ఉన్నా విద్యార్థులకు కంప్యూటర్ విద్య అందడం లేదు. ఆదోని నియోజకవర్గంలో 36 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఒక్కో పాఠశాలకు 11 కంప్యూటర్లు, ఇతర పరికరాలు సుమారు రూ.2లక్షలు వెచ్చించి అందించారు.



బూజుపట్టిన జనరేటర్, కంప్యూటర్లు

అన్నింటా డిజిటల్ మాటే..

ప్రస్తుతం అన్ని తరగతుల్లో డిజిటల్ మయమైన తరుణంలో కంప్యూటర్ విద్య కీలకంగా మారింది. పదో తరగతి పూర్తికాగానే ఇంటర్, డిగ్రీ కోర్సుల్లో కంప్యూటర్ విద్య తప్పనిసరి అవుతుంది. పాఠశాల స్థాయిలో నిర్లక్ష్యం వహిస్తే విద్యార్థులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది.



మున్సిపల్ హైస్కూల్‌లో మూలనపడ్డ కంప్యూటర్లు

పిల్లల భవిష్యత్తు మనచేతుల్లోనే..

ప్రభుత్వ పాఠశాలల్లో సరిపడ ఉపాధ్యాయులు లేకపోవడంతో చాలా గ్రామా ల్లో గ్రామస్థులు, సంఘాలు, సర్పంచ్‌లు సొంత నిధులతో విద్యావలంటీర్లను నియమించుకుంటున్నారు. ఇదే పద్ధతిలో కంప్యూటర్ బోధకులను కూడా ప్రభుత్వం, సంఘాలు సమన్వయంతో నియమించుకుంటే విద్యార్థుల జీవితాల్లో డిజిటల్ వెలుగులు నింపవచ్చు.

కంప్యూటర్ ఉపాధ్యాయులను నియమించాలి



ప్రభుత్వ పాఠశాలల్లో మూన్నాళ్ల ముచ్చటగానే కంప్యూటర్ బోధన సాగింది. అరకొర జీతంతోనే నిరుద్యోగులు కంప్యూటర్ బోధన సాగించారు. ఒప్పందం అయ్యాక రెన్యువల్ చేయకుండా నిరుద్యోగులను అంతా ఇంటికి పంపించడం పద్ధతికాదు. కాలానికి అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ తప్పనిసరి చేయాలి. వెంటనే బోధకులను నియమించాల్సిన అవసరం ఉంది.

- రవి, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి

కంప్యూటర్ విద్య కీలకం



మారుతున్న కాలానికి అనుగుణంగా కంప్యూటర్ విద్య ప్రస్తుతం కీలకంగా మారింది. ప్రభుత్వ పాఠశా లల్లోనూ కంప్యూటర్లు బాగానే ఉన్నాయి. అయితే బోధకులు లేరు. ప్రభుత్వం చొరవ చూపి కం ప్యూటర్లను వినియోగంలోకి తీసుకొని రావాలి. ఉన్నత చదువులకు కంప్యూటర్ విద్య ఎంతో అవసరం కూడా. దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం లేదా స్వచ్ఛంద సంస్థలైనా ముందుకు వచ్చి బోధకులను ఏర్పాటు చేయాలి.

- లోక్యానాయక్, ఉపాధ్యాయుడు, మెమోరియల్ పాఠశాల

'పత్తి సాగు వద్దు'



గణేకల్లు పొలాల్లో పంటలను పరిశీలిస్తున్న కేవీకే శాస్త్రవేత్త నర్సింహులు, వ్యవసాయాధికారులు

ఆదోని(అగ్రికల్చర్): గడువు ముగియ డంతో పత్తిపంట సాగు చేయవద్దని బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయ శాస్త్రవేత్త నర్సింహులు అన్నారు. శుక్రవారం ఏడీఏ చెంగల్‌రాయుడుతో కలిసి పాడేగల్లు, గణేకల్లు, ఎరిగేరి, కౌతాళం, కుంటనహాల్, బదినేహాల్, కడితోట, ఢానాపురం, ఆస్పరి, ఆలూరు మండలాల్లో బెట్టకు వచ్చిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా కేవీకే శాస్త్రవేత్త నర్సింహులు ఏడీఏ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ జిల్లాలో 46శాతం వర్షపాతం తక్కువగా ఉందన్నారు. ఖరీఫ్‌లో సాగైన పంటలు చాలా గ్రామాల్లో పూర్తిగా నష్టం వాటిల్లిందన్నారు. అత్యధికంగా పత్తి 1.50 లక్షల హెక్టార్లకు పైగా సాగుకాగా వేరుశనగ, కంది పంటలు కొద్దిమేర తగ్గాయని అన్నారు. దిగుబడులు కూడా వర్షాభావ పరిస్థితుల వల్ల 20 శాతానికి పైగా తగ్గే అవకాశం ఉందన్నారు. ఆలూరు, ఆస్పరి, కౌతాళం ప్రాంతాల్లో పంటలు ఎండిన తీవ్రత స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ప్రత్యామ్నా యంగా కొర్ర, సజ్జ, కంది, మొక్కజొన్న సాగు చేసుకోవచ్చన్నారు. అలాగే ఆముదం పంటను పరిశీలిస్తూ నామాల పురుగు తీవ్రత ఉన్నట్లు గుర్తించామన్నారు. స్వల్ప కాలం పంట కంది పీఆర్‌జీ 176ను సాగు చేసుకుంటే దిగుబడి వచ్చే అవకాశం ఉందన్నారు. రైతులు రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించాలని సూచించారు. సమావేశంలో ఏడీఏ చెంగల్‌రాయుడు, ఏవో పాపిరెడ్డి పాల్గొన్నారు.

'మొక్కలు నాటడం ఉద్యమంలా కొనసాగించాలి'



మొక్కలు నాటుతున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

ఆదోని టౌన్: మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిరంతరం ఒక ఉద్యమంలా కొనసాగించాలని లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ డా.గోపినాథ్ అన్నారు. శుక్రవారం స్థానిక తిరుమలనగర్ కాలనీలో లయన్స్‌క్లబ్ ఆధ్వ ర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు చురుకగా పాల్గొనాల్సిన అవసరం ఉందన్నారు. లయ న్స్‌క్లబ్ అధ్యక్షుడు మల్లికార్జునగౌడ్ మాట్లాడు తూ తాము నాటిన మొక్కలను స్థానికులు శ్రద్ధతో కాపాడుకోవాలని కోరారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ జోనల్ చైర్మన్ ప్రసాదరావు, డా.ఉషారావు, ధర్మారెడ్డి, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

'కూరగాయల మార్కెట్ వేలం రూ.15.6లక్షలు'

ఆస్పరి: మండలంలోని బిల్లేకల్‌లో దినసరి కూరగాయల మార్కెట్ వేలం రూ.15.6లక్షలకు కాంట్రాక్టర్ నాగరాజుకు దక్కింది. శుక్రవారం సర్పంచ్ సంజమ్మ అధ్యక్షతన నిర్వహించిన వేలంపాటలలో ఐదుగురు కాంట్రాక్టర్లు పాల్గొన్నారు. డీఎల్‌పీవో వీరభద్రప్ప, ఈవోఆర్డీ వీరరాజు సమక్షంలో నిర్వహించిన వేలంలో ఐదుగురు కాంట్రాక్టర్లు పాల్గొనగా చివరి వేలంపాట రూ.15.6లక్షలకు నాగరాజుకు దక్కింది. ఈ సందర్భంగా డీఎల్‌పీవో వీరభద్రప్ప మాట్లాడుతూ గత ఏడాదికన్నా పంచాయతీకి కొద్దిగ అదనపు ఆదాయం లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ వెంకటేష్, నాయకులు పెద్దయ్య, మహేష్, ఈరన్న, కృష్ణ పాల్గొన్నారు.

'మాలల అభివృద్ధికి పాటుపడాలి'



గూళ్యంలో మాట్లాడుతున్న మాలమహానాడు నాయకులు

హాలహర్వి: మండలంలోని మాలలు గ్రామ కమిటీల ద్వారా విద్య, ఆర్థికపరంగా అభివృద్ధి చెందాలని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు నాగముని అన్నారు. శుక్రవారం ఆయన గూళ్యంలో గ్రామ కమిటీ నిర్వహణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలలు అభివృద్ధి చెందాలంటే తమ పిల్లల్ని విద్యా రంగంలో ఉత్తీర్ణత సాధించేలా చూసుకోవాలన్నారు. అదేవిధంగా మాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో ఆదోని డివిజన్ అధ్యక్షుడు ఇస్వీ వీరేష్, కమ్మరచేడు వీరేష్, గూళ్యం గ్రామ కమిటీ నాయకులు గాదిలింగప్ప, ప్రధాన కార్యదర్శి గోవిందుతో పాటు పది మంది సభ్యులను ఎన్నుకున్నారు.

పూర్వవిద్యార్థి ఔదార్యం

పాఠశాలకు రూ.5లక్షలతో భోజన శాల నిర్మాణం



భోజనశాలను ప్రారంభించిన పూర్వ విద్యార్థులు

ఆలూరు: చిన్నప్పుడు చదివిన పాఠశాలను గుర్తించుకొని రూ.5లక్షలతో భోజనశాలను నిర్మించాడు. శుక్రవారం ఆలూరులోని బాలుర హైస్కూల్ -1లో నూతనంగా నిర్మించిన భోజనశాలను ఎంఈవో సునంద, హెచ్‌ఎం మహబూబ్‌సాబ్ ప్రారంభించారు. 1993 బ్యాచ్‌కు చెందిన మనేకుర్తి హనుమంతరెడ్డి బెంగళూరులో రియల్‌ఎస్టేట్ రంగంలో స్థిరపడ్డాడు. పాఠశాలలో విద్యార్థులు ఆరుబయటే భోజనాలు చేస్తున్న సంఘటనను చూసి చలించి పోయాడు. దీంతో మిత్రులతో కలిసి రెండు నెలల క్రితం పనులను ప్రారంభించి పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో సునంద మాట్లాడు తూ ప్రతి పూర్వ విద్యార్థి పాఠశాలలకు చేయూతనందిస్తే మౌలిక వసతులు సమకూరుతాయని అన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి హనుమంతరెడ్డిని శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మా నించారు. కార్యక్రమంలో పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, పీడీ పవన్‌కుమార్, ఆదోని భారత్ గ్యాస్ ప్రొప్రైటర్ మల్లికార్జునరెడ్డి, గోనేహాల్ వీరభద్రరెడ్డి, మిత్ర బృందం సూరి, నాగరాజు, రాఘవేంద్ర, ఈరన్న, అనిల్, చెన్నప్పగౌడ్, నాగరాజుగౌడ్, బలరామ్, అశోక్ పాల్గొన్నారు.

'రుబెల్లా వ్యాక్సిన్ ప్రతి చిన్నారికి వేయించాలి'

ఆదోని(అగ్రికల్చర్): రుబెల్లా వ్యాక్సిన్ ప్రతి పిల్లవాడికి వేయించాలని 22వ వార్డు కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్‌ఆర్ లేబర్ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాలలో ఆరోగ్య కార్యకర్తలతో వ్యాక్సిన్‌ను వేయించారు. ఈ సందర్భంగా రుబెల్లా వ్యాక్సిన్ ద్వారా రోగాలను అరికట్టవచ్చన్నారు. పిల్లలకు వచ్చే తట్టును తరిమివేయవచ్చని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త కనకవల్లి, ఆరోగ్య కార్యకర్త యోగేష్, పిల్లల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

'విద్యార్థులకు వ్యాసరచన పోటీలు'

హొళగుంద(ఆలూరు రూరల్): హొళగుంద ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మరో మూడు పాఠశాలల్లో దాదాపు 450 మంది విద్యార్థులకు ఎంపీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు ఎంతో అవసరమని ఎంపీ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ సుంకన్న, ఆర్గనైజర్ సేవానాయక్ అన్నారు. పోటీల్లో ప్రతిభకనబరచిన విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బహుమతులను ప్రదానం చేస్తామన్నారు.

'నాన్‌ట్రాన్స్‌పోర్టు డ్రైవర్లకు 16న లైసెన్స్ మేళా'

ఆదోని: డివిజన్‌లో నాన్‌ట్రాన్స్‌పోర్టు లైసెన్స్ కలిగి ఏడాది పాటు అనుభవం ఉన్న డ్రైవర్లకు 16వ తేదీన ట్రాన్స్‌పోర్టు డ్రైవింగ్ లైసెన్స్ మేళా నిర్వహిస్తున్నట్లు ఆర్టీవోలు శ్రీనివాస్, కుసుమ పేర్కొన్నారు. శుక్రవారం ఆర్టీవో కార్యాలయంలో నాన్‌ట్రాన్స్‌పోర్టు డీఎల్ కలిగిన డ్రైవర్లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైవర్లనుద్దేశించి ఆర్టీవో మాట్లాడుతూ నాన్ ట్రాన్స్‌పోర్టు లైసెన్స్ కలిగిన వారు ట్రాన్స్‌పోర్టు లైసెన్స్ కోసం 16వ తేదీన ఆదోని ఆర్టీవో కార్యాలయంలో ఉదయం 9 గంటలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. కనీసం చదువు ఎంతో కొంత ఉండాలని, చదువుకున్న వారు టీసీ జిరాక్స్ తెచ్చుకోవాలని కోరారు.

'దివ్యాంగులకు ఇళ్లు మంజూరు చేయాలి'

శ్రీశైలంప్రాజెక్టు: శ్రీశైలం మండల పరిధిలోని దివ్యాంగులకు పక్కా ఇళ్లు మంజూరు చేసి, పట్టాలు ఇవ్వాలని దివ్యాంగుల సంఘం గౌరవాధ్యక్షుడు ఎం.చిన్నమారెన్న, అధ్యక్షులు ఎస్‌కె.సలీంలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సున్నిపెంటలోని సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన దివ్యాంగుల సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలోని ప్రతి ఒక్క దివ్యాంగుడికి 35కేజీల బియ్యం కార్డు, గృహం మంజూరుతో పాటు, వ్యక్తిగత మరుగుదోడ్లు నిర్మించుకునేందుకు అదనంగా నిధులు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో కె.రాజేష్, ప్రసాద్, అదిత్య, సరస్వతి, మరియమ్మ, చిన్న, పవన్ తదితరులు పాల్గొన్నారు.

'ట్రాన్స్‌పోర్టు లైసెన్స్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి'

ఆత్మకూరు: నంద్యాల రవాణాశాఖ కార్యాలయంలో 16న నిర్వహించే ట్రాన్స్‌పోర్టు లైసెన్స్ మేళా కార్యక్రమాన్ని ఆటో డ్రైవర్లు సద్వినియోగించుకోవాలని ఆత్మకూరు అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ బసిరెడ్డి నంద్యాల ఆర్టీవో కార్యాలయం నందు ఈ నెల 16వ తేదిన కొత్తగా ట్రాన్స్‌పోర్టు లైసెన్స్‌లు జారీ చేయనున్నట్లు వివరించారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఇలాగే ట్రాన్స్‌పోర్టు లైసెన్స్‌లు జారీ చేశామని అయితే కొందరు వీటిని పొందలేదని చెప్పారు. తిరిగి మరోమారు నిర్వహిస్తున్న మేళాలో ఆటోడ్రైవర్లు హాజరై లైసెన్స్‌లు పొందాలని సూచించారు. ట్రాన్స్‌పోర్టు లైసెన్స్ పొందాలనుకునేవారు ఏడాది పాటు పొందిన ఒరిజినల్ డ్రైవింగ్ లైసెన్స్, టీసీ, ఆధార్‌కార్డు, 8వ తరగతి ధ్రువీకరణ పత్రంతో పాటు రూ.260 రుసుము చెల్లించాలని అన్నారు. ఈ నెల 16వ తేదిన నంద్యాల ఆర్డీవో కార్యాలయంలో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు జరిగే అవకాశాన్ని ఆటో డ్రైవర్లు సద్వినియోగించుకోవాలని సూచించారు.

'గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు ఇవ్వాలి'

వెలుగోడు: గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు రామాంజనేయుడు అన్నారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక సీఐటీయూ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీవో నెం 151 ప్రకారం గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాన్ని అమలు చేయాలని కోరారు. గ్రామ పంచాయతీ సిబ్బందితో వెట్టి చాకిరీ చేయించుకుంటూ.. కార్మికులు కడుపులు కొడుతున్నారని ఆరోపించారు. సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని వివరించారు. ఈ సమావేశంలో నాయకులు చంద్రశేఖర్, సరోజమ్మ, పుల్లన్న, రమణ, చెన్నయ్య ఉన్నారు.

కొలనుభారతిలో పూజలు

కొత్తపల్లి: కొలనుభారతి పుణ్యక్షేత్రంలో మూడో శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాస శుక్రవారాన్ని పురస్కరించుకుని అమ్మవారికి ప్రత్యేక పుష్పాలంకరణ, మహన్యాసపూర్వక రుద్రాభిషేకాలు, మంత్రపుష్పం, మహానైవేద్యం, కుంకుమార్చన, పుష్పార్చన తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని అనంతపురం, కడప జిల్లాల నుంచి భక్తులు అమ్మవారికి పూజలు నిర్వహించారు. అంతేకాకుండా తమ చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించ్చారు. భక్తులకు ఆర్యవైశ్య సత్రంలో అన్నదానం ఏర్పాటు చేశారు.

'బాధిత రైతులను ఆదుకోవాలి'

ఆత్మకూరురూరల్: మండలంలోని కరివేన గ్రామంలో అడవి పందుల ధాటికి పంటలు నష్టపోయిన బాధిత రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం నాయకులు రాజశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం పంటనష్టం జరిగిన పంటపొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరుగాలం కష్టించి పండించుకున్న పంటలను అడవిపందులు నాశనం చేస్తున్నాయని అన్నారు. బాధిత రైతుల్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులువెంకటేశ్వర్లు, ప్రసాద్, శంకర్ తదితరులు ఉన్నారు.



పంటనష్టాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి: జడ్జి



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి చిన్నబాబు

ఆత్మకూరు: చట్టాలపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని ఆత్మకూరు సీనియర్ సివిల్ జడ్జి చిన్నబాబు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ఇందిరానగర్‌లో నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సుల్లో జడ్జి పాల్గొని మాట్లాడారు. దేశంలో వేల చట్టాలు అమల్లో ఉన్నాయన్నారు. చట్టాలపై ప్రజలు అవగాహన పెంచుకొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చట్టాలతో చెలగాటం అడరాదని ఇలా చేసిన వారు ఎప్పటికి చట్టం నుంచి తప్పించుకోరన్న విషయాన్ని గుర్తించుకోవాలని చెప్పారు. కాగా సత్వరమే న్యాయం అందించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న లోక్‌అదాలత్ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ లోకేష్‌కుమార్, కౌన్సిలర్ రాజగోపాల్, న్యాయవాదులు హనుమంతరెడ్డి, శ్రీధర్‌అడిగ తదితరులు ఉన్నారు.

జగన్ తీరు విచారకరం

● రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ మోమిన్ అహ్మద్‌హుసేన్

ఆత్మకూరు: నంద్యాల ఉప ఎన్నిక నేపధ్యంలో ప్రచారానికి విచ్చేసిన వైసీపీ అధినేత జగన్ ప్రవర్తిస్తున్న తీరు విచారకరంగా వుందని రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ మోమిన్ అహ్మద్‌హుసేన్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉప ఎన్నిక ప్రచారంలో జగన్ ప్రవర్తిస్తున్న వ్యవహారశైలి అప్రజాస్వామికంగా ఉందని అన్నారు. తండ్రి వయస్సు ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబును నోటికొచ్చినట్లు



మాట్లాడుతున్న రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ మోమిన్ అహ్మద్‌హుసేన్

దూషించడం జగన్ దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. నంద్యాల ప్రాంతం ఎంతో పవిత్రమైనదని, మత సామరస్యానికి నాందిగా నిలిచే నంద్యాలలో జగన్ చిచ్చు రేపుతున్నారని మండిపడ్డారు. జగన్ ఎన్ని పన్నాగాలు పన్నిన ఓటర్లు టీడీపీకే పట్టం కట్టడం ఖాయమని స్పష్టం చేశారు. ప్రత్యేకించి మైనార్టీ ఓట్లను కాజేయాలని ప్రయత్నిస్తున్న వైసీపీకి ముస్లిం మైనార్టీలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.



శ్రీశైలంలో నేటి పూజలు

●స్వామివారి ఆలయం: శనివారం ఉదయం 3.00గంటలకు మంగళవాయిద్యాలు, 3.15గంటలకు సుప్రభాతసేవ, 3.30గంటలకు గోపూజ, కాలపూజ, 3గంటలకు మహా మంగళహారతి, 3.30గంటల నుంచి స్వామి వారి దర్శనాలు ఉంటాయి.

●అమ్మవారి ఆలయం: ఉదయం 4.40గంటలకు మహామంగళహారతి 5గంటల నుంచి అమ్మవారి దర్శనాలు జరుగుతాయి. రాత్రి 7గంటలకు ఉభయదేవాలయ ప్రాంగణంలో స్వామివారి పల్లకీసేవ జరగుతుంది.

శ్రీశైలసమాచారం...

●రద్దీ: శ్రీశైలక్షేత్రంలో గురువారం రద్దీ మరింత పెరిగింది. సుమారు 25వేల మందికిపైగా భక్తులు స్వామిఅమ్మవార్లను దర్శించుకున్నట్లు అంచనా.

●క్యూలైన్లు: ఉచిత, శీఘ్ర దర్శన క్యూలైన్లలో భక్తులు ఓమోస్తరు సంఖ్యలో వేచిఉన్నారు. దర్శనానికి సమయం 2గంటలపాటు పట్టింది.

●వసతి: దేవస్థాన వసతి సముదాయాల్లో 40శాతం గదులు ఖాళీగా ఉన్నాయి..

-శ్రీశైలం-

కురుకుందలో లోకాయుక్త అధ్యయన కమిటీ

ఆత్మకూరురూరల్: మండలంలోని కురుకుంద గ్రామంలో లోకాయుక్త ఆధ్యయన కమిటీ శుక్రవారం పర్యటించింది. ఇటీవల చిన్ననీటి పారుదలశాఖ ఆధ్వర్యంలో వరద రాజ స్వామి ప్రాజెక్ట్ కాల్వల తవ్వకాల్లో భాగంగా కురుకుంద గ్రామ రైతుల నుంచి 2.34ఎకరాలను బ్రాంచ్ కోసం కోసం సేకరించారు. ఈ నేపథ్యంలో కురుకుంద గ్రామరైతులు లోకాయుక్తను ఆశ్రయించగా కలెక్టర్ అధ్యాయన కమిటీని నియమించి విచారణ చేపట్టాని ఆదేశించారు. శుక్రవారం వారు కురుకుంద గ్రామంలో పర్యటించి బాధిత రైతులను అడిగి అభిప్రాయ సేకరణ చేశారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ.. నూతన భూసేకరణ చట్టం - 2013 ప్రకారం రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం అందిస్తోందని, భూనిర్వాసితుల వివరాలను సర్వే ద్వారా నమోదు చేసుకుని కలెక్టర్‌కు నివేదిక అందజేయనున్నట్లు వివరించారు. వీరి వెంట తహసీల్దార్ రాజశేఖరబాబు, ఆర్‌ఐ సురేంద్రరావు తదితరులు ఉన్నారు.



రైతులతో మాట్లాడుతున్న లోకాయుక్త బృందం



వరలక్ష్మివ్రత పూజలు నిర్వహిస్తున్న అర్చకులు, పండితులు



పాల్గొన్న మహిళలు

వరలక్ష్మి వ్రతంలో ఆదివాసీ మహిళలు

శ్రీశైలక్షేత్రం భ్రమరాంబదేవి సన్నిధిలో శుక్రవారం దేవస్థానం ప్రత్యేకంగా వరలక్ష్మి వ్రతం నిర్వహించింది. సుమారు 850 మంది మహిళలు పాల్గొన్నారు. ఇందులో చెంచులే 450 మంది ఉన్నారు. ఆలయాధికారులు మహిళలకు అన్ని ఏర్పాట్లు చేశారు.

- శ్రీశైలం

వాహనాల తనిఖీ

ఆత్మకూరు: నంద్యాల ఉప ఎన్నికలను పురస్కరించుకుని ఆత్మకూరు పట్టణంలోని నంద్యాల టర్నింగ్ వద్ద ఏర్పాటు చేసిన తనిఖీ కేంద్రం వద్ద ముమ్మరంగా వాహనాలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం కర్నూలు - గుంటూరు ప్రధాన రహదారిపై వెళ్లే పలు ప్రైవేట్ వాహనాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలిస్తున్నారు. నంద్యాల ఉప ఎన్నికల నేపథ్యంలో డబ్బు రవాణా జరుగుతుందా..? అనే కోణంలో పోలీసులు సోదాలు చేస్తున్నారు. మైనర్ ఇరిగేషన్ ఏఈ రఘురాముడు ఆధ్వర్యంలో రోజు తనిఖీలు కొనసాగుతున్నాయి.

సమస్యల బస్టాండ్

- ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు
- పట్టించుకోని ఆర్టీసీ అధికారులు



విచ్చలవిడిగా ఏర్పాటు చేసిన దుకాణాలు

ఆత్మకూరు: ఆత్మకూరు ఆర్టీసీ బస్టాండ్‌లో సమస్యలు తిష్ఠ వేశాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆర్టీసీ యాజమాన్యం తమకు ఆదాయాన్ని పెంచుకునేందుకుగానూ బస్టాండ్ ప్రాంగణంలో విచ్చలవిడిగా దుకాణాల ఏర్పాటుకు అనుమతులు ఇవ్వడంతో బస్టాండ్ ఇరుగ్గా మారి ప్రయాణికులకు అసౌకర్యానికి గురిచేస్తోంది. దీంతో అనేక సర్వీసులకు ఫ్లాట్‌ఫామ్స్ లేవు. ప్రయాణికులకు అందుబాటులో మరుగుదొడ్లు, మూత్రశాలలు లేవు. దీంతో బస్సులు బస్టాండ్‌లోకి ప్రవేశించే ప్రదేశంలో దుర్గంధం వెదజల్లుతోంది. అనేకమార్లు ఈ సమస్యను పరిష్కరించాలని ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితంలేదు. బస్టాండ్ ప్రాంగణంలో బస్సుల కోసం ఎదురుచూసే వారి కోసం కుర్చీలు, ఫ్యాన్లను అధికారులు అరకొరగా ఏర్పాటు చేశారు. ప్రయాణికుల కోసం తాగునీటి సదుపాయాన్ని కూడా కల్పించలేదు. బస్టాండ్‌లో ఉన్న తాగునీటి పథకాలు మరుగునపడిపోయాయి. బస్టాండ్ పరిధిలోని దుకాణాల్లో తినుబండారాలను ఎమ్మార్పీ కంటే అధికంగా విక్రయిస్తున్నప్పటికీ పట్టించుకునే వారు కరువయ్యారు. బస్టాండ్ నుంచి బస్సులు బయటకు వెళ్లే ప్రదేశంలో డ్రైనేజీ మరమ్మతుల కోసం మున్సిపాలిటీ అధికారులు పూడిక తొలగించారు. ఆ పని పూర్తయిన వెంటనే ఆర్టీసీ అధికారులు తమకు అనుకూలంగా ఉండేవిధంగా డ్రైనేజీపై కల్వర్టును నిర్మించుకోవాల్సి వుంది. అయితే డ్రైనేజీ పనులు చేపట్టి 15రోజులు కావస్తున్నా.. ఆర్టీసీ అధికారులు సమస్యను పట్టించుకోవడం లేదు. చిన్నపాటి వర్షానికి బస్టాండ్ ప్రాంగణంలో వర్షపునీరు నిలుస్తోంది. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి బస్టాండ్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రయాణికులు కోరుతున్నారు.



బస్టాండ్ ప్రాంగణంలో నెలకొన్న అపరిశుభ్రత

ప్రయాణికులకు అసౌకర్యం



ఆత్మకూరు ఆర్టీసీ బస్టాండ్‌లో నెలకొన్న సమస్యలతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. బస్టాండ్‌లో ఆయా సర్వీసులకు సరైన ప్లాట్‌ఫామ్స్ లేవు. ప్రాంగణంలో దుర్గంధం వెదజల్లడం, దుకాణాల ఏర్పాటు వల్ల బస్టాండ్ ఇరుగ్గా మారింది.

- గోగుల తిమ్మయ్య, ఆత్మకూరు వాసి



పని చేయని తాగునీటి కొళాయిలు



ప్లాట్‌ఫామ్స్ లేకపోవడంతో ప్రయాణికుల ఇలా..



చెత్త సేకరణపై శిక్షణ ఇస్తున్న రిసోర్స్ పర్సన్లు

పరిశుభ్ర గ్రామంగా తీర్చిదిద్దడమే స్వచ్ఛభారత్ లక్ష్యం

పాములపాడు: పాములపాడును పరిశుభ్రమైన గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడమే స్వచ్ఛభారత్ లక్ష్యంగా పనిచేస్తున్నట్లు జీరో వెస్ట్ మేనేజ్‌మెంట్ ప్రాజెక్ట్ రిసోర్స్ పర్సన్లు శ్రీధర్‌మూర్తి, చిన్నలచ్చప్ప పేర్కొన్నారు. శుక్రవారం చెత్త నుంచి సంపద తయారు చేయు కేంద్రం వద్ద తడిచెత్త, పొడిచెత్త వేరుచేయడంపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాములపాడులో కమ్యూనిటీ మొబలైజర్లను నలుగురిని నియమించామని 45రోజుల పాటు వారికి గౌరవ వేతనం అందిస్తామని తెలిపారు. ఇంటింటికి వెళ్లి చెత్తపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే మరో నలుగురు హరిత రాయబారులు ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించాలని చెప్పారు. అప్పటికే గ్రామంలో 50శాతం చెత్తబుట్టల పంపిణీ కార్యక్రమం జరుగుతోందని వివరించారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ మునిస్వామి, పాములపాడు, ఆత్మకూరు, జూపాడుబంగ్లా మండలాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు సులభంగా బోధించండి

- నంద్యాల డిప్యూటీ డీఈవో అరవిందమ్మ

పాములపాడు: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల బోధన సులభతరంగా ఉండాలని నంద్యాల డిప్యూటీ డీఈవో అరవిందమ్మ పేర్కొన్నారు. శుక్రవారం పాములపాడులోని ఆదర్శ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలను ఆమె సందర్శించి మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు. ముందుగా ఆదర్శ పాఠశాలలో విద్యార్థుల తరగతి గదులకు వెళ్లి పలు ప్రశ్నలు వేసి విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షించారు. ఆదర్శ పాఠశాలలో చదవే బాలికలకు త్వరలోనే వసతిగృహాన్ని ప్రారంభిస్తామని వివరించారు. బాలికలకు వసతిగృహంలో అన్ని సదుపాయాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. నంద్యాల డివిజన్ పరిధిలో 78 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, 10 ఆదర్శ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ అనంతరం ఆదర్శ పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులను రెన్యువల్ చేయనున్నట్లు వెల్లడించారు. 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జెండావిష్కరణ చేయాలని ఆదేశించారు. విద్యార్థుల బయోమెట్రిక్ విధానం సక్రమంగా జరగడం లేదని తెలిపారు. ఈమె వెంట ఎంఈవో బాలాజీనాయక్, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఈరన్నరావు ఉన్నారు.



సాంస్కృతిక కార్యక్రమాలను పరిశీలిస్తున్న డిప్యూటీ డీఈవో

'విద్యార్థులు ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలి'

వెలుగోడు: ఉపాధి అవకాశాలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని ఎస్ఎన్ఎస్ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాంభూపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణ శివార్లలోని ఎస్ఎన్ఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో స్టేట్‌లెవల్‌ఒన్‌డే సెమినర్ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఐటీ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా నూతన ఒరవడిని అలవర్చుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి సాంకేతిక నైపుణ్యాన్ని పెంచుకోవాలన్నారు. అనంతరం అధ్యాపకులు రాజేంద్రకుమార్, వైస్‌ప్రిన్సిపాల్ రాజేశ్వరరెడ్డి న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ రత్నస్వామి, కార్యనిర్వాహకులు మోహన్‌రాజు తదితరులు ఉన్నారు.



సెమినార్‌లో మాట్లాడుతున్న విద్యార్థులు

ఆంధ్రజ్యోతి
బనగానపల్లె టౌన్
4
కర్నూలు ● శనివారం 12 ఆగస్టు 2017
బనగానపల్లె । కోవెలకుంట్ల । కొలిమిగుండ్ల । అవుకు । సంజామల । బేతంచెర్ల

'వాల్మీకుల చైతన్య సదస్సును విజయవంతం చేయండి'

బేతంచెర్ల: తమను ఎస్టీలుగా గుర్తించాలన్న ప్రధాన డిమాండ్‌తో 13వ తేదీ నంద్యాలలోని శోభా మీటింగ్ హాల్‌లో నిర్వహించే వాల్మీకుల చైతన్య సదస్సును విజయవంతం చేయాలని బేతంచెర్ల మండల వీఆర్‌పీఎస్ అధ్యక్షుడు బుగ్గానిపల్లె రాముడు, నంద్యాల పార్లమెంట్ అసోసియేషన్ మురళీకృష్ణ వాల్మీకి విద్యార్థులు, యువకులను కోరారు. స్థానిక వీఆర్‌పీఎస్ కార్యాలయంలో శుక్రవారం వారు మాట్లాడుతూ ఎస్టీ రిజర్వేషన్ సాధించేవరకు పోరాడతామన్నారు. కార్యక్రమంలో ఆకుల రమణ, మల్లిఖార్జున, నారాయణ, చిన్నగోరంట్ల, గోపాల్, రాజు పాల్గొన్నారు.

మద్దిలేటి స్వామి హుండీ ఆదాయం రూ.57.72 లక్షలు



హుండీని లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది

బేతంచెర్ల: ఆర్ఎస్ రంగాపురం మద్దిలేటి లక్ష్మీ నరసింహ స్వామి హుండీ ద్వారా రూ.57.72 లక్షల ఆదాయం వచ్చిందని ఆలయ ఈవో ప్రసన్నలక్ష్మి తెలిపారు. జిల్లా దేవాదాయ శాఖ డివిజన్ తనిఖీ అధికారి రఘురాం సమక్షంలో శుక్రవారం నిర్వహించిన హుండీ లెక్కింపులో నగదు రూ.57,72,651, బంగారం 91.600 మిల్లీ గ్రాములు, వెండి 9.700 గ్రాములను భక్తులు సమర్పించారని తెలిపారు. కార్యక్రమంలో ధర్మకర్తల మండలి చైర్మన్ ఎల్ల నాగయ్య, ధర్మకర్తలు మునీశ్వర రెడ్డి, రాధాకృష్ణ, సూర్యచంద్రారెడ్డి, శ్రీనివాస యాదవ్, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు, అధ్యాపకులకు
అగ్ని ప్రమాదాలపై అవగాహన



అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక అధికారి నబీసాహెబ్

బనగానపల్లె: పట్టణంలోని ఎస్వీ డిగ్రీ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులకు అగ్ని మాపక శాఖ సిబ్బంది గ్యాస్ ప్రమాదాలు జరగకుండా, జరిగినపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శుక్రవారం అవగాహన కల్పించా రు. గ్యాస్ లీకయి మంటలు వ్యాపించినపుడు వాటిని ఎలా ఆర్పాలో చూయించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ మునిస్వామి రెడ్డి, అధ్యాపకులు రఘునాథ్ రెడ్డి, అగ్నిమాపక శాఖ అధికారి నబీసాహెబ్, సిబ్బంది నరసింహులు, ఆలిఖాన్, కరిముల్లా, వెంకటేశ్వర్లు, సుబ్బారావు పాల్గొన్నారు.

14న కృష్ణాష్టమి వేడుకలు



కరపత్రాలు విడుదల చేస్తున్న ఇందూ జ్ఞాన వేదిక సభ్యులు

కొలిమిగుండ్ల: కృష్ణాష్టమి సందర్భంగా స్థానిక లలితా సుందరేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో 14వ తేదీ వేడుకలు నిర్వహిస్తున్నామని ఇందూ జ్ఞాన వేదిక సభ్యులు తెలిపారు. 15వ తేదీ గ్రామోత్సవం నిర్వహిస్తామన్నారు. ఈ వేడుకల్లో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొనాలని కోరారు. అనంతరం కృష్ణాష్టమి వేడుకల కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో ఇందూ జ్ఞాన వేదిక సభ్యులు మహ్మద్‌నాయుడు, రామకృష్ణారెడ్డి, అశోక్, నవీన్ పాల్గొన్నారు.

శ్రీకృష్ణ మందిరంలో భాగవత సప్తాహం

బనగానపల్లె: శ్రీకృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకొని రవ్వలకొండలోని హట్టిమునిస్వామి ఆలయంలోని భాగవత సప్తాహ కార్యక్రమం శుక్రవారం నిర్వహించినట్లు ఆధ్యాత్మికవేత్త, గురూజీ రామశేషయ్య తెలిపారు. ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 15న పూర్ణాహుతి నిర్వహించనున్నారు.

గ్యాస్ కనెక్షన్లు మంజూరు ఎన్నడో ?

● కట్టెల పొయ్యితో ఇబ్బంది పడుతున్న మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు



కట్టెల పొయ్యిపై వంట చేస్తున్న మహిళలు



గోర్లగుట్టలో పొగతో ఇబ్బంది పడుతున్న మహిళలు

బేతంచెర్ల:

ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులకు గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేస్తామని గతంలో ప్రభుత్వం ప్రకటించింది. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జిల్లా ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపినా నేటికీ కనెక్షన్ మంజూరు కాలేదు. దీంతో మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు కట్టెల పొయ్యిపైనే భోజనం తయా రు చేస్తున్నారు.

మండలంలో 31 ప్రాథమిక, 12 ప్రాథమికోన్నత, 9 ఉన్నత పాఠశాలలు, ఒక ఆదర్శ, కస్తూర్బా పాఠశాలలు ఉన్నాయి. వీటిల్లో 1 నుంచి 10వ తరగతి వరకు 7,445 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని పొదుపు మహిళలు కట్టెల పొయ్యిపై వండుతున్నారు. వర్షాకాలం, చలికాలంలో కట్టెలు తడిసిపోవడంతో సక్రమంగా మండక భోజనం తయారు చేయడం ఆలస్యమవుతుంది. కొన్ని సందర్భాల్లో ఉడికి, ఉడకని భోజనం విద్యార్థులకు వడ్డించాల్సి వస్తోంది. కట్టెల వల్ల వచ్చే పొగతో పడుతున్న ఇబ్బందులను పొదుపు మహిళలు ప్రధానోపాధ్యాయుల దృష్టికి తీసుకెళ్లడంతో వారు గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేయాలని ప్రభుత్వానికి ఏడాదిన్నర క్రితం ప్రతిపాదనలు పంపారు. అయితే ఇప్పటి వరకు ఒక్క పాఠశాలకు కూడా మంజూరు కాలేదు. ప్రభుత్వం స్పందించి ఇకనైనా గ్యాస్ కనెక్షన్ మంజూరు చేయాలని పొదుపు మహిళలు కోరుతున్నారు.

కట్టెలు మండడం లేదు



బేతంచెర్ల ప్రాథమికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని కట్టెల పొయ్యిపై చేస్తున్నాం. వర్షాకాలం కట్టెలు తడిసిపోవడంతో మండడం లేదు. వంట చేసేటప్పుడు పొగకు కళ్లు మండుతున్నాయి.

- రుక్మిణమ్మ, బేతంచెర్ల

పొగతో అల్లాడిపోతున్నాం



మధ్యాహ్న భోజనాన్ని కట్టెల పొయ్యిపై తయారు చేస్తున్నాం. కట్టెలు మండే సమయంలో వచ్చే పొగ, వేడి భరించలేకపోతు న్నాం. గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేస్తామని చెప్పి ఇంత వరకు చేయలేదు.

- రాములమ్మ, గోర్లగుట్ట

చౌడేశ్వరి పల్లకి సేవ



ప్రత్యేక అలంకారంలో
చౌడేశ్వరీ మాత ఉత్సవ విగ్రహం

బనగానపల్లె రూరల్: నందవరం చౌడేశ్వరీ దేవి ఆలయంలో అమ్మవారికి శుక్రవారం పల్లకిసేవ ఘనంగా నిర్వహించారు. శుక్రవారం అమ్మవారికి ఇష్టమైన రోజు కావడంతో ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. భక్తులు అమ్మవారిని దర్శించుకొని శ్రీచక్రం వద్ద కుంకుమార్చన చేశారు. సాయంత్రం ఆలయ చైర్మన్ పీవీ కుమార్ రెడ్డి, ఈవో రామానుజన్ ఆధ్వర్యంలో అమ్మవారికి పల్లకిసేవ నిర్వహించారు.

ఘనంగా ఫ్రెషర్స్‌డే వేడుకలు



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ నాగరాజు

కొలిమిగుండ్ల: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగరాజు మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులంతా స్నేహభావంతో మెలగాలన్నారు. పాఠ్యాంశాలను శ్రద్ధగా విని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలన్నారు. పెద్దల పట్ల వినయ, విధేయతలు కలిగి ఉండాలన్నారు. సాధ్యమైనంత వరకు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలన్నారు. ఫ్రెషర్స్ డే సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అధ్యాపకులు ధనుంజయ రెడ్డి, లైబ్రేరియన్ కొండారెడ్డి పాల్గొన్నారు.

'ఊరూరా పశుగ్రాస క్షేత్రాలు'

కొలిమిగుండ్ల: గ్రాసం కొరత నివారణకు ఊరూరా పశుగ్రాస క్షేత్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు పశువైద్యాధికారి డాక్టర్ రాఘవేంద్ర శుక్రవారం తెలిపారు. రైతులు గ్రాసం క్షేత్రాలను ఏర్పాటు చేస్తే కౌలు గుత్తగా సంవత్సరానికి ప్రభుత్వం రూ.30వేలు చెల్లిస్తుందన్నారు. పశుగ్రాసాన్ని పెంచుకున్నందుకు 2 సంవత్సరాలకు రూ.77వేలు అదనంగా ఇస్తుందన్నారు. పెంచిన పచ్చగడ్డిని ఆ గ్రామంలో పశు యజమానులకు కేజీ రూ.1 చొప్పున అమ్ముకోవచ్చని చెప్పారు. మండలంలో మొత్తం 40 ఎకరాలకు గ్రాసం క్షేత్రాలు మంజూరు కాగా ఇప్పటి వరకు 10 ఎకరాల్లో క్షేత్రాలను ప్రారంభించామన్నారు. ఉమ్మాయిపల్లె, అబ్దుల్లాపురం, తుమ్మలపెంట, నందిపాడు, కల్వటాల గ్రామాల్లో క్షేత్రాలే ఏర్పాటు చేశామన్నారు. మరో 10 క్షేత్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపామన్నారు. పశుగ్రాస క్షేత్రాలను సాగు చేయాలనుకునే రైతులు పశువైద్యాధికారిని సంప్రదించాలని డాక్టర్ రాఘవేంద్ర కోరారు.

'బెలుం గుహల్లో గైడ్ల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం'

కొలిమిగుండ్ల: బెలుం గుహల్లో గైడ్లుగా పనిచేయడానికి అర్హులు దరఖాస్తు చేసుకోవాలని బెలుం గుహల మేనేజర్ ఏఎంవీ కుమార్ కోరారు. 25 సంవత్సరాల లోపు వయసు ఉన్న 10 మంది నిరుద్యోగులు 13వ తేదీ లోపు బయోడే టాను బెలుం గుహల మేనేజర్ కార్యాలయంలో అందచేయా లన్నారు. డిగ్రీ పూర్తి చేసిన వారు అర్హులని పేర్కొన్నారు. ఎంపికయిన అభ్యర్థులకు యాగంటి, రవ్వలకొండ, బెలుం గుహల్లో గైడ్లుగా పనిచేయడానికి ఏపీ టూరిజం శిక్షణ ఇస్తుందన్నారు. బనగానపల్లె నియోజకవర్గ పరిధిలోని నిరు ద్యోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

చిన్నారులకు ఎంఆర్ టీకాలు



చిన్నారికి టీకా వేస్తున్న వైద్య సిబ్బంది

బేతంచెర్ల: పట్టణంలోని వివిధ గ్రామా ల్లోని 11 అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 623 మంది పిల్లలకు శుక్రవారం మీజిల్స్, రుబెల్లా టీకాలు వేశారు. ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ శ్రీలక్ష్మీ ఆధ్వర్యంలో బుగ్గానిపల్లె, బలపాలపల్లె, సి మెంట్‌నగర్, పట్టణంలోని సంజీవనగర్, హనుమాన్‌నగర్, కోటపేట ప్రాంతాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో టీకాలు వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీలక్ష్మీ మాట్లాడుతూ 9 నెలల నుంచి పిల్లల నుంచి 15 సంవత్సరాల పిల్లలకు తప్పకుండా టీకాలు వే యించాల న్నారు. కార్యక్రమంలో హెల్త్‌కేటర్ హసాన్ బేగ్ పాల్గొన్నారు.

కొలిమిగుండ్ల మండలంలో..

కొలిమిగుండ్ల: మండలంలోని కోరు మానుపల్లె, ఉమ్మాయిపల్లె, తోళ్లమడుగు, అబ్దుల్లాపురం గ్రామాల్లోని ప్రాథమిక పాఠ శాలల్లోని 570 మంది పిల్లలకు శుక్రవారం టీకాలు వేసినట్లు డాక్టర్ ముక్తార్ పాషా తెలిపారు. ఆయా గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలు, అబ్దుల్లాపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల్లోని 9 నెలల పిల్లల నుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలందరికి టీకాలు వేశారు. కార్యక్ర మంలో హెల్త్ సూపర్‌వైజర్ చిన్న కంబయ్య, పీహెచ్ఎన్ సరోజమ్మ, ఆరోగ్య కార్యకర్తలు కొండయ్య, రామలక్ష్మి, మాధవి, దానమ్మ, ధనలక్ష్మి, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అవుకు మండలంలో..

అవుకు: పిల్లలు తట్టు, రుబెల్లా వ్యాధుల బారిన పడకుండా ఎంఆర్ వ్యాక్సిన్ వేయిం చాలని డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ హేమా నళిని కోరారు. శుక్రవారం మండలంలోని మెట్టుపల్లె, రామవరం, కోనాపురం, లింగం బోడు, గుండ్లశింగవరం, గడ్డమాకుపల్లె, గోకులదిన్నె, వేములపాడు గ్రామాల్లోని పిల్ల లకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో 13,300 మంది పిల్లలు ఉండగా ఇప్పటి వరకు 7409 మందికి టీకాలు వేశామన్నారు. కార్యక్ర మంలో హెల్త్ సూపర్‌వైజర్ కమాల్‌సా హెబ్, సుశీలమ్మ పాల్గొన్నారు.



అవుకు మండలం మెట్టుపల్లెలో విద్యార్థినికి టీకా వేస్తున్న వైద్య సిబ్బంది

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

అవుకు: మండలంలోని మంగంపేట గ్రామానికి చెందిన దేవిబాయి (28) అనే మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన ఆలస్యంగా శుక్రవారం వెలుగు చూసింది. ఈ నెల 9న మంగంపేట సమీపంలోని నల్లేరుకొండలో దేవిబాయిని భర్త వెంకట్రామానాయక్, మామ హనుమం తునాయక్‌తో పాటు లక్ష్మీనారాయణ నాయక్ హత్య చేసినట్లు మృతురాలి సోద రుడు సేనానాయక్ పేర్కొన్నారు. మృతురాలి పుట్టినిల్లు ఓర్వకల్లు మండలం గుట్టితం తాండ.

8 సంవత్సరాల క్రితం అవుకు మండలం మంగంపేట గ్రామానికి చెందిన వెంకట్రాం నాయక్‌తో పెళ్లైంది. వీరికి ఇద్దరు మగ పిల్లలు సంతానం. గత 6 నెలలుగా దేవిబా యిపై భర్త అనుమానం పెంచుకొని వేధించ సాగాడు. ఈ నెల 9న దేవిబాయి కట్టెల కోసం నల్లేరుకొండకు వెళ్లింది. దేవిబాయి ఇంటికి రాకపోవడంతో బంధువులు కొండల్లో గాలించి కాలిపోయిన మృతదేహాన్ని గుర్తిం చారు. భర్త, మామ, మరో వ్యక్తి కలిసి దేవి బాయిని హత్య చేసినట్లు మృతురాలి సోద రుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వారి ముగ్గురిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వరిసాగు ప్రశ్నార్థకం

● ఎండిపోయిన నారుమడులు

● బీడు భూములను తలపిస్తున్న మాగాణి భూములు



బీడు భూమిని తలపిస్తున్న మాగాని భూమి



ఎండిపోయిన వరినారు

సంజామల: ఈ ఏడాది ఖరీఫ్‌లో వరి సాగు ప్రశ్నార్థకంగా మారింది. సరయిన వర్షాలు కురవకపోవడం, పాలేరువాగుక నీ రు చేరకపోవడంతో వరినాట్లు వేయలేకపో యారు. సాధారణంగా ఏటా బోరుబావులు, చెరువులు, పాలేరువాగు పరివాహకంలో 3 వేల ఎకరాల్లో వరి పంట సాగయ్యేది. ప్రస్తుతం ప్రకృతి వైపరీత్యాలతో ప్రశ్నార్థ కంగా మారింది. ఏటా జూలైలో నాట్లు వేయడం ప్రారంభించి ఆగస్టు నాటికి పూర్తి చేసేవారు. వర్షాలు కురుస్తాయి.. వాగుకు నీ రు చేరుతుందని పరివాహకంలోని చాలా మంది రైతులు నారు మడులు చేసుకొని నా రు పెంచారు. వాటికి సైతం సాగునీరు అందక ఎండిపోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పాటికి మాగాని భూములు వరినాట్లతో పచ్చగా కళకళలాడే భూములు బీడు భూములను తలపిస్తు న్నాయి. వరిపంట సాగుకు నోచుకోకపోవ డంతో మాగాని భూముల్లో సైతం ఈ ఏడాది ఆరుతడి పంటలను వేయాల్సి వస్తుందని రైతులు తెలుపుతున్నారు. ఈ నెలాఖరు నాటికి భారీ వర్షాలు కురిసి పాలేరువాగుకు నీరు చేరితే కొంత విస్తీర్ణంలో అయినా వరి పంట సాగు అయ్యే అవకాశాలు ఉన్నాయి.

'ప్రార్థన ఆలయాలను పునర్నిర్మించాలి'

బనగానపల్లె: రోడ్ల విస్తరణలో కూల్చి వేసిన మసీదులు, దర్గాలను పునఃనిర్మించా లని పట్టణ ముస్లింలు శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. పొట్టి శ్రీరాముల సెంటర్ నుంచి తహసీల్దారు కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. అనంతరం తహసీల్దా రుకు వినతిపత్రం సమర్పించారు. ర్యాలీలో ముస్లిం నాయకులు ఆలిపరూఖి, అల్లాబకాష్, సాదిక్ పాల్గొన్నారు.

'అక్టోబరులోగా పూర్తి చేయాలి'

బనగానపల్లె: అక్టోబరు ఆఖరు లోగా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని ఎంపీడీవో బాలకృష్ణారెడ్డి గ్రామ కార్యదర్శులను కోరారు. శుక్రవారం ఎంపీ డీవో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఇల్లూరుకొత్తపేట, తిమ్మాపురం, యనకండ్ల గ్రామాల్లో వందశాతం మరుగుదొడ్ల లబ్ధి దారులు నిర్మించుకొనేలా కార్యదర్శులు కృషి చేయాలని కోరారు. గ్రామపంచాయతీల్లో డిసెంబర్ నాటికి వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు వందశాతం పూర్తయ్యేలా కార్య దర్శులు ప్రజలలో చైతన్యం తీసుకురావాలని కోరారు. ప్రతి కార్యదర్శి తనకు కేటాయిం చిన గ్రామాల్లో సర్వేలు నిర్వహించి నిర్మా ణాలు పూర్తి చేయాలని కోరారు.

ఆర్థిక సాయం పంపిణీ

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని పెట్నికోటకు చెందిన హుస్సేనప్ప కుమా రుడు దేవేంద్రకు చంద్రన్న బీమా తక్షణ ఆర్థిక సాయంగా రూ.5వేలు శుక్రవారం అందచేసినట్లు బీమా మిత్ర స్రవంతి తెలి పారు. చంద్రన్న బీమా పథకం పాలసీదారు డైన హుస్సేనప్ప ఇటీవల మృతి చెందాడు. దీంతో బీమా పథకం ద్వారా లభించే తక్షణ సాయం రూ.5వేలు నామినీ దేవేంద్రకు అందచేశారు. కార్యక్రమంలో వెలుగు సీసీ పుల్లయ్య పాల్గొన్నారు

వైభవంగా తిరుచిని వేడుకలు

బేతంచెర్ల: మద్దిలేటి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో శుక్రవారం తిరుచిని వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఆల య ఈవో ప్రసన్నలక్ష్మి, చైర్మన్ ఎల్ల నాగ య్య ఆధ్వర్యంలో స్వామి, అమ్మవార్లకు విశేష పూజలు నిర్వహించారు. సాయంత్రం స్వామి, అమ్మవార్ల విగ్రహాలను ప్రత్యేక పల్లకి లో ఊరేగించారు. కార్యక్రమంలో వేద పండితులు జ్వాలా చక్రవర్తి, మద్దిలేటి స్వామి, అర్చకులు, ఆలయ సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



పల్లకీలో స్వామి వారి ఊరేగింపు

మురుగు సమస్య పరిష్కారం



సంజామలలో ఏర్పాటు అయిన మురుగు కాలువ

సంజామల: సంజామల గ్రామస్థులకు మురుగునీటి కష్టాలు తీరాయి. మురుగునీ రంతా ప్రధాన రహదారిపై నిల్వ ఉంటూ అస్తవ్యస్తంగా ఉండేది. కాలువల ఏర్పా టుకు బనగానపల్లె ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి రూ.5లక్షల నిధులు విడుదల చేయిం చారు. ఈ నిధులతో 245 మీటర్ల మురుగు కాలువల నిర్మాణం జరిగింది. స్థానిక కోట బురుజు నుంచి ప్రధాన రహదారి పక్కన కాలువలు నిర్మిస్తున్నారు. త్వరలో మురుగు కాలువల నిర్మాణ పనులు పూర్తి కాను న్నాయి. ఈ కాలువ పూర్తి అయితే ప్రధాన రహదారి పరిశుభ్రంగా ఉంటుందని గ్రామ స్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

14న చేయూత రక్తదాన శిబిరం

కర్నూలు(హాస్పిటల్): స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 14న కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో చేయూత ఆర్గనైజేషన్ రక్తదానం నిర్వహిస్తున్నట్లు అధ్యక్ష, కార్యదర్శులు యు.శరణ్, సి.మధుసూదన్ తెలిపారు. ఉదయం 10 గంటలకు శిబిరం ప్రారంభమవుతుందని, యువత ముందుకు రావాలని కోరారు. స్వచ్ఛందంగా రక్తదానం చేయాల్సిన వారు 7207694591, 9700621782 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

అధికార దాహంతో జగన్‌కు పిచ్చిముదిరింది

● ఓటమి భయంతోనే చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు ● టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావుయాదవ్

కర్నూలు(కార్పొరేషన్): ముఖ్యమంత్రి కావాలనే అధికార దాహంతో ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌కు పిచ్చిముదిరిందని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. నాగేశ్వరరావు యాదవ్ అన్నారు. శుక్రవారం టీడీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో 'సీఎం చంద్రబాబును ఉరితీసినా తప్పులేదు' అంటూ జగన్ చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. ఈ నెల 3న నంద్యాల ఎన్నికల సభలో 'చంద్రబాబును కాల్చిచంపండి' అన్న మాటలను ఆయన గుర్తు చేశారు. గురువారం దీబగుంట్లలో జరిగిన సభలో ఏకంగా చంద్రబాబును నడిరోడ్డుపై ఉరితీసినా తప్పులేదని అన్నారని, మతి ఉన్న వారు ఎవరూ అలా మాట్లాడరని నాగేశ్వరరావుయాదవ్ విమర్శించారు. జగన్ ప్రవర్తన చూస్తుంటే నంద్యాల ఉప ఎన్నిక సజావుగా జరగడం ఆయనకు ఇష్టం లేనట్టుందని అనుమానం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఓటమి భయంతో నోటికొచ్చినట్లు మాట్లాడి ప్రజలను రెచ్చగొట్టి ఒకరిపై ఒకరు దాడులకు పాల్పడేలా చేయడమే జగన్ ఎత్తుగడ అని ఆయన తెలపారు. పులివెందులలో చేసిన నీచ సంస్కృతి ఇక్కడ ప్రవేశ పెట్టాలనుకుంటే కర్నూలు జిల్లా ప్రజలు అమాయకులు కాదనీ నాగేశ్వరరావుయాదవ్ తెలిపారు. సమావేశంలో టీడీపీ జిల్లా ప్రచార కార్యదర్శి పోతురాజురవికుమార్, హనుమంతరావు చౌదరి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాగేశ్వరరావు యాదవ్

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



మాధవనగర్ నారాయణ పాఠశాలలో కృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు

కర్నూలు(ఎడ్యుకేషన్): ఏ.క్యాంప్ మాంటిస్సోరి పాఠశాలలో శుక్రవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు గోపికా కృష్ణుల వేషధారణలో అందరినీ అలరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శశికళ, రమాజ్యోతి, ఐ-కిడ్స్ సమన్వయకర్త హెప్సిబా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కర్నూలు: మాధవనగర్‌లోని నారాయణ పాఠశాలలో శుక్రవారం కృష్ణాష్టమి వేడుకలు జరుపుకొన్నారు. విద్యార్థులందరు కృష్ణుడు, గోపికల వేషధారణలు ధరించి సంబరాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల ఎగ్జిక్యూటీవ్ డీన్ కిషోర్‌కుమార్ మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలను చిన్నతనం నుంచే నేర్పిస్తే మానసికంగా అభివృద్ధి చెందుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లక్ష్మీహరిణి, ప్రోగ్రామ్ ఇన్‌చార్జి పెట్రిశియ, ఉపాధ్యాయుని పాల్గొన్నారు.

కర్నూలు(కలెక్టరేట్): గాయత్రీ ఎస్టేట్‌లోని నారాయణ ఇంగ్లీష మీడియం పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని చిన్నారులు శ్రీకృష్ణుని వేషధారణలో ఉట్టికొట్టే కార్యక్రమం ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల ఎగ్జిక్యూటివ్ డీన్ కిషోర్ కుమార్‌రెడ్డి, డివిజన్ రెడ్డి రమేష్‌రెడ్డి, ప్రిన్సిపాల్ నాగమల్లిక్, వైస్ ప్రిన్సిపాల్ శిరీష్, అకడమిక్ డీన్ గంగాధర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీ.క్యాంప్ రైతు బజార్

శుక్రవారం ధరలు (కిలో.. రూ.)

టమోటా	50
వంకాయ	30-36
బెండ	14
పచ్చిమిర్చి	30-36
కాకర	18
బీర	12
క్యాలీఫ్లవర్	36
క్యారెట్	44
క్యాబేజీ	24
బీన్స్	52
దొండ	16
ఆలు	20
ఉల్లి	28
చౌలేకాయలు	18
సొరకాయ	10
బుడంకాయ	10
దోసకాయ	12
చిక్కుడు	36
బీట్‌రూట్	38
ముల్లంగి	20
సీమవంకాయ	30
మునగ(1)	4
నిమ్మ(1)	2
అల్లం	60
చామ	40
క్యాప్సికం	46
ఎర్రమిర్చి	42

- కర్నూలు(అగ్రికల్చర్)

'తొలగించిన సిబ్బందిని విధుల్లోకి తీసుకోవాలి'

కర్నూలు: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం విభాగంలో సస్పెండ్ చేసిన 34 మంది సాంకేతిక సహాయకులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ టెక్నికల్ అసిస్టెంట్ అసోసియేషన్ సభ్యులు కలెక్టర్ సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. జిల్లా వ్యాప్తంగా పంట సంజీవని పథకంలో నిర్దేశించిన లక్ష్యాలను చేరలేకపోవడంతో ఇటీవల 34 మంది సాంకేతిక సహాయకులను తొలగించారు. వీరితో పాటు మరో 137 మందికి షోకాజు నోటీసులు జారీ చేశారు. 9 మంది ఐడబ్ల్యూఎంపీ టెక్నికల్ ఆఫీసర్లను సస్పెండ్ చేశారు. దీనికి నిరసనగా అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం జడ్పీ కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నాగేశ్వరరెడ్డి, కార్యదర్శి జయశేఖర్‌రెడ్డి తదితరులు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా రూ.50కోట్ల మేర కూలీలకు వేతనాలు బకాయి ఉన్నారని, అందువల్ల కూలీలు పనులకు సక్రమంగా రావడం లేదన్నారు. ఫారంపాండ్లు తవ్వుకున్న రైతులకు ఆయిల్ ఇంజన్లు ఇస్తామని చెప్పి ఇవ్వకపోవడంతో వారు ముందుకు రావడంలేదన్నారు. ఇతర శాఖల సహకారం లేకపోవడంతో లక్ష్యాలు చేరుకోలేకపోయామని, దీంతో ఉన్నతాధికారులు సస్పెండ్ చేయడం, షోకాజు నోటీసులు జారీ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తొలగించిన సిబ్బందిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం శుక్రవారం రాత్రి కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు.



కలెక్టర్ కోసం వేచి ఉన్న టెక్నికల్ అసిస్టెంట్లు

'నిరాధారమైన ఆరోపణలు చేయడం తగదు'

కర్నూలు(న్యూసిటీ): ప్రగతి మహిళా పరస్పర సహాయక సహకార పొదుపు సంఘం ఆస్తులను అన్యాయంగా అమ్ముకుని బినామీ పేర్లమీద ఇళ్లు కట్టించుకున్న మాజీ సీఈవో చాంద్‌బాషా ప్రస్తుత డైరెక్టర్ల మీద, తన మీద నిరాధారమైన ఆరోపణలు చేయడం తగదని ఆ సంఘం సీఈవో షకీలా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శుక్రవారం దేవనగర్‌లోని పొదుపు భవన్‌లో డైరెక్టర్లతో కలిసి ఆమె విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. సంఘం ఆస్తులను అప్పనంగా బినామీ పేర్ల మీద అమ్మేసిన మాజీ సీఈవో చాంద్‌బాషా ఆరోపణలు చేయడం తగదన్నారు. గత 15 సంవత్సరాలుగా సీఈవో బాధ్యతల్లో ఉంటూ చెక్‌పవర్ ఉన్న చాంద్ బాషా సంస్థ ఆస్తులను డైరెక్టర్లు, తాను తీసుకున్నట్లు చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదన్నారు. సమావేశంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలు రమీజాబి, డైరెక్టర్లు షేక్ రహ్మాద్‌బి, టి.రాములమ్మ, బి.పాతిమాబీ, షమీమ్ పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మీగణపతి హోమం

కర్నూలు(కార్పొరేషన్): మయూరి గ్రీన్‌ల్యాండ్స్‌లో వెలసిన స్వయం భూ అభీష్ట జ్ఞానగణపతి ఆలయంలో శుక్రవారం లక్ష్మీణపతి హోమం ఘనంగా జరిగింది. ఉదయం 10 నుంచి మధ్యాహ్నాం వరకు హోమం, సాయంత్రం 6 గంటలకు సంకష్టహార చతుర్థి వ్రతం నిర్వహించారు. శ్రావణమాసంలో నిర్వహించే గణపతి హోమం, సంకష్టహర చతుర్థి వ్రతం నిర్వహిచారు. కార్యక్రమంలో ఆలయ దర్మకర్త జంపాల మధు సూదనరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



లక్ష్మీగణపతి హోమంలో పాల్గొన్న మహిళలు

'రేపు వాల్మీకి సమితి రాష్ట్ర స్థాయి సమావేశం'

కర్నూలు(న్యూసిటీ): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాల్మీకి సేవా సమితి రాష్ట్రస్థాయి సమావేశం ఆదివారం అనంతపురంలో నిర్వహిస్తున్నట్లు సమితి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జీఆర్.మోహన్ తెలిపారు. శుక్రవారం సమితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనంతపురంలోని ప్రెస్‌క్లబ్‌లో ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్న వాల్మీకుల రాష్ట్రస్థాయి సమావేశానికి 8 జిల్లాల సమితి ప్రతినిధులు, నాయకులు హాజరవుతున్నారన్నారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చడానికి అవసరమైన ఉద్యమ కార్యాచరణను రూపొందిస్తామని పేర్కొన్నారు. ఇదే సమావేశంలో నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకోనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి న్యాయవాదులు జీ.స్వాములు, బీ.మద్దిలేటి, బీ.నరసింహులు, ఎం.రమేష్, జీ.మనోహర్, మహేష్, సోమశేఖర్, రఘురామయ్య తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ మోహన్

నేడు బస్సుల్లో ఖాళీ సీట్ల వివరాలు

రూటు	ఏ/సీ బస్సుల్లో		నాన్ ఏ/సీ బస్సుల్లో	
	పగలు	రాత్రి	పగలు	రాత్రి
హైదరాబాద్	103	32	245	173
బెంగళూరు	23	24	194	176
చెన్నై	0	19	64	31
విజయవాడ	0	0	233	146

రిజర్వేషన్ కోసం సెల్: 9959225826 (కర్నూలు రూరల్)

'మద్యం దుకాణం ఏర్పాటు చేయరాదు'

కర్నూలు(న్యూసిటీ): కల్లూరు ప్రాంతంలోని ఇండస్ట్రియల్ ఎస్టేట్ వద్ద ఉన్న అయప్పనగర్‌లో మద్యం దుకాణానికి అనుమతి ఇవ్వరాదని ఐద్వా నాయకురాల్లు ఓబులమ్మ, మరియమ్మ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం నగరంలోని ఎక్సైజ్ స్టేషన్ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలోని 34వ వార్డు అయప్పనగర్‌లో మద్యం దుకాణం ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తమ దృష్టికి వచ్చిందన్నారు. ఆ ప్రాంతంలో మండల ప్రాథమిక పాఠశాల, చర్చి, సుఖీభవ అసుపత్రి, పంచముఖి ఆంజనేయస్వామి దేవాలయంతో పాటు పక్కనే ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయని అధికారులకు విన్నవించామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం దుకాణానికి అనుమతి ఇవ్వరాదని వారు కోరారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు సుధాకరప్ప, ఆజాద్, దానమ్మ, శారద, కన్యక, రఘువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'ప్రాంతీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి'

కర్నూలు(రూరల్): అనంతపురం జిల్లాలో ఈ నెల 13, 14, 15వతేదీల్లో జరిగే ఏఐటీయూసీ రాయలసీమ జిల్లాల కార్మికవర్గ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఆ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్ప శుక్రవారం ఒక ప్రకనటలో తెలిపారు. ఈ శిక్షణ వీకే ఆదినారాయణరెడ్డి మెమోరియల్ హాలులో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. శిక్షణ తరగతులకు అధ్యాపకులుగా సీనియర్ కార్మిక సంఘాల రాష్ట్రస్థాయి నాయకులు హాజరు అవుతారని ఆయన తెలిపారు. శిక్షణ తరగతుల్లో సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తు కార్యాచరణ నిర్ణయిస్తామన్నారు. కావున జిల్లాలోని ఏఐటీయూసీ జిల్లాస్థాయి నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, ముఖ్య నాయకులు అనంతపురంలో జరిగే శిక్షణ తరగతులకు హాజరుకావాలని మునెప్ప కోరారు.

అర్బన్ హెల్త్ సెంటర్లకు తాళం..

కర్నూలు(హాస్పిటల్): నగరంలోని శ్రీరాంనగర్, జొహరాపురం అర్బన్ హెల్త్ సెంటర్లు మూతపడ్డాయి. తమను విధుల్లో తీసుకోవాలని కోరుతూ వాచ్‌మన్లు ఈ రెండు కేంద్రాలకు తాళం వేసి నిరసన తెలిపారు. ఇటీవల ఎంవో అసిస్టెంట్, కమ్యూనిటీ ఆర్గనైజర్లకు ప్రభుత్వం జీతాలు మంజూరు చేసింది. అయితే వాచ్‌మన్ల వ్యవహారంలో ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో వారు నిరసనకు దిగారు. దీనిపై డీఐవో డాక్టర్ వెంకటరమణ వివరణ ఇస్తూ ఉద్యోగుల వ్యవహారం అపోలో సంస్థ యాజమాన్యం చూసుకోవాలని చెప్పారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా న్యాయసేవా సాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సోమశేఖర్



సమావేశంలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి సోమశేఖర్

కర్నూలు(ఎడ్యుకేషన్): ప్రభుత్వ సంక్షేమ పథకాలను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయసేవా సాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి ఎంఏ సోమశేఖర్ తెలిపారు. శుక్రవారం స్థానిక సీ.క్యాంప్‌లోని డ్రైవర్స్ అసోసియేషన్ సమావేశ భవనంలో మేఘన గ్రేస్ ఎడ్యుకేషనల్ సొసైటీ వలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో విద్యావిధానంపై రెండు రోజుల జాతీయ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఎంఏ సోమశేఖర్ మాట్లాడుతూ వికలాంగులు అనే భావన నుంచి బయటకు వచ్చి తాము ఎవరికి తీసిపోమని నిరూపించాలన్నారు. ప్రభుత్వం దివ్యాంగులకు అమలు చేస్తున్న పథకాలు అర్హులకు అందినప్పుడే లక్ష్యం నెరవేరుతుందన్నారు. ఎస్ఎస్ఏ డైరెక్టర్ వీ.ఆంజనేయులు సంస్థ అధ్యక్షుడు సంతోషి కృష్ణమ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలుగల పిల్లలు ఉన్నత స్థాయి చేరుకునేందుకు వీలుగా ప్రత్యేక పథకాలు రూపొందించాల్సిన అవసరం పాలక ప్రభుత్వాలపై ఉందన్నారు. కార్యక్రమంలో కేవీఆర్ కళాశాల అధ్యాపకులు ఇందిరాశాంతి, శ్రీదేవి, కొమ్ముపాలెం శ్రీనివాస్, నైన్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు రాయపాటి శ్రీనివాస్, బాలశివ డిగ్రీ కళాశాల ఎకనామిక్ రీడర్ గురు భీమాచారి, అడ్వకేట్ చెన్నయ్య, మధుబాబు, రవి, వెంకటేశ్వర్లు, సుభాషిణి, రాజు పాల్గొన్నారు.

నగరంలో తాగునీటి ఎద్దడి నివారించాలి

- టీబీ డ్యాంనుంచి 2 టీఎంసీల నీటిని విడుదల చేయాలి
- కలెక్టరేట్ వద్ద ధర్నాలో సీపీఎం నాయకుల డిమాండ్



కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

కర్నూలు(న్యూసిటీ): ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో నగరంలో తాగునీటి ఎద్దడి నివారణకు అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని సీపీఎం నాయకులు బి.రామాంజనేయులు, నగర కార్యదర్శి డి. గౌస్ దేశాయ్ డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఎం నగర కమిటీ ఆధ్వర్యంలో నగరంలో తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో కూడా నగరంలో తాగునీటి సమస్య ఏర్పడిందంటే అధికారులు, ప్రజాప్రతినిధులకు ముందుచూపులేకపోవడమేనని వారు విమర్శించారు. నగరంలో 5.5 లక్షల జనాభా ఉందని, ప్రతి రోజు 71.76 ఎంఎల్‌డీ ప్రకారం తాగునీరు అందించాల్సిన అవసరం ఉందన్నారు. కానీ 67 ఎంఎల్‌డీలు మాత్రమే సరఫరా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నగరంలో తాగునీటి సమస్య పరిష్కరించాలంటే తుంగభద్ర డ్యాం నుంచి 2 టీఎంసీల నీటిని విడుదల చేయించేలా అధికారులు కృషి చేయాలన్నారు. నగరంలో తాగునీటికోసం జనం అల్లాడుతుంటే మున్సిపల్ కమిషనర్ కనీసం నీటి సమస్యపై సమీక్ష కూడా నిర్వహించకపోవడం బాధాకరమని అన్నారు. తాగునీటి సమస్య పరిష్కరించని పక్షంలో అధికారులు వీధుల్లో తిరగలేరని వారు హెచ్చరించారు.

కార్యక్రమంలో నాయకులు నాగరాజు, అంజిబాబు, షరీఫ్, అబ్దుల్లా, జి.సుబ్బయ్య, రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

'ఆటోడ్రైవర్లకు ట్రాన్స్‌పోర్ట్ లైసెన్స్ మేళా'


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్టీవో, ఎంవీఐలు

కర్నూలు: ఆటోడ్రైవర్లు ట్రాన్స్‌పోర్ట్ లైసెన్స్ పొందడానికి ఎల్ఎల్ఆర్ మేళా నిర్వహిస్తున్నట్లు ఆర్టీవో జగదీశ్వర రాజు తెలిపారు. శుక్రవారం స్థానిక డీటీసీ కార్యాలయంలో ఆటో యూనియన్ నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. నాన్ ట్రాన్స్‌పోర్ట్ లైసెన్స్‌తో ఆటో నడిపే డ్రైవర్లందరూ ఈ లైసెన్స్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అర్హత కలిగిన డ్రైవర్లందరూ ఈనెల 16న వారి వారి పరిధిలోని రవాణా శాఖ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి 2 గంటల వరకు సంప్రదించాలని కోరారు. ఆటోడ్రైవర్లు తమ వెంట ఒరిజినల్ డ్రైవింగ్ లైసెన్సు, రెండు ఫొటోలు, ఆధార్‌కార్డు, ఫారం-1, 2, రుసుము చెల్లించిన రశీదు, సెల్ఫ్ డిక్లరేషన్ ఫారం, విద్యార్హత కలిగిన వారు టీసీ లేదా మార్క్స్ మెమో తెచ్చుకోవాలని తెలిపారు.

కార్యక్రమంలో ఎంవీఐలు వర ప్రసాద్, శేఖర్‌రావు, సీఐటీయూ తరపున ప్రభాకర్, రాధాకృష్ణ, ఏఐటీయూసీ నాయకులు శివ, లక్ష్మన్న, సుంకన్న పాల్గొన్నారు.

నేడు విద్యార్థులకు అవగాహన సదస్సు

కర్నూలు(ఎడ్యుకేషన్): శ్రీనగర్ కాలనీలోని విజయదుర్గ డిగ్రీ కళాశాలలో ఈశ్వరాస్ గేట్ కోచింగ్ ఆధ్వర్యంలో ఈరోజు సాయంత్రం 5 గంటలకు ఈసీఈ (బ్రాంచ్) ఇంజనీరింగ్ విద్యార్థులకు 'అడ్వాన్స్‌మెంట్ ఇన్ కమ్యూనికేషన్' అనే అంశంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు ఆ సంస్థ గౌరవ సలహాదారుడు ఈశ్వరయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సదస్సుకు హైదరాబాద్ ప్రసాద్ భారతికి చెందిన కమ్యూనికేషన్ ఇంజనీరు శివప్రసాద్ హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా అతివేగంగా కమ్యూనికేషన్ రంగంలో జరుగుచున్న మార్పులు అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ 2018లో జరిగే గేట్ పరీక్ష సరళిపై అవగాహన కల్పిస్తారన్నారు. ప్రవేశం ఉచితమని ఈసీఈ విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు సెల్: 9100646703, 9440231403లకు సంప్రదించాలన్నారు.

'సీపీఎస్ విధానాన్ని మినహాయించాలి'

కర్నూలు (కలెక్టరేట్): ప్రమోటీ వీఆర్వోల గత సర్వీసును పరిగణలోకి తీసుకొని సీపీఎస్ విధానాన్ని మినహాయించాలని, పాత పెన్షన్ సౌకర్యాన్ని కల్పించాలని వీఆర్వోల సంఘం జిల్లా అధ్యక్షుడు రాముడు డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మీడియా రూం వద్ద ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీన జరిగే వీర్వోల ప్రాంతీయ సదస్సును విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. వీఆర్వోల సమస్యలపై, వివిధ అంశాలపై ప్రాంతీయ సదస్సులో రాష్ట్ర నాయకులతో చర్చిస్తామన్నారు. ఆదివారం కలెక్టరేట్‌లోని పొదుపు భవనంలో నిర్వహించే సమావేశానికి కర్నూలు, కడప, అనంతపురం జిల్లాల వీఆర్వోలు హాజరై జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో సీపీఎస్ కోఆర్డినేటర్ టి. బుద్ధకవి, వీఆర్వోల సంఘం డివిజన్ అధ్యక్షుడు సూరిబాబు, ఉపాధ్యక్షుడు శ్రీధర్, వెంకటసుబ్బయ్య నాయుడు పాల్గొన్నారు.

'ఉపాధ్యాయులకు పదోన్నతి కల్పించాలి'

కర్నూలు(సీ.క్యాంప్): ఉపాధ్యాయులకు జూనియర్ లెక్చరర్లుగా పదోన్నతులు కల్పించాలని ఆర్‌జేయూపీ (రాష్ట్ర జాతీయ ఉపాధ్యాయ పరిషత్) జిల్లా ప్రధాన కార్యదర్శి షరీఫ్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. అర్హత కలిగిన స్కూల్ అసిస్టెంట్లకు జీవో 302 మేరకు పదోన్నతి కల్పించాలన్నారు. జీవో.నెంబర్ 223 ద్వారా ఉపాధ్యాయులకు నిలిపివేసిన పదోన్నతుల కారణంగా కళాశాలలో లెక్చరర్ల కొరత ఏర్పడిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 75 శాతం జూనియర్ లెక్చరర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. పదోన్నతులకు అడ్డంకిగా ఉన్న జీవోలను రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విశేష బోధనానుభవం కలిగిన ఉపాధ్యాయులకు లెక్చరర్లుగా నియమించి ఇంటర్మీడియట్ విద్యను బలోపేతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర టెన్నికాయిట్ పోటీలకు గెలాక్సీ విద్యార్థులు


క్రీడాకారులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ అనూరాధ

కర్నూలు(స్పోర్ట్స్): అనంతపురం జిల్లా కదిరిలో జరిగే రాష్ట్ర స్థాయి టెన్నికాయిట్ పోటీలకు గెలాక్సీ పాఠశాల విద్యార్థులు మధు, జయంత్, కళ్యాణ్ ఎంపికయ్యారు. అలాగే రాష్ట్ర అథ్లెటిక్ పోటీలకు అదే పాఠశాల విద్యార్థిని అర్పియా, బరీన్ 100 మీటర్ల పరుగులో ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టీ.అనూరాధ ఎంపికైన క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలో ఉత్తమ ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షించారు. పీఈటీ బ్రహ్మకుమార్ సేవలను ప్రిన్సిపాల్ కొనియాడారు.

'విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి'


మాట్లాడుతున్న ట్రాఫిక్ డీఎస్పీ రామచంద్ర

కర్నూలు(ఎడ్యుకేషన్): విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలని డీఎస్పీ రామచంద్ర తెలిపారు. శుక్రవారం గాయత్రీ ఎస్టేట్స్‌లోని శంకరాస్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ట్రాఫిక్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ రామచంద్ర మాట్లాడుతూ ద్విచక్ర వాహనంపై ముగ్గురు ప్రయాణించరాదన్నారు. మద్యం సేవించి, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదన్నారు. హెల్మెట్ ధరించకుండా డ్రైవింగ్ చేయరాదన్నారు. అలాగే ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా రాంగ్ రూట్‌లో ప్రయాణం చేయరాదని సూచించారు. అతివేగంగా, నిర్లక్ష్యంగా వాహనాలు నడపరాదన్నారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కర్నూలు పోలీస్‌శాఖ తయారు చేసిన డాక్యుమెంటరీని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ మద్దిలేటి, సోమశేఖర్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'యువత మోదీని ఆదర్శంగా తీసుకోవాలి'



స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్న ఆజ్రా జావేద్

కర్నూలు(సీ.క్యాంప్): స్వచ్ఛభారత్‌తో దేశాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఉస్మానియా కళాశాల కార్యదర్శి ఆజ్రా జావేద్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఉస్మానియా కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి ఆజ్రా జావేద్ మాట్లాడుతూ శుభ్రత పరిశుభ్రతపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలన్నారు. పరిసరాలు శుభ్రంగా ఉంటే అనారోగ్యాలకు దూరంగా ఉంటారన్నారు. విద్యార్థి దశ నుంచే పరిశుభ్రతపై అవగాహన ఉండాలన్నారు. అనంతరం కళాశాల సిబ్బంది, విద్యార్థులు, కళాశాల ఆవరణలోని పిచ్చి మొక్కలను, చెత్తను, ప్లాస్టిక్ వ్యర్థాలను శ్రమదానంతో తొలగించారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మసూద్ అహ్మద్, సమన్వయకర్త సమీవుద్దీన్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ మహమ్మద్ గౌస్, అబ్దుల్ రవూఫ్, సలీంబాషా, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
12
కర్నూలు సిటీ
కర్నూలు ● శనివారం 12 ఆగస్టు 2017

ఆర్‌యూలో ప్లాస్టిక్ బియ్యం కలకలం

● నేలకు కొడితే బంతిలా పైకి ఎగురుతున్న అన్నం ముద్దలు

● ఆందోళనలో మెన్స్ హాస్టల్ విద్యార్థులు

● ప్లాస్టిక్ రైస్ కాదంటున్న అధికారులు


ముద్దగా మారిన లెమెన్ రైస్, భోజనం చేస్తున్న ఆర్‌యూ వీసీ నరసింహులు

కర్నూలు(ఎడ్యుకేషన్): రాయలసీమ యూనివర్సిటీలో ప్లాస్టిక్ బియ్యం కలకలం రేగింది. శుక్రవారం ఉదయం మెన్స్ హాస్టల్‌లో టిఫిన్ కోసం లెమన్ రైస్ తయారు చేశారు. అన్నం మెత్తగా అయింది. ముద్దచేసి నేలకేసి కొడితే బంతిలా పైకి ఎగరడంతో విద్యార్థులకు అనుమానం వచ్చింది. గురువారం రాత్రి కూడా అన్నం ఇలాగే ఉన్నదని 12 గంటల వరకు రిజిస్ట్రార్ క్యాంప్ ఆఫీస్ వద్ద విద్యార్థులు ఆందోళనకు దిగారు. అయినా ఉదయం కూడా హాస్టల్ సిబ్బంది అదే బియ్యంతో లెమన్ రైస్ చేశారని విద్యార్థులు ఆందోళన చేపట్టారు. రిజిస్ట్రార్ అమర్‌నాథ్ ఈ అన్నం పక్కన పెట్టించి మళ్లీ ప్రత్యేకంగా బొరుగుల వుగ్గాని తయారు చేయించడంతో విద్యార్థులు శాంతించారు. యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ వై. నరసింహులు హాస్టల్‌కు వచ్చి లెమన్‌రైస్‌ను పరిశీలించారు. సివిల్ సప్లయ్ బియ్యాన్ని సన్నగా పాలిష్ చేసి డీలర్ సరఫరా చేస్తున్నారని విద్యార్థులు ఫిర్యాదు చేశారు. స్టోర్ రైస్ 50 కేజీల బస్తాను రూ. 2400లకు ఇవ్వడమేగాక ఒక్కో బస్తాపై 8 కేజీల వరకు బియ్యం తక్కువగా ప్యాక్‌చేసి ఇస్తున్నట్లు ఏఐఎస్ఎఫ్, ఏబీవీపీ ఎస్ఎఫ్ఐ నాయకులు మహేంద్ర, సూర్యకుమారి, సురేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నాసిరకం బియ్యాన్ని అధిక ధరకు డీలర్ అంటగడుతున్నారన్నారు. మిగతా సరుకులు కూడా తక్కువ తెచ్చి ఎక్కువ సరఫరా చేసినట్లు తప్పుడు లెక్కలు చూపుతున్నారని దీంతో నెలకు ఒక్కో విద్యార్థికి అదనంగా రూ.2 వేలకు పైగా డబ్బులు కట్టాల్సి వస్తోందని విద్యార్థి సంఘాల నాయకులు ధ్వజమెత్తారు. హాస్టల్ వార్డెన్స్ కూడా బస్తాకు రెండు కిలోలు తరుగు వస్తున్నట్లు వైస్ చాన్సలర్‌కు వివరించారు. మహిళా హాస్టల్‌లో కూడా ఇదే బియ్యాన్ని వండి పెడుతున్నారని, అక్కడ లేని సమస్య మెన్స్ హాస్టల్‌లో ఎందుకు వచ్చిందని, కొత్త బియ్యం కావడంతో అన్నం ముద్దగా ఉందని వైస్ చాన్సలర్ వివరించారు. అయినా హాస్టల్‌లో వండిన అన్నాన్ని ఫుడ్ ఇన్‌స్పెక్టర్స్ ద్వారా ల్యాబ్‌కు పరీక్ష నిమిత్తం పంపుతామని, అక్కడ ప్లాస్టిక్ బియ్యమని తేలితే సంబంధిత రైస్ డీలర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

'చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి'


మాట్లాడుతున్న సోమశేఖర్

కర్నూలు (కల్చరల్): న్యాయవాదులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎంఏ సోమశేఖర్ అన్నారు. శుక్రవారం జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయ సేవా సదన్‌లో న్యాయవాదులకు చట్టాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ న్యాయ సేవాధికార సంస్థ ద్వారా నియమితులైన లాయర్లు న్యాయ సేవాధికార సంస్థలోని చట్టాలు, సేవా కార్యక్రమాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వివిధ చట్టాలు, అమలుపై వివరంగా న్యాయవాదులకు తెలియజేశారు.

'మేథోసంపత్తికి చదరంగం నిదర్శనం'



చదరంగం ఆడుతున్న విద్యార్థులు

కర్నూలు(సీ.క్యాంప్): చదరంగం క్రీడ మేథో సంపత్తికి నిదర్శనమని లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు రాయపాటి శ్రీనివాస్ అన్నారు. ఆగస్టు 15న జరిగే స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం స్థానిక నైస్ కంప్యూటర్ కార్యాలయంలో నగరస్థాయి చదరంగం పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకొని చదువుతో పాటు క్రీడలకు కూడా ప్రోత్సహించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ముందుకురావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

అవార్డు అందుకున్న డాక్టర్ అమరసింహారెడ్డి


రోశయ్య చేతుల మీదుగా వైద్య శిరోమణి అవార్డు అందుకుంటున్న డాక్టర్ అమరసింహారెడ్డి

కర్నూలు(హాస్పిటల్): నగరంలోని లక్కిరెడ్డి డెంటల్ హాస్పిటల్ అధినేత డాక్టర్ ఎల్. అమరసింహారెడ్డి వైద్య శిరోమణి అవార్డు అందుకున్నారు. వైద్యరంగంలో ఆయన అందించిన సేవలకు సంఘమిత్ర కల్చరల్ అండ్ సోషియల్ ఆర్గనైజేషన్ సంస్థ ఈ అవార్డును ప్రకటించింది. గురువారం హైదరాబాద్‌లోని మాజీ గవర్నర్ రోశయ్య ఆయనను సన్మానించి అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా నగరంలోని ఎన్ఆర్ పేటలోని తన క్లినిక్‌లో డాక్టర్ అమరసింహారెడ్డి మాట్లాడుతూ సమకాలిన వైద్యం, గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత దంత వైద్యశిబిరాలు డిఫ్లోరిడైషన్‌పై అవగాహన సదస్సులు నిర్వహించినందుకు అవార్డు లభించిందన్నారు.

ఈయన 2014-16 వరకు ఇండియన్ డెంటల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశారు. వైద్య శిరోమణి అవార్డు అందుకున్న డాక్టర్ అమరసింహారెడ్డికి పలువురు వైద్యులు అభినందనలు తెలిపారు.

'గొప్ప ఇంజనీర్లుగా ఎదగాలి'


మాట్లాడుతున్న డాక్టర్ కేవీ సుబ్బారెడ్డి

కర్నూలు(ఎడ్యుకేషన్): జ్ఞానం మెదడులో నిక్షిప్తమైనంత మాత్రాన సమర్థులైన ఇంజనీరు కారని, మెదడును, చేతిని సమన్వయపరిచి జ్ఞానానికి రూపం ఇవ్వగలిగినపుడు గొప్ప ఇంజనీర్లుగా తయారవుతారని కళాశాల చైర్మన్ డాక్టర్ కేవీ సుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక కేవీ సుబ్బారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలోని ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో బెంగుళూరు స్కై-ఫై ల్యాబ్స్‌పై జాతీయ సదస్సు ప్రారంభమైంది. ఈ సందర్భంగా డాక్టర్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ గొప్ప ఇంజనీర్లుగా తయారై దేశాభివృద్ధికి తోడ్పడాలన్నారు. హెచ్‌వోడీ డాక్టర్ ఆర్.ప్రభాకర్ మాట్లాడుతూ ఈ సదస్సు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ తిమ్మయ్య మాట్లాడుతూ ఈసీఈ రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పుల కారణంగానే ఒకప్పుడు డబ్బాసైజులో ఉన్న కంప్యూటర్, టీవీలు నేడు తక్కువ పరిమాణంలో ఉన్నాయన్నారు. పలు కళాశాలల విద్యార్థులు ఈ వర్క్ షాపులో పాల్గొన్నారు.

సారా కేసులో మహిళకు జైలు

కర్నూలు(లీగల్): కర్నూలు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లొద్దిపల్లె గ్రామ శివార్లలో సారాప్యాకెట్లతో పట్టుబడిన నిందితురాలు బుడబుక్కల శాంతికి ఏడాది జైలు, రూ.10వేలు జరిమానా విధిస్తూ కర్నూలు ఎక్సైజ్ కోర్ట్ మేజిస్ట్రేట్ బాలకోటేశ్వరరావు శుక్రవారం తీర్పు చెప్పారు. 2015 ఆగస్టు 31న కర్నూలు ఎక్సైజ్ పోలీసులు లొద్దిపల్లె గ్రామ శివార్లలో దాడిచేసి నిందితురాలి నుంచి 80 సారా ప్యాకెట్లు స్వాధీనం చేసుకొని అరెస్టు చేశారు. కోర్టులో నిందితురాలిపై నేరం రుజువు కావడంతో ఏడాది జైలు, రూ. 10వేలు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ భాస్కర్‌రావు వాదించారు.

'నేడు విద్యుత్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సమావేశం'

కర్నూలు(రాజ్‌విహార్): ఏళ్ల తరబడి విద్యుత్ సంస్థల్లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన సేవలందించినా ఉద్యోగభద్రత లేదని ఏపీ విద్యుత్ కాంట్రాక్ట్ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ శరత్‌కుమార్, కన్వీనర్ మధుకుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక విద్యుత్ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేస్తామని చెప్పి పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అందుకే జేఏసీ నాయకత్వంలో ఉద్యమ కార్యచరణ రూపొందించేందుకు శనివారం కాంట్రాక్ట్ ఉద్యోగుల సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. బి.క్యాంప్‌లోని నేషనల్ ఐటీఐ కళాశాలలో సమావేశం ఉంటుందని కాంట్రాక్ట్ కార్మికులందరూ హాజరు కావాలని వారు పిలుపునిచ్చారు. సమావేశంలో శ్రీనివాసులు, రమేష్, ప్రతాప్, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'గొర్రెల పంపిణీకి త్వరలో నిధులు'

కర్నూలు(అగ్రికల్చర్): జిల్లాలోని గొర్రెలు, మేకల పెంపకందారులకు త్వరలో రూ.35 కోట్ల రుణాలను అందిస్తామని కేంద్ర సహకారాభివృద్ధి సంస్థ అధికారిణి డాక్టర్ ప్రశాంతి తెలిపారు. హైదరాబాద్ నుంచి వచ్చిన ఆమె శుక్రవారం కలెక్టరేట్‌లోని గోకులం సమావేశ మందిరంలో జిల్లా గొర్రెలు, మేకల సహకార యునియన్ ఛైర్మన్ నాగేశ్వరయాదవ్, జిల్లా అధికారి చంద్రశేఖర్‌లతో సమావేశమయ్యారు. నిధుల పంపిణీకి సంబందించి గతంలో విడుదల చేసిన నిబంధనలు మార్చేందుకు డాక్టర్ ప్రశాంతి ఛైర్మన్, ఏడీ(హెచ్)లతో చర్చించారు. సమావేశంలో ఓర్వకల్, లింగాల తదితర సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

'గోశాల అభివృద్ధికి సహకారం అందిస్తా'

కర్నూలు(కార్పొరేషన్): గోశాల అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వడ్డేపల్లి శ్రీనివాసు లు తెలిపారు. శుక్రవారం నగరంలోని జిల్లా గోసంరక్షణ శాలలోని సప్తగో ప్రదర్శన శాలలో ఆయన గోవులకు పూజలు నిర్వహించారు. పచ్చగడ్డితో తులాభారం నిర్వహించి ఆవులకు అందజేశారు. కార్యక్రమంలో గోశాల కార్యనిర్వహణ అధికారి రామాంజనేయులు, మాజీ పాలక మండలి సభ్యులు శ్రీకాంత్ నాయుడు, న్యాయవాది సంజీవరెడ్డి, శ్రీరామ థియేటర్ అధినేత రవికుమార్, రఘునాథ్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, ఎన్.కృష్ణమూర్తి, నరసింహులు పాల్గొన్నారు.

'కృష్ణ జయంతిని జయప్రదం చేయండి'

కర్నూలు(రూరల్): శ్రీకృష్ణ జయంతి వేడుకలను జయప్రదం చేయాలని యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు అయ్యన్న యాదవ్ యాదవులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు స్థానిక చెక్‌పోస్టు సమీపంలోని శ్రీకృష్ణ ఆలయంలో శుక్రవారం కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14న గోపూజ, భగవద్గీత పారాయణం స్త్రీ, పురుషులకు క్రీడా పోటీలు ఉంటాయన్నారు. 15న ఉదయం 10 గంటలకు అంబేద్కర్ భవన్ నుంచి శ్రీకృష్ణుని ఆలయం వరకు చెక్కభజన, గోపిక, శ్రీకృష్ణుని వేషధారణతో భారీ ర్యాలీ ఉంటుందన్నారు.

ఈ కార్యక్రమం యాదవ సంఘం పెద్దలు తిమ్మయ్య యాదవ్, శ్రీరాములు యాదవ్ తదితరులు ఉన్నారు.

వర్షం కోసం రోజా దర్గాలో ప్రార్థనలు

కర్నూలు(కార్పొరేషన్): తాగు, సాగునీటి కష్టాలు తీరాలంటే తగినంత వర్షం కురవాలని రోజాదర్గా ముత్తువలి సయ్యద్ షాదాదా బాషాఖాద్రీ కోరారు. శుక్రవారం ఈ మేరకు రోజాదర్గాలో సయ్యద్ షాసనావుల్లా ఖాద్రీబాబాను వేడుకుంటూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు కురవాలి, డ్యాంలు నిండాలని ప్రజలందరూ దేవున్ని ప్రార్థించాలన్నారు. కార్యక్రమంలో సయ్యద్‌గౌస్ ఖాద్రీ, రియాజ్, మియ్యాసాహెబ్, రహంతుల్లా, మహబూబ్ బాషా, అల్లావుద్దీన్, యూసూఫ్ పాల్గొన్నారు.

నేడు సంతాన నాగదేవత ప్రభోత్సవం

గూడూరు: గూడూరు పట్టణంలో వెలసిన సంతాన నాగదేవత అమ్మవారి ప్రభోత్సవ కార్యక్రమం శనివారం నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు వెల్లడించారు. గత 20 సంవత్సరాలుగా అమ్మవారి ప్రభోత్సవ కార్యక్రమాన్ని అశేష భక్తజనుల మధ్య శ్రావణ మాసం 3వ శనివారం రోజున కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. ప్రభోత్సవానికి ఏర్పాట్లను కూడా పూర్తి చేశామన్నారు.



మూడు గ్రామాల్లో దాహం కేకలు

అందని సుంకేసుల నీరు ● ఆందోళనలో గ్రామీణులు

గూడూరు: సుంకేసుల రిజర్వాయర్ నుంచి పనిచేస్తున్న నంద్యాల మంచినీటి పథకం జూలై మాసం వరకు కూడా పని చేయకపోవడంతో ఆగస్టు నెలలో గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు అధికమయ్యాయి. మండలంలోని కె.నాగలాపురం, బూడిదపాడు, పెంచికలపాడు గ్రామాల్లో నీటికోసం జనం నానా అవస్థలు పడుతున్నారు. ఈ మూడు గ్రామాల్లో దాదాపు 15 వేల జనాభా ఉంది. గ్రామాల్లో ఉన్న తాగునీటి పథకాలు అరకొరగా పనిచేస్తుండటంతో నీటి సమస్య తలెత్తింది. సుంకేసుల రిజర్వాయర్ నుంచి పనిచేస్తున్న నంద్యాల మంచినీటి పథకం ఈ రోజు వరకు చుక్క నీరు కూడా అందించలేని దయనీయ స్థితిలో ఉంది. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలో అధికార యంత్రాంగం వైఫల్యం చెందింది. దీంతో నీటికోసం గ్రామ పొలిమేరల్లో ఉన్న బోరుబావుల దగ్గరకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని గ్రామస్థులు ఆవేదన చెందుతున్నారు. 10 రోజులకోసారి కూడా నీటి సరఫరా కావడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ట్యాంకర్లను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.


ట్యాంకర్ల దగ్గర నీటిని పట్టుకునేందుకు ఇబ్బంది పడుతున్న మహిళలు

శాశ్వత మంచినీటి పథకాన్ని ఏర్పాటు చేయాలి: బీకే నాగజ్యోతి, జడ్పీటీసీ



గ్రామాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు శాశ్వత మంచి నీటి పథకాలను ఏర్పాటు చేయాలి. వేసవి కాలంలో నీటి సమస్య ఉన్నప్పటికీ ప్రస్తుతం వర్షాకాలంలో కూడా ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడుతుండటం దయనీయం. అధికారులు వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టాలి. జిల్లా పరిషత్ అధికారుల దృష్టికి తీసుకెళ్తాం.

ప్రత్యేక పైపులైన్ నిర్మించాలి: అలీఫ్‌బాషా, పెంచికలపాడు



ఈ మూడు గ్రామాలకు ప్రత్యేక పైపులైన్ నిర్మించాలి. సుంకేసుల రిజర్వాయర్ నుంచి పనిచేస్తున్న నంద్యాల మంచినీటి పథకం ద్వారా ప్రత్యేక పైపులైన్ నిర్మించి గ్రామాల్లో నీటి సమస్య తీర్చాలి.

ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా అందిస్తాం: ప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ



నీటి సమస్యను అధిగమించేందుకు ఆ మూడు గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా అందిస్తాం. గ్రామాల్లో తాగునీటి పథకాలు నీటి సరఫరా చేస్తున్నప్పటికీ ఆ నీరు ఏ మాత్రం సరిపోవడం లేదు. అందువల్లే ట్యాంకర్లను ఏర్పాటు చేసి నీటి సరఫరా అందిస్తాం.

పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈవో

కోడుమూరు(రూరల్): మండలంలోని ప్యాలకుర్తి స్పెషల్ ప్రాథమిక పాఠశాలను ఎంఈవో అనంతయ్య శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు రికార్డులను పరిశీలించి నిర్వహణ పనితీరు బాగుందని హెచ్‌ఎం సరోజమ్మను ప్రశంసించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం పాఠశాలకు తాగునీటి సౌకర్యం, కాంపౌండ్ వాల్ లేవని ఆయన దృష్టికి తెచ్చారు. అలాగే మెయిన్ పాఠశాలలో వంటగది లేకపోవడంతో పాఠశాల కాంపౌండ్‌నందే వంట చేయడం చూసి ఎంఈవో వివరణ కోరగా స్థలం లేకపోవడంతో గది ఏర్పాటు జరగలేదని, దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో పిల్లల కోసం భోజనం వండిస్తున్నామని ఇన్‌చార్జ్ హెచ్‌ఎం రజనీ కాంతమ్మ చెప్పారు. ఆయా పాఠశాలల్లో ఇబ్బందులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఎంఈవో అనంతయ్య తెలిపారు.

గ్రామ పంచాయతీలో ఆడిట్

సి.బెళగల్: మండలంలోని పలుకుదొడ్డి, ముడుమాల, సంగాల గ్రామాల్లోని వివిధ పనులపై 2016-17 సంవత్సరాలకు గాను మండల పరిషత్ కార్యాలయంలో ఆడిట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవోఆర్డీ సుమిత్రమ్మ మాట్లాడుతూ పంచాయతీల్లోని సీసీ రోడ్లు, మురుగు కాలువలు, అభివృద్ధి పన ులపై జిల్లా ఆడిటర్ వెంకటసుబ్బయ్య ఆడిట్ నిర్వహించారన్నారు. పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు ఉన్నారు.


ఆడిట్ నిర్వహిస్తున్న ఆడిటర్ వెంకటసుబ్బయ్య

చిన్నపాటి వర్షానికే లీకైన గది

కోడుమూరు (రూరల్): మండలంలోని వర్కూరు ప్రాథమిక మెయిన్ పాఠశాలలో రెండు గదులు చిన్నపాటి వర్షానికే లీకయ్యాయి. గతంలో ఈ పాఠశాలకు పనిచేసిన హెచ్‌ఎంలు ఇమాంహుసేన్, రఘునాథ్‌లు గదుల మరమ్మతు ఆవశ్యకత గురించి ఉన్నతాధికారులకు పలుమార్లు విన్నవించారు. అయినా అధికారులు స్పందించకపోవడంతో వర్షం వచ్చినప్పుడల్లా లీకేజీ కొనసాగుతోందని హెచ్‌ఎం ఉషారాణి తెలిపారు. పాఠశాల పైకప్పున పగుళ్లు ఏర్పడి వాన వచ్చినప్పుడు పగుళ్లవెంట నీరు లీకై రెండు మూడు రోజుల పాటు నీటి చుక్కలు పడుతూ ఉంటాయని, ఇబ్బందికర పరిస్థితుల్లోనే బోధన జరిపిస్తున్నామని ఆమె వాపోయారు. ఇకనైనా అధికారులు స్పందించి మరమ్మతుకు నిధులు కేటాయించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.


వర్షం తడిలోనే కూర్చున్న విద్యార్థులు

మోటారు సైకిల్ అదుపుతప్పి సర్వేయర్ అసిస్టెంట్‌కు గాయాలు

సి.బెళగల్: సి.బెళగల్ మండల పరిధిలోని కొత్తకోట నుంచి గూడూరు వైపు వస్తున్న సర్వేయర్ శంకర్‌మాణిక్యం, అసిస్టెంట్ దస్తగిరి మోటారు సైకిల్ అదుపుతప్పి గాయాలపాలయ్యారు.

స్థానిక కొత్తకోట గ్రామ రైతులు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రమాదంలో సర్వేయర్ అసిస్టెంట్ శంకర్‌మాణిక్యంకు గాయాలయ్యాయని తెలిపారు. కొత్తకోట నుంచి గూడూరు వరకు ప్రమాదాలకు నిలయంగా మారిందని కొత్తకోట, మల్లాపురం గ్రామస్థులు తెలిపారు. ఉన్నతాధికారులు చొరవ తీసుకొని రోడ్డు వేయాలని కొత్తకోట గ్రామస్థులు కోరుతున్నారు.

విద్యార్థి మృతిపై డిప్యూటీ డీఈవో విచారణ

గూడూరు: గూడూరు జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో పరుగు పందెం పోటీల్లో పాల్గొన్న అనంతరం విద్యార్థి దస్తగిరి ఆకస్మిక మృతి పట్ల డిప్యూటీ డీఈవో రాజకుమారి విచారణ జరిపారు. ఫిజికల్ డైరెక్టర్ కృష్ణారెడ్డి నిర్లక్ష్యమే కారణమని తండ్రి అమీర్ బాషా, బంధువులు కూరగాయల చాంద్‌బాషా, డీఈవో రాజకుమారికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. అలాగే ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని కోరారు. శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి తాహెరా సుల్తానా ఆదేశాల మేరకు ఆర్‌ఎంఎస్ డిప్యూటీ డీఈవో రాజకుమారి, మరో అధికారి సర్వేశ్వరరావు గూడూరు జిల్లా పరిషత్ బాలుర పాఠశాలను సందర్శించి విద్యార్థి దస్తగిరి మృతిపై విచారణ జరిపారు. తండ్రి అమీర్‌బాషాతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగభూపాల్‌నాయుడు తమ ఫిజికల్ డైరెక్టర్ కృష్ణారెడ్డి ఉపాధ్యాయులను, సహచర విద్యార్థులను సమగ్రంగా విచారించి లిఖిత పూర్వకంగా నివేదికలు తీసుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఈవో రాజకుమారి మాట్లాడుతూ విద్యార్థి మృతిపై విచారణ నిమిత్తం వచ్చామని తెలిపారు. క్రీడా మైదానాన్ని పరిశీలించామని, పూర్తి నివేదికను డీఈవోకు అందజేస్తామని తెలిపారు. ఆ నివేదికను జిల్లా కలెక్టర్‌కు కూడా సమర్పిస్తామన్నారు. మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వం నుంచి అన్ని విధాలా న్యాయం జరిగేలా చూస్తామని హామీ నిచ్చారు.

ఈ విచారణ కార్యక్రమంలో ఎంఈవో సునీలమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగభూపాల్‌నాయుడు తదితరులు ఉన్నారు.


విద్యార్థులను విచారిస్తున్న డిప్యూటీ డీఈవో రాజకుమారి


డిప్యూటీ డీఈవోకు ఫిర్యాదు చేస్తున్న విద్యార్థి తండ్రి అమీర్‌బాషా

'గొర్రెల సంఘాలకు సబ్సిడీ అందజేయాలి'


ఆందోళన చేస్తున్న గొర్రెల సంఘం నాయకులు

సి.బెళగల్: గొర్రెల సంఘాలకు ప్రభుత్వం నుంచి సబ్సిడీని అందజేయాలని శుక్రవారం గొర్రెల సంఘం నాయకులు రాముడు, నాగరాజు, కిష్టన్న, ఎల్లప్పలు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగరాజు తహసీల్దార్‌తో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 75 శాతం సబ్సిడీ గొర్రెల సంఘాలకు అందజేస్తున్నారని, ఆంధ్రాలో 25 శాతం మాత్రమే సబ్సిడీ ఇస్తున్నారని, దీంతో తీవ్రంగా నష్టపోతున్నామని వాపోయారు.

'గుంతలను తవ్వుకోవాలి'

సి.బెళగల్: ఫారంపాండ్ గుంతలను తవ్వుకోవాలని ఏపీవో కేజీ నాయక్ సూచించారు. మండల పరిధిలోని 12 గ్రామాల్లోని రైతులు తమ పొలాల్లో ఖాళీ భూముల్లో అధిక శాతం ఏటవాలుగా నీరుపారుతున్న ప్రాంతంలో ఫారంపాండ్ గుంతలను తవ్వుకునేందుకు రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ నెంబరుతో టెక్నికల్ అసిస్టెంట్లను సంప్రదించాలని కోరారు.

సబ్‌ట్రెజరీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన డిప్యూటీ డైరెక్టర్


రికార్డులను పరిశీలిస్తున్న డిప్యూటీ డైరెక్టర్ పార్వతి

గూడూరు: గూడూరు సబ్‌ట్రెజరీ కార్యాలయాన్ని జిల్లా ట్రెజరీ డిప్యూటీ డైరెక్టర్ పార్వతి తనిఖీ చేశారు. శుక్రవారం డిప్యూటీ డైరెక్టర్ గూడూరు సబ్‌ట్రెజరీ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సబ్‌ట్రెజరీ పరిధిలో ఉన్న పెండింగ్‌లో ఉన్న మధ్యాహ్న భోజన పథకం బిల్లులన్నీ క్లీయర్ చేశామన్నారు. అలాగే గ్రామ పంచాయతీలకు సంబంధించ ఫ్రీజ్‌లో ఉన్నవి కూడా క్లీయర్ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సబ్‌ట్రెజరీ అధికారిణి నాగవిజయసవిత, సిబ్బంది వీరన్న, తిరుమలతరావు, తులసీబాయి, కామేశ్వరి తదితరులు ఉన్నారు.

'నియోజకవర్గానికి 1,250 ఇళ్లు మంజూరు'

కోసిగి: మంత్రాలయం నియోజకవర్గానికి ఎన్టీఆర్ గృహకల్ప కింద 1,250 ఇళ్లు మంజూరైనట్లు హౌసింగ్ డీఈ సంజీవరాయుడు పేర్కొన్నారు. శుక్రవారం కోసిగిలో విలేఖరులతో మాట్లాడుతూ ప్రస్తుతం ఎన్నికల కోడ్ ఉన్నందున బిల్లులు మంజూరు చేయలేక పోతున్నామని తెలిపారు. ఎన్నికల కోడ్ అనంతరం యథావిధిగా బిల్లులు చేస్తామన్నారు. అలాగే పెండింగ్‌లో ఉన్న ఇందిరమ్మ బిల్లులు సెప్టెంబర్ మొదటివారం నుంచి ఆన్‌లైన్‌లో మంజూరవుతాయన్నారు. 850 ఇళ్లకు జియోట్యాగింగ్ పూర్తి చేశామన్నారు. త్వరలో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు.


డీఈ సంజీవ రాయుడు

ఆరు బయటే భోజనం

- వంట గదులు నిర్మించక పోవటమే కారణం
- ఎస్‌డబ్ల్యూ పాఠశాల దుస్థితి..

కోసిగి మండలంలో కొన్ని పాఠశాలల్లో వంట గదులు లేక ఆరుబయటే భోజనం వండుతున్నారు. దీంతో దుమ్ము, ధూళి పడి ఆహారం అపరిశుభ్రమవుతోంది. అధికారులు స్పందించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.


ఆరుబయటే వంటలు చేస్తున్న దృశ్యం

కోసిగి: మండలంలోని కొన్ని పాఠశాలల్లో ఆరు బయటే మధ్యాహ్న భోజనాన్ని వండుతున్నారు. అధికారులు వంట గదులు నిర్మించకపోవటమే ఇందుకు కారణంగా లేక అరుబయటే వంటలు చేస్తున్నారు. దీంతో విద్యార్థులకు వండించే భోజనంలో దుమ్ము, ధూళీ పడే అవకాశముంది. అలాగే వంట ఏజెన్సీ నిర్వాహకులు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో 43పాఠశాలలు ఉన్నాయి. 10,772మంది విద్యార్థులు విద్య అభ్య సిస్తున్నారు. 43పాఠశాలలకు గాను 24పాఠశాలలకు వంటగదులు లేవు. 40పాఠశాలలకు ప్రహరీ లేదు. మరో 22పాఠశాలల్లో తాగునీటి సౌకర్యం లేదు. 25 పాఠశాలలకు మరుగుదొడ్ల సౌకర్యాలు లేవు. ప్రభుత్వం ప్రతి ఏడాదీ పాఠశాలలకు నిధులు మంజూరు చేస్తున్నా వసతులు కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా కోసిగిలో ఎస్‌డబ్ల్యూ పాఠశాల, బాలికల హైస్కూళ్లకు వంట గదులు లేక రోడ్డుపైనే భోజనం వండి వడ్డించాల్సిన పరిస్థితి నెలకొనింది. ఎస్‌డబ్ల్యూ పాఠశాల వద్ద పక్కనే మురుగు కాలువ ఉండటంతో పాత్రలోకి దుర్వాసన వస్తోంది. దీంతో విద్యార్థు ఆరోగ్యం దెబ్బతినే ప్రమాదం పొంచి వుంది.

ధర్నా చేసినా పట్టించుకోని అధికారులు..

పాఠశాలలో మౌళిక వసతులు కల్పించాలని ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు పలుమార్లు ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించారు. విద్యాశాఖ అధికారులకు వినతిపత్రాలు కూడా సమర్పించారు. అయితే అధికారలు నిర్లక్ష్యంగా వహిస్తున్నారని ఆరోపణలున్నాయి. కొన్ని పాఠశాలలకు మధ్యాహ్న భోజన సమయంలో కూర్చొని తినేందుకు కూడా సౌకర్యాలు లేవు, దీంతో ఆరుబయటే భోజనం చేయాల్సిన పరిస్థితులు ఉన్నాయి. ఇప్పటికైనా విద్యాధికారులు పాఠశాలలకు నిధులు మంజూరు చేసి గదులు నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

పదేళ్ల నుంచి ఆరుబయటే వంటలు చేస్తున్నారు



ఎస్‌డబ్ల్యూ పాఠశా లలో ప్రధాన రహదారిపై మురుగు కాలువ పక్కనే వంటలు చేస్తున్నారు. పాత్రలోకి దుమ్ము, దూళీ చేరుతోం ది. ఈ ఆహారం తిని విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారు. అధికారులు వంట గదులు నిర్మించాలి.

- నాగరాజు, ఎస్‌ఎఫ్‌ఐ నాయకుడు

ప్రతిపాదనలు పంపాం



వంట గదులు నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపాం. నిధులు వెచ్చిన వెంటనే వంటగదులు నిర్మిస్తాం. పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తాం.

- ఆంజనేయులు, ఎంఈవో కోసిగి

ఉరుకుంద ఈరన్న ఆదాయం రూ. 23.14లక్షలు


హుండీని లెక్కిస్తున్న దృశ్యం

కౌతాళం: ఉరుకుంద ఈరన్న ఆలయ హుండీని శుక్రవారం బందోబస్తు మధ్య స్థానిక కాలక్షేప మండపంలో లెక్కించారు. భక్తులు స్వామికి నగదు రూపంలో రూ. 23,14,882లు, బంగారం 23గ్రా, వెండి 8.6కిలోలను కానుకలుగా సమర్పించారు. పాలక మండలి చైర్మన్ చెన్నబసప్ప, ఈవో మల్లికార్జున ప్రసాద్, దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ రంగనాథం, పర్యవేక్షకుడు మల్లికార్జున, వెంకటేశ్వరరావు సిబ్బంది పాల్గొన్నారు.

'సంపద సృష్టితో పంచాయతీల అభివృద్ధి'

కోసిగి: సంపద సృష్టి కేంద్రాలతో పంచాయతీలు అభివృద్ధి చెందుతాయని ఎంపీడీవో వరలక్ష్మీ పేర్కొన్నారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో సమావేశమయ్యారు. చింతకుంట, ఐరన్‌గల్, సజ్జలగుడ్డం, కందుకూరు గ్రామాల్లో సంపద సృష్టి కేంద్రాల నిర్మాణపనులు జరుగుతున్నట్లు తెలిపారు. వీటి ద్వారా గ్రామాల్లోని చెత్తా, చెదారాన్ని పొగుచేసి పొలాల్లో ఎరువుగా ఉపయోగిస్తామన్నారు. రైతులకు విక్రయించడం ద్వారా పంచాయతీకి ఆదాయం వస్తుందని గ్రామాలు కూడా పరిశుభ్రంగా ఉంటాయన్నారు. ఈవోపీఆర్డీ అయ్యన్న, ఏఈ యుగంధర్‌రెడ్డి, ఈసీ యశోధరరావు పాల్గొన్నారు.

'వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకోండి'


ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, విద్యార్థినులు

మంత్రాలయం రూరల్: మండలంలోని వగరూరు గ్రామంలో ఈవోఆర్డీ మల్లికార్జున ఆధ్వర్యంలో అధికారులు, విద్యార్థులతో కలిసి ఇంటింటికి మరుగుదొడ్డి నిర్మించుకోవాలని ర్యాలీ నిర్వహించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మురుగు కాలువలను శుభ్రపరచాలన్నారు. బహిరంగ మలవిసర్జన చేయడం వల్ల రోగాలు ప్రబలుతాయని తెలిపారు. సర్పంచ్, హెచ్ఎంలు పంచాయతీ కార్యదర్శి తబిత విద్యార్థులు ఉన్నారు.

ఉపాధి పనుల తనిఖీపై శిక్షణ


శిక్షణ ఇస్తున్న ఎస్ఆర్‌పీ రామచంద్రారెడ్డి

పెద్దకడుబూరు: గత ఏడాది ఫిబ్రవరి నుంచి ఈ ఏడాది ఫిబ్రవరి వరకు మండలంలో సామాజిక తనిఖీపై ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం శిక్షణ నిర్వహించారు. ఎస్ఆర్‌పీ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రధానంగా సమాచార హక్కు చట్టం, ఉపాధి హామీ పనుల గురించి శిక్షణ ఇస్తున్నామన్నారు. మండలంలో మొత్తం రూ.5,24,51,205ల నిధులు ఉపాధి పనులకు ప్రభుత్వం వెచ్చించిందన్నారు. పంచాయతీ రాజ్ పనులు, ఫించన్లు, వెలుగు పథకం ద్వారా పంపిణీ చేసే స్కాలర్‌షిప్స్, బీమా క్లైయిమ్‌లపై తనిఖీలు చేయాలని సూచించారు.

● ఆర్డీఎస్‌కు జలకళ



మండల పరిధిలోని అగసనూరు గ్రామ సమీపాన రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ జలకళ సంతరించుకుంది. రెండు రోజుల క్రితం కర్ణాకటలో కురిసిన వర్షాలకు ఎగువ నుంచి వర్షపు నీరు ఆర్డీఎస్‌కు చేరుకుంది. త్వరలో డ్యామ్ నుంచి నీరు విడుదల చేస్తే ఆయకట్టు రైతులు వరినాట్లు వేయడానికి సిద్ధంగా ఉన్నారు. **- కోసిగి రూరల్**

కొద్దిపాటి వర్షానికే చిత్తడిగా బస్టాండ్

కౌతాళం: కొద్దిపాటి చినుకులకే మండల కేంద్రమైన కౌతాళంలోని ఆర్టీసీ బస్టాండ్ చిత్తడిగా మారటంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఆదోని డిపోతో పాటు కర్ణాటకలోని సిరుగుప్ప , బళ్లారి డిపోలకు చెందిన బస్సులు కౌతాళం మీదుగానే రాకపోకలు సాగిస్తున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు ప్రాంగణమంతా వర్షపు నీరు నిల్వ ఉండటంతో ఇబ్బందులు తప్పడం లేదు. గతంలోనే బస్టాండ్ ప్రాంగణంలో సీసీ ప్లాట్‌ఫారమ్‌ను నిర్మించాలని పలుమార్లు అధికారులకు, పాలకులకు విన్నవించుకున్నా ప్రయోజనం లేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి ప్రాంగణాన్ని బాగుచేయాలని కోరుతున్నారు.


బస్టాండ్‌లో నిలిచిన వర్షపు నీరు

గులాబీ పురుగు పట్ల అప్రమత్తంగా ఉండాలి : శాస్త్రవేత్తలు

- లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకోవాలని సూచన

కౌతాళం: పత్తి పంటకు గులాబీ రంగు పురుగు వ్యాధి వ్యాపించే అవకాశాలు ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త నరసింహులు, వ్యవసాయ శాఖ ఏడీఏ చెంగళరాయుడు సూచించారు. శుక్రవారం కౌతాళం, బదినెహాల్, ఉప్పరహాల్, రౌడూరు, ఎరిగేరి గ్రామాల్లోని పత్తి పంటలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఆదోని డివిజన్‌లో రైతులు 54వేల హెక్టార్లలో పత్తి పంటను సాగు చేశారన్నారు. పత్తికి గులాబీరంగు పురుగు వ్యాపించే అవకాశం ఉన్నందున తగిన జాగ్రత్తలు వహించా లన్నారు. ఈ వ్యాధి పంట పూతదశలో 40 నుంచి 90రోజుల వ్యవధి కాలంలో వ్యాపిస్తుందని, పత్తి కాయలకు రంధ్రాలు పడటం ఈ వ్యాధి లక్షణమన్నారు. ఈ వ్యాధిని నివారించడానికి ఎకరాకు 4నుంచి 8 వరకు లింగాకర్షణ బుట్టలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.

అంతేకాక తగిన మోతాదులో మందులను పిచికారీ చేయాలన్నారు. ఒక లీటరు నీటికి 5ఎంఎల్ చెప్పున వేపనూనెను పిచికారి చేసుకోవాలన్నారు. ఆదోని డివిజన్‌లో పత్తి పంటనే ప్రధానంగా రైతులు సాగు చేశార న్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ బీటీఎం నరసింహులు పాల్గొన్నారు.


పత్తి పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తల బృందం

'మాల మృత వీరుల ఆశయ సాధనకు పాటుపడాలి'

నందికొట్కూరు రూరల్: ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించి ప్రాణాలు కోల్పోయిన మాల మృత వీరుల ఆశయ సాధనకు పాటుపడాలని మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జయరాముడు కోరారు. స్థానిక మాలమహానాడు కార్యాలయంలో శుక్రవారం మృత వీరుల సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హక్కుల కోసం కలిసికట్టుగా పని చేయాలన్నారు. కార్యక్రమంలో మాల మహానాడు తాలూకా అధ్యక్షుడు అచ్చన్న, డివిజన్ కార్యదర్శి శివప్రసాద్, నాయకులు ధర్మ, రాజు పాల్గొన్నారు.

ఘనంగా ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు


కృష్ణవేణి పాఠశాలలో ఉట్టి కొడుతున్న దృశ్యం

నందికొట్కూరు టౌన్: పట్టణంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో, ఏవీఆర్ పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కృష్ణవేణి పాఠశాలలో నిర్వహించిన వేడుకలకు ఆత్మకూరు డీఎస్పీ సుప్రజ, నందికొట్కూరు సీఐ వెంకటరమణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం నాయకత్వ లక్షణాలు, నాయకుడి విధులను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో ఎంపికైన విద్యార్థులను డీఎస్పీ సుప్రజ అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించాలన్నారు. విద్యార్థి దశలో కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని తెలిపారు. అనంతరం విద్యార్థులు శ్రీకృష్ణుడి వేషధారణ, గోపికలతో శ్రీకృష్ణుడు ఉట్టిని కొట్టే సన్నివేశాలు అందరిని ఆకట్టుకున్నాయి. శ్రీకృష్ణుడి చిలిపి సన్నివేశాలు, పాటలకు గోపికలు వేసిన నృత్యాలు అలరించాయి. ఏవీఆర్ పాఠశాలలో శ్రీకృష్ణుడి వేషాధారణతో చేసిన డ్యాన్సులు తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐలు సుబ్రహ్మణ్యం, శివాంజల్, పాఠశాల ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, డైరెక్టర్ శ్రీదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


ఏవీఆర్ పాఠశాలలో నృత్యం చేస్తున్న చిన్నారులు

'సమరయోధుల ఆశయాలను కాపాడాలి'


పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న నిర్వహిస్తున్న విద్యార్థులు

నందికొట్కూరు టౌన్: స్వాతంత్ర్య సమర యోధుల ఆశయాలను కాపాడాలని ఆవాజ్ కమిటీ జిల్లా కార్యదర్శి అబుబక్కర్ అన్నారు. శుక్రవారం పట్టణంలో ముందస్తు స్వాతంత్ర్య వేడుకలను నిర్వహించారు. కొత్త బస్టాండ్ నుంచి జైకిసాన్ పార్కు వరకు స్వాతంత్ర్య సమర యోధుల వేషధారణతో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. అనంతరం జైకిసాన్ పార్కులో సమావేశాన్ని నిర్వహించారు. చిన్నారులకు సమరయోధుల వేషధారణలతో నాటకాలు వేయించారు. ఈ కార్యక్రమానికి పట్టణంలోని ప్రజా సంఘాల నాయకులు, అన్నిమతాల మతపెద్దలు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవాన్ని దేశంలో కులమతాలకు అతీతంగా జరుపుకునే ఏకైక పండుగ అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పెద్దలు అల్వాల రామ్మూర్తి, భీమిశెట్టి నాగయ్య, ముఫ్తీఅబ్దుల్ రహిమాన్, ప్రజాసంఘాల నాయకులు వెంకటేశ్వర్లు, రఘురామమూర్తి, భాస్కరరెడ్డి, తాటికొండ నారాయణ, ఆవాజ్ కమిటీ సభ్యులు సలాంఖాన్ పాల్గొన్నారు.

'సంత మార్కెట్ షెడ్లకు మరమ్మతు చేయించాలి'

జూపాడుబంగ్లా: సంతమార్కెట్ కోసం నిర్మించిన షెడ్లను మరమ్మతు వేయించాలని సీపీఐ తాలూకా సహాయ కార్యదర్శి రమేష్ బాబు డిమాండ్ చేశారు. జూపాడుబంగ్లాలో సంతమార్కెట్ షెడ్లను సీపీఐ నాయకులు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రమేష్‌బాబు మాట్లాడుతూ సంతమార్కెట్ షెడ్లు మరమ్మతుకు నోచుకోకపోవడంతో సంతను గ్రామపంచాయతీ ముందు, వెనక భాగంలో నిర్వహిస్తున్నారన్నారు. వర్షం కురిస్తే సంత మార్కెట్ అంతా చిత్తడిచిత్తడి మారి వాన నీటిలోనే కూరగాయల వ్యాపారం చేసుకోవాల్సి వస్తుందన్నారు. అధికారులు స్పందించి సంతమార్కెట్ కోసం నిర్మించిన షెడ్లను ఉపయోగంలోకి తెచ్చి సంతను షెడ్లల్లో నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథం, రవి, రాజు పాల్గొన్నారు.


షెడ్లను పరిశీలిస్తున్న సీపీఐ నాయకులు

కౌలు రైతులకు గుర్తింపు ఏదీ?

అందని కార్డులు
మంజూరు కాని బ్యాంకు రుణాలు

నందికొట్కూరు రూరల్: కౌలు రైతులను గుర్తించడంలో ప్రభుత్వం చిన్నచూపు చూస్తోంది. ఖరీఫ్ ప్రారంభమై మూడు నెలలు కావస్తున్నా గుర్తింపు కార్డులు జారీ చేయలేదు. బ్యాంకు రుణాలు అందడం లేదు. కౌలు రైతులు కష్టనష్టాలను, ప్రకృతి విపత్తులను ఎదురించి ముందుకు సాగుతున్నారు. జిల్లాలో గతేడాది ఇచ్చిన 19,950 కౌలు పత్రాలను ఈ ఏడాది క్రమబద్ధీకరించాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఖరీఫ్ ప్రారంభమై మూడు నెలలు కావస్తున్నా ఇప్పటి వరకు 44శాతం మందికి కూడ కౌలు పత్రాలను జారీ చేయలేదు. ఇంక ఎప్పుడు ఇస్తారోనని ఎదురు చూస్తున్నారు. అంతేగాక ఈ ఏడాది 42,976 మంది కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటి వరకు కేవలం 13,053మందికి మాత్రమే గుర్తింపు కార్డులు ఇచ్చారు. నందికొట్కూరు సబ్‌డివిజన్ పరిధిలో ఇప్పటి వరకు 1,065మంది కౌలు రైతులను గుర్తించారు. రెవెన్యూ అధికారులు పత్రాలు జారీ చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. కౌలు పత్రాలను అందుకున్న రైతులు రుణం కోసం బ్యాంకులకు వెళితే అధికారులు మొండిచేయి చూపుతున్నారు.

గుర్తింపు పత్రాలతో ప్రయోజనాలు..

ప్రభుత్వం అందజేసే కౌలు రైతుల గుర్తింపు పత్రాలతో బ్యాంకు రుణాలతోపాటు రాయితీ విత్తనాలు పొందవచ్చు. యంత్ర పరికరాలు తీసుకునే అవకాశం ఉంటుంది. పంటల బీమాతో పాటు ప్రకృతి వైపరీత్యాలకు పంట నష్టపోతే పరిహారం పొందే అవకాశం కలదు. ఇందు కోసం రూ.10 చెల్లించాలి. గ్రామాల్లో సభలు నిర్వహించి బ్యాంకు, రెవెన్యూ అధికారులు కౌలు రైతులను ఎంపిక చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. నామమాత్రంగా గ్రామసభలను నిర్వహించి జాబితాలను రూపొందించారు. అధికారుల్లో సమన్వయం లోపించడం వలన కౌలు రైతుల పరిస్థితి దయనీయంగా మారింది.


పొలంలో సేద్యం చేస్తున్న కౌలు రైతు

అందని బ్యాంకు రుణాలు..

గుర్తింపు పత్రాలు జారీ చేసినప్పటికీ బ్యాంకులు రుణాలు మంజూరు చేయడం లేదు. పెట్టుబడి కోసం కౌలు రైతులు ప్రైవేటు వ్యాపారుల వద్ద అధిక వడ్డీకి అప్పులు చేస్తున్నారు. వరుసగా అనావృష్టి పరిస్థితులు నెలకొనడంతో కౌలు రైతులు చేసిన అప్పులు తీర్చలేని పరిస్థితిలో ఉన్నారు. ప్రభుత్వం చెబుతున్నది ఒక్కటి, క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితులు అందుకు భిన్నంగా మారింది. దీంతో కౌలు రైతులకు భరోసా లేకుండా పోయింది. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకుని కౌలు రైతులకు బ్యాంకుల నుంచి రుణాలు మంజూరు చేసి ఆదుకోవాలని కోరుతున్నారు.

కౌలు పత్రం ఇచ్చినా రుణం లేదు
- రాజు, కౌలు రైతు

రెండేళ్లుగా కౌలు రైతులకు గుర్తింపు పత్రాలు ఇచ్చారు. బ్యాంకు అధికారులు రుణాలు ఇవ్వడం లేదు. పంటల సాగు, పెట్టుబడుల కోసం వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు అప్పులు చేశాం. అప్పులపై వడ్డీభారం పెరిగి, పంటలు సక్రమంగా పండకపోవడంతో కౌలు చెల్లించలేక, అప్పులు తీర్చలేని పరిస్థితి ఏర్పడింది.

ఉపాధి రోడ్లను పరిశీలించిన క్వాలిటీ కంట్రోల్ డీఈ


తంగడంచలో ఉపాధి రోడ్డును పరిశీలిస్తున్న క్వాలిటీ కంట్రోల్ అధికారులు

జూపాడుబంగ్లా: మండలంలో ఉపాధి పథకం కింద నిర్మించిన రోడ్లను క్వాలిటీ కంట్రోల్ డీఈ గంగాధర్ శుక్రవారం పరిశీలించారు. ఉపాధి హామీ పథకంలో మండలంలో రూ.30లక్షలతో తంగడంచ, పి.లింగాపురం, జూపాడుబంగ్లా, మండ్లెం, భాస్కరాపురం, తాటిపాడు, పోతులపాడు గ్రామాల్లో రోడ్లను వేశారు. పనులు చేసి మూడు నెలలు గడిచినా బిల్లులు మంజూరు కాలేదు. ప్రభుత్వం క్వాలిటీ కంట్రోల్ అధికారులు నాణ్యతను పరిశీలించి నివేదికలు ఇచ్చిన తరువాతనే బిల్లులు చేస్తామని ప్రకటించింది. దీంతో క్వాలిటీ కంట్రోల్ అధికారులు రోడ్ల నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈ గంగాధర్ మాట్లాడుతూ రోడ్లను పరిశీలించి నాణ్యతను ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు.

కస్తూర్బా పాఠశాల తనిఖీ

జూపాడుబంగ్లా: జూపాడుబంగ్లా కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను ఎంఈవో శ్రీనివాసులు శుక్రవారం తనిఖీ చేశారు. తరగతి గదుల్లో విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షించారు. పాఠశాలలో ఇబ్బందులు ఉంటే తమతో చెప్పాలని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. బాలికలకు మెనూ ప్రకారం భోజనం అందించాలని, ప్రతి నెల ఇస్తున్న కాస్మోటిక్ చార్జీలను సక్రమంగా అందజేయాలని ఎస్‌వో యశోదమ్మ ఆదేశించారు.


విద్యార్థినులను వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఎంఈవో శ్రీనివాసులు

దోమల మందు పిచికారీ

పగిడ్యాల: మండలంలోని ఎం.గణపురం గ్రామంలో ఈవోఆర్డీ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం దోమల మందును పిచికారీ చేశారు. వర్షాకాలంలో ప్రజలు అంటు వ్యాధులకు గురి కాకుండా మురుగు కాలువలను శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లారు. అలాగే గ్రామంలోని ఓవర్‌హెడ్ ట్యాంకు, జీఎల్ఎస్ఆర్ ట్యాంకులను శుభ్రం చేశారు. ట్యాంకుల చుట్టూ ఉన్న మురుగు, చెత్తచెదారాన్ని తొలగించారు. ప్రజలు రోగాల బారిన పడకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడంతోపాటు దోమతెరలను వాడాలని, కాచి వడబోసిన నీటిని తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాధకళ్యాణి, పంచాయతీ కార్యదర్శి నూరుల్లా ఉన్నారు.

'నేడు ఏఐఎస్ఎఫ్ వార్షికోత్సవం'

నందికొట్కూరు రూరల్: పట్టణంలో శనివారం ఏఐఎస్ఎఫ్ 82వ వార్షికోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాసులు తెలిపారు. స్వాతంత్ర్యం మా జన్మహక్కు అనే నినాదంతో 1936లో లక్నో నగరంలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం ఆవిర్భవించిందన్నారు. విద్యారంగ పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తుందన్నారు. వార్షికోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరిస్తున్నట్లు తెలిపారు.

'బీజేపీని విమర్శించే అర్హత కాంగ్రెస్‌కు లేదు'

గోస్పాడు: ప్రత్యేక హోదా విషయంలో బీజేపీని విమర్శించే అర్హత కాంగ్రెస్ పార్టీకి లేదని మండల బీజేపీ అధ్యక్షుడు శ్రీదర్ అన్నారు. మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రఘువీరారెడ్డి బీజేపీపై చేసిన ఆరోపణలను ఖండిస్తున్నామన్నారు. పద్ధతి ప్రకారం రాష్ట్ర విభజన జరగలేదని, హోదా అంశాన్ని చట్టంలో చేర్చకుండా కాంగ్రెస్ పార్టీ ఏపీకి అన్యాయం చేసిందన్నారు.

14 నుంచి నాగేశ్వరస్వామి ఉత్సవాలు




అధునాతనంగా తయారైన నాగేశ్వర ఆలయం, ప్రత్యేక అలంకరణలో ఆలయ మంటపం

పాణ్యం: మండలంలోని అనుపూరులో ఈ నెల 14 నుంచి 16 వరకు నాగేశ్వరస్వామి మహోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకుడు నాగపుల్లయ్య శర్మ తెలిపారు. రూ.30 లక్షల నిధులతో ఆలయాన్ని మరింత ఆకర్షణీయంగా పునరుద్ధరించామని పేర్కొన్నారు. 15వ శతాబ్ధంలో నిర్మించిన ఈ ఆలయాన్ని అధునాతనంగా తీర్చిదిద్దామన్నారు. పునరుద్ధరణలో శివలింగం బయట పడటంతో ప్రత్యేక ఆలయం నిర్మించామని తెలిపారు. ధ్వజ, విఘ్నేశ్వర, వాల్మీకి, నంది, పరమేశ్వర, రాధాకృష్ణ, నాగ ప్రతిష్ఠలను చేపట్టామన్నారు. గుంటూరుకు చెందిన గూడూరు నాగేశ్వరశర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ఠా కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.

15న రాష్ట్రస్థాయి భజన పోటీలు

15వ తేదీన రాష్ట్రస్థాయి భజన పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విజేతలకు రూ.15 వేల నుంచి రూ.లక్ష వరకు బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు.

రాయలసీమ ప్రాజెక్టులపై పాలకుల నిర్లక్ష్యం: బొజ్జా



వీధిమూల ప్రదర్శనలో మాట్లాడుతున్న బొజ్జా

నంద్యాల టౌన్: రాయలసీమ ప్రాజెక్టులపై పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డి విమర్శించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద వీధిమూల పదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బొజ్జా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ కేసీ కెనాల్ పరిరక్షణకు గుండ్రేవుల నిర్మాణం, రాయలసీమ ప్రాంతానికి నీరు సక్రమంగా రావటానికి అవసరమైన సిద్ధేశ్వరం అలుగు నిర్మాణం, పట్టిసీమ నిర్మాణం ద్వారా మిగిలిన నీటిని రాయలసీమకు అందించటానికి చట్టబద్ధత కల్పించాలని కోరారు. రాయల సీమకు ద్రోహం జరుగుతున్నా ప్రతిపక్షం పట్టించుకోకపోవడంపై విమర్శించారు. రాయలసీమకు జరుగుతున్న సాగునీటి ద్రోహానికి అధికార, ప్రతిపక్ష పార్టీలు కారణ మని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైఎన్ రెడ్డి, రామచంద్రారెడ్డి, రామిరెడ్డి పాల్గొన్నారు.

చంద్రబాబు దృష్టిలో మేనిఫెస్టో చిత్తు కాగితం

జగన్ సీఎం కావడం పగటి కల ● పీసీసీ ఉపాధ్యక్షుడు తులసిరెడ్డి



మాట్లాడుతున్న తులసిరెడ్డి

నంద్యాల (ఎడ్యుకేషన్): రాజకీయ పార్టీలకు ఒక పవిత్ర గ్రంథం లాంటిదైన ఎన్నికల మేనిఫెస్టో చంద్రబాబు దృష్టిలో మాత్రం చిత్తు కాగితమని మాజీ రాజ్యసభ సభ్యుడు, పీసీసీ ఉపాధ్యక్షుడు నర్రెడ్డి తులసిరెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ 2014 ఎన్నికల సమయంలో చంద్రబాబు ఎన్నికల మేనిఫెస్టోలో 600 హామీలను ఇచ్చారని, ఈ మూడున్నర సంవత్సరాల కాలంలో కేవలం 12 హామీలనే అమలు చేశారని విమర్శించారు. ప్రధాన హామీలైన రైతు రుణమాఫీ, డ్వాక్రా మహిళల రుణమాఫీ, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి, స్వామినాథన్ కమిషన్ తదితర హామీల అమలులో టీడీపీ విఫలమైందన్నారు. ప్రతిపక్ష నేత జగన్ సీఎం కావడం పగటి కల అని, జగన్ అమలు చేస్తానన్న నవరత్నాలు పథకాలు కాంగ్రెస్ పాలనలో అమలైనవేనని ఎద్దేవా చేశారు. రాష్ట్ర, నంద్యాల అభివృద్ధి ఒక్క కాంగ్రెస్ పార్టీలోనే సాధ్యమని ఆయన చెప్పారు. కేవలం ఉప ఎన్నికల నేపథ్యంలో టీడీపీ, వైసీపీలు అభివృద్ధి అంటూ డ్రామాలు ఆడుతున్నాయని ఆరోపించారు.

ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి బంగా గౌతమ్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మిరెడ్డి, నెల్లూరు మాజీ జడ్పీ చైర్మన్ చందల్‌బాబుయాదవ్, సీహెచ్ మోహన్ గాంధీ, రాజగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోండి

● కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: డీఎస్పీ చక్రవర్తి



దీబగుంట్లలో పరేడ్ చేస్తున్న పోలీసులు

గోస్పాడు: నంద్యాల ఉప ఎన్నికల నేపథ్యంలో మండలంలోని ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని ఆళ్లగడ్డ డీఎస్పీ చక్రవర్తి అన్నారు. శుక్రవారం దీబగుంట్ల గ్రామంలో పోలీస్ పరేడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల కోడ్‌ను ఎవరు ఉల్లంఘించినా చర్యలు తప్పవన్నారు. ఓటర్లను భయాందోళనకు గురి చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు అందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో శిరివెళ్ల సీఐ యుగంధర్‌బాబు, ఎస్ఐలు నరేష్, రమేష్, హనుమంతు, సుధాకర్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

శిల్పాకు ఓటమి తప్పదు

● మంత్రులు కాల్వ, ఆదినారాయణరెడ్డి ● దీబగుంట్లలో విస్తృత ప్రచారం



ప్రచారం చేస్తున్న మంత్రులు

గోస్పాడు: నంద్యాల ఉప ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డికి ఓటమి తప్పదని మంత్రులు కాల్వ శ్రీనివాసులు, ఆది నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం దీబగుంట్లలో ఎమ్మెల్యేలు ఎస్వీ మోహన్‌రెడ్డి, ఆమంచి కృష్ణమోహన్, మండల టీడీపీ నాయకులు శీలం భాస్కర్‌రెడ్డి, ఈశ్వర్ రెడ్డిలతో కలిసి మంత్రులు ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అభివృద్ధి చేస్తున్న టీడీపీకే ఓటు వేయాలని కోరారు. ఎమ్మెల్యే పదవి కోసం పార్టీ మారిన శిల్పా మోహన్‌రెడ్డిని ఓడించాలన్నారు.

ఆర్ఎస్ రోడ్డులో టీడీపీ ప్రచారం



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కొండారెడ్డి

నంద్యాల: నంద్యాల రైల్వే స్టేషన్ రోడ్డులో కౌన్సిలర్ ముడియం కొండారెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ టీడీపీ కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. దాదాపు 500 మందితో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'ప్రభుత్వం ఉచితంగా విత్తనాలు ఇవ్వాలి'

మద్దికెర: మండలంలో ఈ ఏడాది వర్షాభావం వల్ల ఖరీఫ్‌లో సాగుచేసిన పంటలు ఎండిపోయాయని ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసుకోవడానికి ఉచితంగా విత్తనాలు ఇవ్వాలని సీపీఐ మండల కార్యదర్శి హనుమప్ప, సింగిల్ విండో ఉపాధ్యక్షుడు నాగరాజు కోరారు. శుక్రవారం వారు వ్యవసాయాధికారి కిరణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాభావం వల్ల పంటలు ఎండిపోవడంతో చాలామంది రైతులు ఆశలు వదులుకున్నారన్నారు. మద్దికెరను కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా వ్యవసాయాధికారి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ఈవిషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం

- టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు సాంబశివారెడ్డి
- పత్తికొండలో జగన్ దిష్టిబొమ్మ దహనం


జగన్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న టీడీపీ నాయకులు

పత్తికొండటౌన్: సీఎం చంద్రబాబుపై ప్రతిపక్షనేత జగన్ ప్రజలను రెచ్చగొట్టే రీతిలో అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోమని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు సాంబశివారెడ్డి, టీడీపీ లీగల్‌సెల్ రాష్ట్ర నాయకుడు తిమ్మయ్య చౌదరి హెచ్చరించారు. నంద్యాల ఉప ఎన్నిక సందర్భంగా సీఎం చంద్రబాబును కాల్చిచంపాలంటూ, ఉరితీయాలంటూ జగన్ చేస్తున్న అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శుక్రవారం పత్తికొండలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పట్టణంలో జగన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిపక్ష నేతగా హుందాగా వ్యవహరించాల్సిన జగన్ ఒక ఫ్యాక్షనిస్టులా మతిభ్రమించి సీఎం చంద్రబాబుపైన తీవ్రస్థాయిలో విమర్శలు చేయడం తగదన్నారు. నంద్యాల ఎన్నికలలో వైసీపీ ఓటమి చవిచూస్తామనే ఆ పార్టీ అధినేత జగన్ ఇష్టంవచ్చినట్లు చంద్రబాబుపైన మాట్లాడుతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా కార్యదర్శి నరసింహాచౌదరి, టీడీపీ నాయకులు చెన్నంనాయుడు, పగిడిరాయి వెంకటరాముడు, లెనిన్, బీటీ.గోవిందు, ఎరుకులచెరువు సురేంద్ర, సోమ్లానాయక్, మీరాహుసేన్, నరసింహులు సర్పంచ్ తిప్పన్న, ఎంపీటీసీ బాబాఫక్రుద్దీన్, చిన్నహుల్తి వీరన్న, సింగం శ్రీనివాసులు, ధనుంజయ, శ్రీనివాసులుగౌడ్ పాల్గొన్నారు.

జగన్‌పై కేసు నమోదు చేయాలని సీఐకి వినతిపత్రం

సీఎం చంద్రబాబుపైన అనుచిత వ్యాఖ్యలు చేసిన ప్రతిపక్ష నేత జగన్‌పై సుమోటో కింద కేసు నమోదు చేయాలని తుగ్గలి మాజీ ఎంపీపీ గురుస్వామి, టీడీపీ నాయకులు వెంకటపతి, సోమ్లానాయక్, శ్రీనివాసులుగౌడ్, బీటీ.గోవిందు, వీరన్న సీఐ విక్రమ్ సింహకు వినతిపత్రం అందజేశారు.

వైభవంగా దేవతలకు పూజలు


మద్దమ్మవ్వకు పూజలుచేస్తున్న భక్తులు

మద్దికెర: మద్దికెర గ్రామంలోని ఆయా దేవాలయాల్లో గంగమ్మ, మద్దమ్మ, పెద్దమ్మవ్వ దేవతలకు వైభవంగా పూజలు జరిగాయి. శుక్రవారం మద్దికెరలోని మద్దమ్మ దేవాలయంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ఆకులపూజ, అభిషేకం చేశారు. అలాగే పెద్దమ్మవ్వగుడి దగ్గర భక్తులు గంగపూజ నిర్వహించారు. అలాగే పెద్దమసీదు దగ్గర నిర్వహించిన దేవాలయంలో పెద్దమ్మవ్వకు పూజలు చేశారు. సాయంత్రం అమ్మవారి బోనాలను మేళతాళాలతో బాణాసంచా పేలుస్తూ గ్రామ వీధుల గుండా ఊరేగించారు. ఆయా దేవాలయాల్లో నిర్వాహకులు అన్నదానం చేశారు. రాత్రి ఆయా దేవాలయాల్లో భక్తు లు భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఒకే రోజు మూడు ప్రాంతాల్లో పూజలు నిర్వహించడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

వైభవంగా ధ్వజ స్తంభ ప్రతిష్ఠ


ధ్వజ స్తంభాన్ని ప్రతిష్ఠిస్తున్న దృశ్యం

దేవనకొండ: మండలంలోని వెలమకూరు గ్రామంలో శుక్రవారం అభయాంజనేయస్వామి ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమం వైభవంగా జరిగింది. శుక్రవారం స్వామివారి ఆలయంలో ఉదయం ప్రాంతఃకాలం పూజ, దీక్షాహోమం, విగ్రహాలకు అభిషేకం, మంగళహారతి, సాయంత్రం యంత్ర, ధ్వజస్తంభ ప్రతిష్ట నిర్వహించారు. శనివారం ఉదయం అభయాంజనేయస్వామి శిఖర కలశ ప్రతిష్ఠ, నవగ్రహ దేవతల యంత్ర విగ్రహ ప్రతిష్ఠలు, పూర్ణాహుతి కార్యక్రమాలు, మధ్యాహ్నం లక్ష్మివెంకటేశ్వరస్వామి కల్యాణాన్ని నిర్వహించనున్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు గ్రామస్థులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయాలి: సీపీఐ


ఏడీఈకు వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

పత్తికొండటౌన్: పట్టణంలోని దిద్దుసేను కాలనీలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయాలని సీపీఐ పట్టణ కార్యదర్శి సురేంద్రకుమార్, సహాయ కార్యదర్శి నెట్టికంతయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఏడీఈ రంగయ్యకు సీపీఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్న దిద్దుసేను కాలనీలో సుమారు 100 కుటుంబాలకు పైగా ఉన్నారన్నారు. కాలనీలో లోవోల్టేజీ సమస్య, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని ఎన్నోమార్లు అధికారులకు విన్నవించినా ఫలితంలేదన్నారు. విద్యుత్ శాఖాధికారులు స్పందించి కాలనీలో ట్రాన్స్‌ఫార్మర్‌ను, విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో కాలనీవాసులు ఇంతియాజ్, ఓబులేసు, బాషా, నాగేష్, గోవిందు, ప్రతాప్, హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ కోతలు

మద్దికెర: మద్దికెర, తుగ్గలి మండలాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు శనివారం విద్యుత్ కోతలు ఉంటాయని ఏఈ డేవిడ్ తెలిపారు. శుక్రవారం విలేఖర్లతో మాట్లాడుతూ తుగ్గలి, మద్దికెర సబ్‌స్టేషన్ల పరిధిలో గల గృహాలకు వ్యవసాయ తోటలకు పూర్తిగా విద్యుత్ తొలగిస్తామని తెలిపారు.

విద్యార్థులకు యూనిఫాం పంపిణీ

మద్దికెర: మద్దికెర గ్రామంలోని ప్రభుత్వ పేట పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ప్రభుత్వం మంజూరు చేసిన యూనిఫాంను మండల విద్యాధికారి రంగస్వామి పంపిణీ చేశారు. శుక్రవారం ప్రభుత్వ పేట పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఈవో మాట్లాడుతూ ప్రభుత్వం మండలంలోని అన్ని పాఠశాలలో 1 నుంచి 8వ తరగతి వరకు చదివే విద్యార్థులకు రెండు జతల యూనిఫాం అందించామని తెలిపారు. ఉపాధ్యాయులు రవిబాబు, నాగరాజు పాల్గొన్నారు.

'శ్మశానవాటిక పనులకు నాణ్యమైన మట్టిని వేయాలి'

తుగ్గలి: మండలంలో వివిధ గ్రామాల్లో ఉన్న శ్మశానవాటికల మరమ్మతు పనుల్లో నాణ్యమైన మట్టివేయాలని ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ అన్నారు. శుక్రవారం మండలంలో ని అమినాబాద్‌లో శ్మశానవాటిక పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ శ్మశానవాటికలో గుంతలు పూడ్చడానికి తోలిన మట్టి సరైనది కాదన్నారు.

'రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం'

మద్దికెర: రాష్ట్రాభివృద్ధి సీఎం చంద్రబాబుతోనే సాధ్యమని జిల్లా టీడీపీ కార్యదర్శి రాజన్నయాదవ్ అన్నారు. శుక్రవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికలో ప్రతిపక్షనేత వైఎస్.జగన్మోహన్‌రెడ్డి చంద్రబాబుపై విమర్శలు చేయడం మంచిపద్ధతి కాదన్నారు. వైఎస్ జగన్ ఎన్ని కలలు కన్నా అధికారంలోకి వచ్చే సూచనలు లేవన్నారు. ముఖ్యమంత్రిని నడిరోడ్డుపై కాల్చాలని చెప్పడం, ఉరితీయాలని మాట్లాడడం చూస్తుంటే ఓ పిచ్చివాడిలా మాట్లాడుతున్నారని అన్నారు. వైఎస్ జగన్ నంద్యాలలో మకాం వేసి, అక్రమంగా సంపాదించిన డబ్బును పంచినా టీడీపీ అభ్యర్థి భూమాబ్రహ్మానందరెడ్డి విజయాన్ని ఎవ్వరూ ఆపలేరన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు గుడి గోపాల్, టైలర్ హరి, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బసవేశ్వరస్వామికి పూజలు


స్వామివారి నైవేద్యం అందజేస్తున్న వేదపండితులు

తుగ్గలి: మండలంలోని జొన్నగిరిలో అంకాలమ్మ, నైలమ్మ, శివుడు దేవాలయాల్లో బసవేశ్వరస్వామి ప్రతిష్ఠ కోసం పూజలు శుక్రవారం ప్రారంభించారు. జొన్నగిరిలో ఈనెల 13న మూడు దేవాలయాల్లో బసవేశ్వరస్వామి ప్రతిష్ఠ చేయనున్నట్లు గ్రామపెద్దలు తెలిపారు. అందులో భాగంగా శ్రీకృష్ణ దేవాలయంలో గణపతి, నవగ్రహ పూజలు నిర్వహించారు. సాయంత్రం యాగం చేశారు. శనివారం విగ్రహాలను గ్రామ వీధుల గుండా ఊరేగించి ఆదివారం ప్రతిష్ఠిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. వీఆర్వో జయరామిరెడ్డి, గోపినాథ్‌శెట్టి, తిమ్మయ్య, హేమ్లానాయక్ పాల్గొన్నారు.

నేడు సింగాపురంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ

దేవనకొండ: మండలంలోని సింగాపురం గ్రామంలో అభయాంజనేయస్వామి ఆలయంలో శిఖర కలశ, ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమాలు శనివారం నిర్వహిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. అందులో భాగంగా శుక్రవారం ఆలయంలో ప్రాంతఃకాల పూజలు, దీక్షా హోమం, యంత్రాలకు, విగ్రహాలకు అభిషేకం, మంగళహారతి, గ్రామోత్సవం నిర్వహించారు. శనివారం ఉదయం శిఖర కలశ, యంత్ర ప్రతిష్ఠ కార్యక్రమాలతోపాటు ధ్వజ స్తంభ ప్రతిష్ఠ, పూర్ణాహుతి, మంగళహారతి నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

రుద్రవరం: మండలంలోని ఆర్.నాగులవరంలో పేకాట స్థావరంపై దాడి చేసి ఐదుగురిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ హనుమంతయ్య తెలిపారు. ఈ దాడిలో ప్రహ్లాదుడు, నాగేంద్ర, బుజ్జి, లక్ష్మీనారాయణ, యేసయ్యలను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పంచాయతీ భవన నిర్మాణ పనుల పరిశీలన


పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న పీఆర్ ఏఈ

దేవనకొండ: మండలంలోని తెర్నేకల్లు గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణ పనులు సర్పంచ్ రాజన్న ఆధ్వర్యంలో చురుకుగా సాగుతున్నాయి. శుక్రవారం పంచాయతీరాజ్ ఏఈ మహబూబ్‌బాషా నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులలో నాణ్యత పాటించాలని, నాణ్యత లేకుంటే బిల్లులను నిలిపివేస్తామన్నారు.

ఆంధ్రజ్యోతి
పత్తికొండ
13
కర్నూలు । శనివారం 12 ఆగస్టు 2017
పత్తికొండ । దేవనకొండ । మద్దికెర । తుగ్గలి

'ప్రభుత్వం ఉచితంగా విత్తనాలు ఇవ్వాలి'

మద్దికెర: మండలంలో ఈ ఏడాది వర్షాభావం వల్ల ఖరీఫ్‌లో సాగుచేసిన పంటలు ఎండిపోయాయని ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసుకోవడానికి ఉచితంగా విత్తనాలు ఇవ్వాలని సీపీఐ మండల కార్యదర్శి హనుమప్ప, సింగిల్ విండో ఉపాధ్యక్షుడు నాగరాజు కోరారు. శుక్రవారం వారు వ్యవసాయాధికారి కిరణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాభావం వల్ల పంటలు ఎండిపోవడంతో చాలామంది రైతులు ఆశలు వదులుకున్నారన్నారు. మద్దికెరను కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా వ్యవసాయాధికారి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ఈవిషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం

- టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు సాంబశివారెడ్డి
- పత్తికొండలో జగన్ దిష్టిబొమ్మ దహనం


జగన్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న టీడీపీ నాయకులు

పత్తికొండటౌన్: సీఎం చంద్రబాబుపై ప్రతిపక్షనేత జగన్ ప్రజలను రెచ్చగొట్టే రీతిలో అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోమని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు సాంబశివారెడ్డి, టీడీపీ లీగల్‌సెల్ రాష్ట్ర నాయకుడు తిమ్మయ్య చౌదరి హెచ్చరించారు. నంద్యాల ఉప ఎన్నిక సందర్భంగా సీఎం చంద్రబాబును కాల్చిచంపాలంటూ, ఉరితీయాలంటూ జగన్ చేస్తున్న అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శుక్రవారం పత్తికొండలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పట్టణంలో జగన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిపక్ష నేతగా హుందాగా వ్యవహరించాల్సిన జగన్ ఒక ఫ్యాక్షనిస్టులా మతిభ్రమించి సీఎం చంద్రబాబుపైన తీవ్రస్థాయిలో విమర్శలు చేయడం తగదన్నారు. నంద్యాల ఎన్నికలలో వైసీపీ ఓటమి చవిచూస్తామనే ఆ పార్టీ అధినేత జగన్ ఇష్టంవచ్చినట్లు చంద్రబాబుపైన మాట్లాడుతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా కార్యదర్శి నరసింహచౌదరి, టీడీపీ నాయకులు చెన్నంనాయుడు, పగిడిరాయి వెంకటరాముడు, లెనిన్, బీటీ.గోవిందు, ఎరుకలచెరువు సురేంద్ర, సోమ్లానాయక్, మీరాహుసేన్, నరసింహులు సర్పంచ్ తిప్పన్న, ఎంపీటీసీ బాబాఫక్రుద్దీన్, చిన్నహుల్తి వీరన్న, సింగం శ్రీనివాసులు, ధనుంజయ, శ్రీనివాసులుగౌడ్ పాల్గొన్నారు.

జగన్‌పై కేసు నమోదు చేయాలని సీఐకి వినతిపత్రం

సీఎం చంద్రబాబుపైన అనుచిత వ్యాఖ్యలు చేసిన ప్రతిపక్ష నేత జగన్‌పై సుమోటో కింద కేసు నమోదు చేయాలని తుగ్గలి మాజీ ఎంపీపీ గురుస్వామి, టీడీపీ నాయకులు వెంకటపతి, సోమ్లానాయక్, శ్రీనివాసులుగౌడ్, బీటీ.గోవిందు, వీరన్న సీఐ విక్రమ్ సింహకు వినతిపత్రం అందజేశారు.

వైభవంగా దేవతలకు పూజలు


మద్దమ్మవ్వకు పూజలుచేస్తున్న భక్తులు

మద్దికెర: మద్దికెర గ్రామంలోని ఆయా దేవాలయాల్లో గంగమ్మ, మద్దమ్మ, పెద్దమ్మవ్వ దేవతలకు వైభవంగా పూజలు జరిగాయి. శుక్రవారం మద్దికెరలోని మద్దమ్మ దేవాలయంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ఆకులపూజ, అభిషేకం చేశారు. అలాగే పెద్దమ్మవ్వగుడి దగ్గర భక్తులు గంగపూజ నిర్వహించారు. అలాగే పెద్దమసీదు దగ్గర నిర్వహించిన దేవాలయంలో పెద్దమ్మవ్వకు పూజలు చేశారు. సాయంత్రం అమ్మవారి బోనాలను మేళతాళాలతో బాణాసంచా పేలుస్తూ గ్రామ వీధుల గుండా ఊరేగించారు. ఆయా దేవాలయాల్లో నిర్వాహకులు అన్నదానం చేశారు. రాత్రి ఆయా దేవాలయాల్లో భక్తు లు భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఒకే రోజు మూడు ప్రాంతాల్లో పూజలు నిర్వహించడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

వైభవంగా ధ్వజ స్తంభ ప్రతిష్ఠ


ధ్వజ స్తంభాన్ని ప్రతిష్టిస్తున్న దృశ్యం

దేవనకొండ: మండలంలోని వెలమకూరు గ్రామంలో శుక్రవారం అభయాంజనేయస్వామి ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమం వైభవంగా జరిగింది. శుక్రవారం స్వామివారి ఆలయంలో ఉదయం ప్రాంతఃకాలం పూజ, దీక్షాహోమం, విగ్రహాలకు అభిషేకం, మంగళహారతి, సాయంత్రం యంత్ర, ధ్వజస్తంభ ప్రతిష్ఠ నిర్వహించారు. శనివారం ఉదయం అభయాంజనేయస్వామి శిఖర కలశ ప్రతిష్ఠ, నవగ్రహ దేవతల యంత్ర విగ్రహ ప్రతిష్ఠలు, పూర్ణాహుతి కార్యక్రమాలు, మధ్యాహ్నం లక్ష్మీవెంకటేశ్వరస్వామి కల్యాణాన్ని నిర్వహించనున్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు గ్రామస్థులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయాలి: సీపీఐ


ఏడీఈకు వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

పత్తికొండటౌన్: పట్టణంలోని దిద్దుసేను కాలనీలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయాలని సీపీఐ పట్టణ కార్యదర్శి సురేంద్రకుమార్, సహాయ కార్యదర్శి నెట్టికంఠయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఏడీఈ రంగయ్యకు సీపీఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్న దిద్దుసేను కాలనీలో సుమారు 100 కుటుంబాలకు పైగా ఉన్నారన్నారు. కాలనీలో లోవోల్టేజీ సమస్య, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని ఎన్నోమార్లు అధికారులకు విన్నవించినా ఫలితంలేదన్నారు. విద్యుత్ శాఖాధికారులు స్పందించి కాలనీలో ట్రాన్స్‌ఫార్మర్‌ను, విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో కాలనీవాసులు ఇంతియాజ్, ఓబులేసు, బాషా, నాగేష్, గోవిందు, ప్రతాప్, హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ కోతలు

మద్దికెర: మద్దికెర, తుగ్గలి మండలాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు శనివారం విద్యుత్ కోతలు ఉంటాయని ఏఈ డేవిడ్ తెలిపారు. శుక్రవారం విలేఖర్లతో మాట్లాడుతూ తుగ్గలి, మద్దికెర సబ్‌స్టేషన్ల పరిధిలో గల గృహాలకు వ్యవసాయ తోటలకు పూర్తిగా విద్యుత్ తొలగిస్తామని తెలిపారు.

విద్యార్థులకు యూనిఫాం పంపిణీ

మద్దికెర: మద్దికెర గ్రామంలోని ప్రభుత్వ పేట పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ప్రభుత్వం మంజూరు చేసిన యూనిఫాంను మండల విద్యాధికారి రంగస్వామి పంపిణీ చేశారు. శుక్రవారం ప్రభుత్వ పేట పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఈవో మాట్లాడుతూ ప్రభుత్వం మండలంలోని అన్ని పాఠశాలలో 1 నుంచి 8వ తరగతి వరకు చదివే విద్యార్థులకు రెండు జతల యూనిఫాం అందించామని తెలిపారు. ఉపాధ్యాయులు రవిబాబు, నాగరాజు పాల్గొన్నారు.

'శ్మశానవాటిక పనులకు నాణ్యమైన మట్టిని వేయాలి'

తుగ్గలి: మండలంలో వివిధ గ్రామాల్లో ఉన్న శ్మశానవాటికల మరమ్మతు పనుల్లో నాణ్యమైన మట్టివేయాలని ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ అన్నారు. శుక్రవారం మండలంలోని అమినాబాద్‌లో శ్మశానవాటిక పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్మశానవాటికలో గుంతలు పూడ్చడానికి తోలిన మట్టి సరైనది కాదన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

రుద్రవరం: మండలంలోని ఆర్.నాగులవరంలో పేకాట స్థావరంపై దాడి చేసి ఐదుగురిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ హనుమంతయ్య తెలిపారు. ఈ దాడిలో ప్రహ్లాదుడు, నాగేంద్ర, బుజ్జి, లక్ష్మీనారాయణ, యేసయ్యలను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఘనంగా బసవేశ్వరస్వామికి పూజలు


స్వామివారి నైవేద్యం అందజేస్తున్న వేదపండితులు

తుగ్గలి: మండలంలోని జొన్నగిరిలో అంకాలమ్మ, నైలమ్మ, శివుడు దేవాలయాల్లో బసవేశ్వరస్వామి ప్రతిష్ఠ కోసం పూజలు శుక్రవారం ప్రారంభించారు. జొన్నగిరిలో ఈనెల 13న మూడు దేవాలయాల్లో బసవేశ్వరస్వామి ప్రతిష్ఠ చేయనున్నట్లు గ్రామపెద్దలు తెలిపారు. అందులో భాగంగా శ్రీకృష్ణ దేవాలయంలో గణపతి, నవగ్రహ పూజలు నిర్వహించారు. సాయంత్రం యాగం చేశారు. శనివారం విగ్రహాలను గ్రామ వీధుల గుండా ఊరేగించి ఆదివారం ప్రతిష్ఠిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. వీఆర్వో జయరామిరెడ్డి, గోపినాథ్‌శెట్టి, తిమ్మయ్య, హేమ్లానాయక్ పాల్గొన్నారు.

నేడు సింగాపురంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ

దేవనకొండ: మండలంలోని సింగాపురం గ్రామంలో అభయాంజనేయస్వామి ఆలయంలో శిఖర కలశ, ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమాలు శనివారం నిర్వహిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. అందులో భాగంగా శుక్రవారం ఆలయంలో ప్రాంతఃకాల పూజలు, దీక్షా హోమం, యంత్రాలకు, విగ్రహాలకు అభిషేకం, మంగళహారతి, గ్రామోత్సవం నిర్వహించారు. శనివారం ఉదయం శిఖర కలశ, యంత్ర ప్రతిష్ఠ కార్యక్రమాలతోపాటు ధ్వజస్తంభ ప్రతిష్ఠ, పూర్ణాహుతి, మంగళహారతి నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

'రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం'

మద్దికెర: రాష్ట్రాభివృద్ధి సీఎం చంద్రబాబుతోనే సాధ్యమని జిల్లా టీడీపీ కార్యదర్శి రాజన్నయాదవ్ అన్నారు. శుక్రవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికలో ప్రతిపక్షనేత వైఎస్.జగన్మోహన్‌రెడ్డి చంద్రబాబుపై విమర్శలు చేయడం మంచిపద్ధతి కాదన్నారు. వైఎస్ జగన్ ఎన్ని కలలు కన్నా అధికారంలోకి వచ్చే సూచనలు లేవన్నారు. ముఖ్యమంత్రిని నడిరోడ్డుపై కాల్చాలని చెప్పడం, ఉరితీయాలని మాట్లాడడం చూస్తుంటే ఓ పిచ్చివాడిలా మాట్లాడుతున్నారని అన్నారు. వైఎస్ జగన్ నంద్యాలలో మకాం వేసి, అక్రమంగా సంపాదించిన డబ్బును పంచినా టీడీపీ అభ్యర్థి భూమాబ్రహ్మానందరెడ్డి విజయాన్ని ఎవ్వరూ ఆపలేరన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు గుడి గోపాల్, టైలర్ హరి, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ భవన నిర్మాణ పనుల పరిశీలన


పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న పీఆర్ ఏఈ

దేవనకొండ: మండలంలోని తెర్నేకల్లు గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణ పనులు సర్పంచ్ రాజన్న ఆధ్వర్యంలో చురుకుగా సాగుతున్నాయి. శుక్రవారం పంచాయతీరాజ్ ఏఈ మహబూబ్‌బాషా నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులలో నాణ్యత పాటించాలని, నాణ్యత లేకుంటే బిల్లులను నిలిపివేస్తామన్నారు.

ఆంధ్రజ్యోతి
ఎమ్మిగనూరు
కర్నూలు ● శనివారం 12 ఆగస్టు 2017
ఎమ్మిగనూరు । నందవరం । గోనెగండ్ల

ఐరన్ దుకాణంలో చోరీ

ఎమ్మిగనూరు టౌన్: పట్టణంలోని కూరగాయాల మార్కెట్ వద్ద ఉన్న లక్ష్మీ ఐరన్ మార్ట్ దుకాణంలో గురువారం ఆర్ధరాత్రి చోరీ జరిగింది. దుకాణ యజమానికి తెలిపిన వివరాల మేరకు దొంగలు దుకాణంలో చొరబడి కంప్యూటర్, ఐరన్ వస్తువులు దొంగిలించారు. ఉదయం దుకాఆనికి వచ్చి చూసిన యజమాని దొంగతనం జరిగిందన్న విషయాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ మేరకు పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నారు. కాగా ఇటీవల పట్టణంలో వరుస దొంగతనాలు జరుగుతుండటంతో ప్రజలు, దుకాణ దారులు భయాందోళనకు గురవుతున్నారు. రాత్రి పూట గస్తీని పెంచాలని వారు కోరుతున్నారు.

పట్టణంలో విషజ్వరాలు


ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారి



- ఇంటికొకరు చొప్పున రోగులు..
- కలుషిత తాగునీరు, పారిశుధ్య లోపమే కారణం
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు

కలుషిత నీరు, పారిశుధ్య నిర్వహణ లోపంతో ఎమ్మిగనూరు పట్టణంలో విష జ్వరాలు ప్రబలాయి. ప్రభుత్వ ఆసుపత్రికి వెళితే వైద్యులు పట్టించు కోవటం లేదని రోగులు ఆరోపిస్తున్నారు. మున్సిపల్ అధికారులు శుద్ధజలాన్ని సరఫరా చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

ఎమ్మిగనూరు టౌన్: పట్టణంలో విష జ్వరాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎస్సీ కాలనీ, టీచర్స్ కాలనీ, సోగనూరు రోడ్డు, ఎంబీ చర్చీ, శాంతినగర్, ఎన్టీఆర్ కాలనీల్లో ఇంటికి ఒకరు చొప్పున మంచం పట్టారు. మున్సిపల్ అధికారులు కలుషిత తాగునీరు సరఫరా చేస్తుండటంతోనే రోగాలు ప్రబలినట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా చికున్‌గన్యా, డెంగీ జ్వరాలతో అల్లాడి పోతుమ న్నామని వాపోతున్నారు. పారిశుధ్య పనులు చేపట్టడంలో మున్సిపల్ అధికా రులు విఫలమయ్యారని ఆవేదన చెందుతున్నారు.

పట్టించుకోని ప్రభుత్వ వైద్యులు

పట్టణంలో విష జ్వరాలు ప్రబలుతున్నా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన చికిత్స లభించటం లేదని బాధితులు ఆరోపిస్తున్నారు. వైద్యులు స్పందిం చటం లేదని ఆవేదన చెందుతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో అప్పులు చేసి ప్రైవేట్ ఆసుపత్రిల్లో చికిత్స పొందు తున్నామని పలువురు రోగులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికా రులు కాలనీల్లో పారిశుధ్య పనులు చేపట్టి శుద్ధి చేసిన తాగునీరు అందించాలని, ఆసుపత్రిలో వైద్య సేవలందించేలా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

తాగునీటి కలుషితంతోనే జ్వరాలు



కలుషిత నీరు సరఫరా చేస్తున్నా రు. ఆ నీరు తాగుతుండటంతో విషజ్వరాలు ప్రబులుతున్నాయి. పారిశుధ్య నిర్వహణ కూడా అద్వానంగా ఉంది. తీవ్ర నొప్పులు, జ్వరంతో ఇబ్బంది పడుతున్నాం. వెంటనే సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలి.

- తిమ్మప్ప, టీచర్స్ కాలనీ

'సుకన్య పథకం బాలికలకు వరం'


ఇంటింటి ప్రచారం చేస్తున్న తపాలా అధికారులు

నందవరం: సుకన్య సమృద్ధి యోజన పథకం బాలికలకు వరం లాంటిదని పోస్టల్ ఇన్‌స్పెక్టర్ జయకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ముగతి గ్రామంలో పథకం గురించి తపాలా అధికారులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పుట్టిన బిడ్డ నుంచి 14ఏళ్ల వరకు నెలకు రూ. వెయ్యి ప్రకారం చెల్లిస్తే పోస్టల్ ద్వారా రూ. 1,68,000లు వస్తుందని, అలాగే 20 సంవ త్సరాల వరకు కొనసాగిస్తే రూ. 5,94,000 బాలిక ఖాతాలో జమ అవుతుందన్నారు. పోస్ట్‌మాస్టర్ నాగరాజు, బీపీఎం ముగతి సోమశేఖర్‌రెడ్డి, కలుగోట్ల బీపీఎం భాస్కర్‌రెడ్డి, ఏనుగుబాల సోమేశ్వరరెడ్డి, పోస్టుమ్యాన్‌లు పాల్గొన్నారు.

'బాలికల కళాశాల నూతన కమిటీ ఎన్నిక'

ఎమ్మిగనూరు టౌన్: స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శుక్రవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో కళాశాల నూతన కార్యవర్గ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కళాశాల మహిళా కన్వీనర్లుగా శృతి, భారతి, కార్యదర్శులుగా సుశీల, ల క్ష్మీదేవి, శ్రావణి, రూప, కోశాధికారులుగా రేష్మ, శీరిష, సభ్యులుగా పద్మ, స్వాతి, శ్రావణి, జయంతి, రామకృష్ణమ్మలను ఎన్నుకు న్నుట్లు ఏబీవీపీ నాయకుడు నరేష్ తెలిపారు.

కో-ఆపరేటివ్ స్టోర్స్ పాలకవర్గం ఏర్పాటుపై కోర్టు స్టే

ఎమ్మిగనూరు: పట్టణంలోని ది ఎమ్మిగనూరు కో-ఆపరేటీవ్ స్టోర్స్ నూతన పాలకవర్గం ఏర్పాటుపై హైకోర్టు స్టే మంజూరు చేసింది. ఇటీవల నూతన పాలకవర్గాన్ని ప్రభుత్వం నియమిం చింది. అయితే స్టోర్స్ సభ్యుడిగా ఉన్న బీజేపీ పట్టణ అధ్యక్షుడు లలిత్‌కుమార్ నాలుగు రోజుల క్రితం కొత్త సభ్యత్వాలను రద్దు చేసి ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టును ఆశ్రయించాడు. దీంతో హైకోర్టు స్టే ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆదేశాలు కార్యాలయానికి అందాయి. స్టోర్స్ ప్రతినిధి రామరా జును వివరణ కోరగా కోర్టు నుంచి స్టే ఉత్తర్వులు అందాయని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్.. రిమాండ్


నిందితులను మీడియాకు చూపుతున్న పోలీసులు

నందవరం: మండల పరిధిలోని నాగల దిన్నె గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు పేకాట ఆడుతూ పట్టుబడ్డారు. వీరిని అరెస్టు చేసి కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ జగన్మోహన్ తెలిపారు. వీరి వద్ద నుంచి రూ.4,810నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎస్ఐ వెంట హెడ్ కానిస్టేబుల్ అరుణ్‌కుమార్, కానిస్టేబుల్లు నాగర్జున, మధులు పాల్గొన్నారు.

అనంతరం ముగతి గ్రామంలో సాయంత్రం వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీలో లైసెన్స్ లేని వాహనదారులకు అపరాధ రుసుం విధించారు. ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని సూచించారు.

గుడికల్లులో వర్షం కోసం పూజలు


జలాన్ని తెచ్చేందుకు వెళ్తున్న భక్తులు

ఎమ్మిగనూరు రూరల్: మండల పరిధిలోని గుడికల్లు గ్రామంలో వర్షం కోసం గ్రామస్థులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం తెల్లవారు జాము నుంచే గ్రామంలోని భక్తులు, యువ కులు ఆయా ఆలయాల్లోని దేవతామూర్తులకు ప్రత్యేక జలాభిషేకాన్ని నిర్వహిం చారు. గ్రామం నుంచి వందమందికి పైగా భక్తులు తుంగభద్ర జలాన్ని తీసుకువచ్చి గ్రామంలోని దేవతా మూర్తులకు అభిషేకాన్ని నిర్వహించారు. భక్తులు ఈ ఏడాది వర్షాలు పుష్కలంగా కురిసి పంటలు బాగా పండాలని దేవున్ని వేడుకున్నారు.

గొర్రెల దొంగల అరెస్ట్.. రూ.95వేల రికవరీ


దొంగలను చూపుతున్న ఎస్ఐ

నందవరం: మండలంలో గొర్రెలు దొంగతనం చేసిన ఇద్దర్ని అరెస్టు చేసి వారి దగ్గర నుంచి రూ. 95వేలు రికవరీ చేసినట్లు ఎస్ఐ జగన్మోహన్ శుక్రవారం తెలిపారు. కడివెళ్ల గ్రామానికి చెందిన పెద్దయ్య, రంగయ్య నందవరంలో 13గొర్రెలను దొంగత నం చేసి అమ్ముకున్నారని తెలలిపారు. బాధితుని పిర్యాదు మేరకు నిఘా ఉంచగా రంగన్న, పెద్దయ్యపై అనుమానంతో అరెస్టు చేసి విచారణ చేశామన్నారు. అయితే వీరు గొర్రెలను అమ్ముకున్నట్లు తెలిపారని, రూ.95వేలు నగదు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

వర్షం కోసం పాదయాత్ర..

ఎమ్మిగనూరు టౌన్: పట్టణంలోని 11వ వార్డుకు చెందిన యువకులు, పెద్దలు వర్షం కోసం పాదయాత్ర చేపట్టారు. శుక్రవారం స్థానిక ఆంజనేయస్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి తుంగభద్ర నదీ జలాలను తీసుకోచ్చేందుకు కాలి నడకన బయల్దేరారు. శనివారం నదీ జలాలతో స్వామికి అభిషేకం నిర్వహిస్తున్నట్లు పెద్దలు తెలిపారు.

జగన్‌కు మతి భ్రమించింది

- ఎమ్మిగనూరులో జగన్ దిష్టిబొమ్మ దహనం
- అనంతరం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

ఎమ్మిగనూరు: సీఎం చంద్రబాబుపై ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ వ్యాఖ్యాలను నిరసిస్తూ ఎమ్మిగ నూరు టీడీపీ ఆధ్వర్యంలో శుక్రవారం టీడీపీ నాయకులు, కార్యకర్తలు సోమప్ప సర్కిల్‌లో జగన్ దిష్టిబోమ్మను దహనం చేశారు. స్థానిక పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించి నినాదాలు చేసి జగన్ దిష్టిబొమ్మను సర్కిల్‌లో దహనం చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయానికి చేరుకొని తహసీల్దార్ వెంకటేశ్వర్లుకు, పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌హెచ్‌వోకు ప్రతిపక్షత నేత జగన్‌పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. టీడీపీ పట్టణ అధ్యక్షుడు శివశంకర్, మైనార్టీ సెల్ జిల్లా నాయకుడు ఆజ్మతుల్లా, మున్సిపల్ వైస్ ఛైర్మన్ కొండయ్యచౌదరి, మండల కన్వీనర్ రామలింగారెడ్డి, ఆత్మ ఛైర్మన్ శ్రీనివాసులు, రాష్ట్ర సగర ఫెడరేషన్ డైరెక్టర్ ఉప్పర ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ ముఖ్యమంత్రిపైనే తీవ్రమైన వ్యాఖ్యలు చేసిన వైఎస్ జగన్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జగన్ ప్రవర్తన చూస్తే మతి భ్రమించినట్లుగా అనుమానం వస్తుందన్నారు. ఆయనను మానసిక నిపుణులచే పరీక్షించి వైద్యశాలకు తరలించాలన్నారు. మతి భ్రమించిన వ్యక్తి సమాజంలో ఉండటం క్షేమం కాదన్నారు. జగన్ ఉద్దేశ్యపూర్వకంగా చంపాలి, ఉరి తీయాలని అని మాట్లాడటంపై ప్రజలు భయాభ్రాం తులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి వ్యక్తులు వల్ల సామాన్య ప్రజలకు రక్షణ ఉండదన్నారు. వెంటనే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని కోరారు. కౌన్సిలర్లు లక్ష్మీదేవి, ఈరమ్మ, ముల్లా కలీముల్లా, రామకృష్ణ నాయుడు, కృష్ణ, రంగస్వామిగౌడు, గుల్లా సలాం, దాదా, భాస్కర్‌రెడ్డి, నాయకులు రాజేంద్ర, పటేల్ పాల్గొన్నారు.


జగన్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న టీడీపీ నాయకులు


పోలీసులకు ఫిర్యాదు చేస్తూ..

ఐరన్ దుకాణంలో చోరీ

ఎమ్మిగనూరు టౌన్: పట్టణంలోని కూరగాయాల మార్కెట్ వద్ద ఉన్న లక్ష్మీ ఐరన్ మార్ట్ దుకాణంలో గురువారం అర్ధరాత్రి చోరీ జరిగింది. దుకాణ యజమానికి తెలిపిన వివరాల మేరకు దొంగలు దుకాణంలో చొరబడి కంప్యూటర్, ఐరన్ వస్తువులు దొంగిలించారు. ఉదయం దుకాఆనికి వచ్చి చూసిన యజమాని దొంగతనం జరిగిందన్న విషయాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ మేరకు పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నారు. కాగా ఇటీవల పట్టణంలో వరుస దొంగతనాలు జరుగుతుండటంతో ప్రజలు, దుకాణ దారులు భయాందోళనకు గురవుతున్నారు. రాత్రి పూట గస్తీని పెంచాలని వారు కోరుతున్నారు.

పట్టణంలో విషజ్వరాలు

- ఇంటికొకరు చొప్పున రోగులు..
- కలుషిత తాగునీరు, పారిశుధ్య లోపమే కారణం
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు



ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారి



కలుషిత నీరు, పారిశుధ్య నిర్వహణ లోపంతో ఎమ్మిగనూరు పట్టణంలో విష జ్వరాలు ప్రబలాయి. ప్రభుత్వ ఆసుపత్రికి వెళితే వైద్యులు పట్టించు కోవటం లేదని రోగులు ఆరోపిస్తున్నారు. మున్సిపల్ అధికారులు శుద్ధజలాన్ని సరఫరా చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

ఎమ్మిగనూరు టౌన్: పట్టణంలో విష జ్వరాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎస్సీ కాలనీ, టీచర్స్ కాలనీ, సోగనూరు రోడ్డు, ఎంబీ చర్చ్, శాంతినగర్, ఎన్టీఆర్ కాలనీల్లో ఇంటికి ఒకరు చొప్పున మంచం పట్టారు. మున్సిపల్ అధికారులు కలుషిత తాగునీరు సరఫరా చేస్తుండటంతోనే రోగాలు ప్రబలినట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా చికున్‌గన్యా, డెంగీ జ్వరాలతో అల్లాడి పోతుమ న్నామని వాపోతున్నారు. పారిశుధ్య పనులు చేపట్టడంలో మున్సిపల్ అధికా రులు విఫలమయ్యారని ఆవేదన చెందుతున్నారు.

పట్టించుకోని ప్రభుత్వ వైద్యులు

పట్టణంలో విష జ్వరాలు ప్రబలుతున్నా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన చికిత్స లభించటం లేదని బాధితులు ఆరోపిస్తున్నారు. వైద్యులు స్పందించటం లేదని ఆవేదన చెందుతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో అప్పులు చేసి ప్రైవేట్ ఆసుపత్రిల్లో చికిత్స పొందుతున్నామని పలువురు రోగులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికా రులు కాలనీల్లో పారిశుధ్య పనులు చేపట్టి శుద్ధి చేసిన తాగునీరు అందించాలని, ఆసుపత్రిలో వైద్య సేవలందించేలా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

తాగునీటి కలుషితంతోనే జ్వరాలు



కలుషిత నీరు సరఫరా చేస్తున్నారు. ఆ నీరు తాగుతుండటంతో విషజ్వరాలు ప్రబులుతున్నాయి. పారిశుధ్య నిర్వహణ కూడా అధ్వానంగా ఉంది. తీవ్ర నొప్పులు, జ్వరంతో ఇబ్బంది పడుతున్నాం. వెంటనే సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలి.

- తిమ్మప్ప, టీచర్స్ కాలనీ

'సుకన్య పథకం బాలికలకు వరం'



ఇంటింటి ప్రచారం చేస్తున్న తపాలా అధికారులు

నందవరం: సుకన్య సమృద్ధి యోజన పథకం బాలికలకు వరం లాంటిదని పోస్టల్ ఇన్‌స్పెక్టర్ జయకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ముగతి గ్రామంలో పథకం గురించి తపాలా అధికారులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పుట్టిన బిడ్డ నుంచి 14ఏళ్ల వరకు నెలకు రూ. వెయ్యి ప్రకారం చెల్లిస్తే పోస్టల్ ద్వారా రూ. 1,68,000లు వస్తుందని, అలాగే 20 సంవ త్సరాల వరకు కొనసాగిస్తే రూ. 5,94,000 బాలిక ఖాతాలో జమ అవుతుందన్నారు. పోస్ట్‌మాస్టర్ నాగరాజు, బీపీఎం ముగతి సోమశేఖర్‌రెడ్డి, కలుగోట్ల బీపీఎం భాస్కర్‌రెడ్డి, ఏనుగుబాల సోమేశ్వరరెడ్డి, పోస్టుమ్యాన్‌లు పాల్గొన్నారు.

'బాలికల కళాశాల నూతన కమిటీ ఎన్నిక'

ఎమ్మిగనూరు టౌన్: స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శుక్రవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో కళాశాల నూతన కార్యవర్గ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కళాశాల మహిళా కన్వీనర్లుగా శృతి, భారతి, కార్యదర్శులుగా సుశీల, లక్ష్మీదేవి, శ్రావణి, రూప, కోశాధికారులుగా రేష్మ, శిరిష, సభ్యులుగా పద్మ, స్వాతి, శ్రావణి, జయంతి, రామకృష్ణమ్మలను ఎన్నుకున్నట్లు ఏబీవీపీ నాయకుడు నరేష్ తెలిపారు.

కో-ఆపరేటివ్ స్టోర్స్ పాలకవర్గం ఏర్పాటుపై కోర్టు స్టే

ఎమ్మిగనూరు: పట్టణంలోని ది ఎమ్మిగనూరు కో-ఆపరేటీవ్ స్టోర్స్ నూతన పాలకవర్గం ఏర్పాటుపై హైకోర్టు స్టే మంజూరు చేసింది. ఇటీవల నూతన పాలకవర్గాన్ని ప్రభుత్వం నియమించింది. అయితే స్టోర్స్ సభ్యుడిగా ఉన్న బీజేపీ పట్టణ అధ్యక్షుడు లలిత్‌కుమార్ నాలుగు రోజుల క్రితం కొత్త సభ్యత్వాలను రద్దు చేసి ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టును ఆశ్రయించాడు. దీంతో హైకోర్టు స్టే ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆదేశాలు కార్యాలయానికి అందాయి. స్టోర్స్ ప్రతినిధి రామరాజును వివరణ కోరగా కోర్టు నుంచి స్టే ఉత్తర్వులు అందాయని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్.. రిమాండ్



నిందితులను మీడియాకు చూపుతున్న పోలీసులు

నందవరం: మండల పరిధిలోని నాగలదిన్నె గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు పేకాట ఆడుతూ పట్టుబడ్డారు. వీరిని అరెస్టు చేసి కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ జగన్మోహన్ తెలిపారు. వీరి వద్ద నుంచి రూ.4,810నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎస్ఐ వెంట హెడ్ కానిస్టేబుల్ అరుణ్‌కుమార్, కానిస్టేబుల్లు నాగర్జున, మధులు పాల్గొన్నారు.

అనంతరం ముగతి గ్రామంలో సాయంత్రం వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీలో లైసెన్స్ లేని వాహనదారులకు అపరాధ రుసుం విధించారు. ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని సూచించారు.

గుడికల్లులో వర్షం కోసం పూజలు



జలాన్ని తెచ్చేందుకు వెళ్తున్న భక్తులు

ఎమ్మిగనూరు రూరల్: మండల పరిధిలోని గుడికల్లు గ్రామంలో వర్షం కోసం గ్రామస్థులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం తెల్లవారు జాము నుంచే గ్రామంలోని భక్తులు, యువకులు ఆయా ఆలయాల్లోని దేవతామూర్తులకు ప్రత్యేక జలాభిషేకాన్ని నిర్వహించారు. గ్రామం నుంచి వందమందికి పైగా భక్తులు తుంగభద్ర జలాన్ని తీసుకువచ్చి గ్రామంలోని దేవతా మూర్తులకు అభిషేకాన్ని నిర్వహించారు. భక్తులు ఈ ఏడాది వర్షాలు పుష్కలంగా కురిసి పంటలు బాగా పండాలని దేవున్ని వేడుకున్నారు.

గొర్రెల దొంగల అరెస్ట్.. రూ.95వేల రికవరీ



దొంగలను చూపుతున్న ఎస్ఐ

నందవరం: మండలంలో గొర్రెలు దొంగతనం చేసిన ఇద్దర్ని అరెస్టు చేసి వారి దగ్గర నుంచి రూ. 95వేలు రికవరీ చేసినట్లు ఎస్ఐ జగన్మోహన్ శుక్రవారం తెలిపారు. కడివెళ్ల గ్రామానికి చెందిన పెద్దయ్య, రంగయ్య నందవరంలో 13గొర్రెలను దొంగతనం చేసి అమ్ముకున్నారని తెలలిపారు. బాధితుని పిర్యాదు మేరకు నిఘా ఉంచగా రంగన్న, పెద్దయ్యపై అనుమానంతో అరెస్టు చేసి విచారణ చేశామన్నారు. అయితే వీరు గొర్రెలను అమ్ముకున్నట్లు తెలిపారని, రూ.95వేలు నగదు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

వర్షం కోసం పాదయాత్ర..

ఎమ్మిగనూరు టౌన్: పట్టణంలోని 11వ వార్డుకు చెందిన యువకులు, పెద్దలు వర్షం కోసం పాదయాత్ర చేపట్టారు. శుక్రవారం స్థానిక ఆంజనేయస్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి తుంగభద్ర నదీ జలాలను తీసుకోచ్చేందుకు కాలి నడకన బయల్దేరారు. శనివారం నదీ జలాలతో స్వామికి అభిషేకం నిర్వహిస్తున్నట్లు పెద్దలు తెలిపారు.

జగన్‌కు మతి భ్రమించింది

- ఎమ్మిగనూరులో జగన్ దిష్టిబొమ్మ దహనం
- అనంతరం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు



జగన్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న టీడీపీ నాయకులు



పోలీసులకు ఫిర్యాదు చేస్తూ..

ఎమ్మిగనూరు: సీఎం చంద్రబాబుపై ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ వ్యాఖ్యాలను నిరసిస్తూ ఎమ్మిగనూరు టీడీపీ ఆధ్వర్యంలో శుక్రవారం టీడీపీ నాయకులు, కార్యకర్తలు సోమప్ప సర్కిల్‌లో జగన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. స్థానిక పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించి నినాదాలు చేసి జగన్ దిష్టిబొమ్మను సర్కిల్‌లో దహనం చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయానికి చేరుకొని తహసీల్దార్ వెంకటేశ్వర్లుకు, పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌హెచ్‌వోకు ప్రతిపక్షత నేత జగన్‌పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. టీడీపీ పట్టణ అధ్యక్షుడు శివశంకర్, మైనార్టీ సెల్ జిల్లా నాయకుడు ఆజ్మతుల్లా, మున్సిపల్ వైస్ చైర్మన్ కొండయ్యచౌదరి, మండల కన్వీనర్ రామలింగారెడ్డి, ఆత్మ చైర్మన్ శ్రీనివాసులు, రాష్ట్ర సగర ఫెడరేషన్ డైరెక్టర్ ఉప్పర ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ ముఖ్యమంత్రిపైనే తీవ్రమైన వ్యాఖ్యలు చేసిన వైఎస్ జగన్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జగన్ ప్రవర్తన చూస్తే మతి భ్రమించినట్లుగా అనుమానం వస్తుందన్నారు. ఆయనను మానసిక నిపుణులచే పరీక్షించి వైద్యశాలకు తరలించాలన్నారు. మతి భ్రమించిన వ్యక్తి సమాజంలో ఉండటం క్షేమం కాదన్నారు. జగన్ ఉద్దేశ్యపూర్వకంగా చంపాలి, ఉరి తీయాలని అని మాట్లాడటంపై ప్రజలు భయాభ్రాంతులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి వ్యక్తులు వల్ల సామాన్య ప్రజలకు రక్షణ ఉండదన్నారు. వెంటనే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని కోరారు. కౌన్సిలర్లు లక్ష్మీదేవి, ఈరమ్మ, ముల్లా కలీముల్లా, రామకృష్ణ నాయుడు, కృష్ణ, రంగస్వామిగౌడు, గుల్లా సలాం, దాదా, భాస్కర్‌రెడ్డి, నాయకులు రాజేంద్ర, పటేల్ పాల్గొన్నారు.